

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అమరావతి  fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM

2-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 183, పేజీలు : 12 వెల : 6.50


సంజయ్ రౌత్‌కు 4 రోజుల ఇడి కస్టడీ 9లో

ప్రముఖ హాస్యనటుడు సారథి కన్నుమూత 11లో

## ఎన్టీఆర్ కుమార్తె ఆత్మహత్య



**అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు**

ఎన్టీఆర్ కుటుంబంలో తీవ్ర విషాదం

మరణానికి కారణాలు ఇప్పుడే చెప్పలేం: ఉస్మానియా వైద్యుడు

ఉమామహేశ్వరి నేత్ర దానం, మృతదేహానికి ఎంబామింగ్

బుధవారం అంత్య క్రియలు, ప్రముఖుల సంతాపం

ఉమామహేశ్వరి ఎంతో హుందాగా, శాంతంగా ఉండేవారు:చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు1:** మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఎన్టీఆర్ నాలుగోకుమార్తె కంఠమనేని ఉమా మహేశ్వరి(57) సోమవారం హఠాత్తుగా ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆమె జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో తుది శ్వాసవిడిచారు. ఉమామహేశ్వరి ఆత్మహత్య చేసు కున్నట్లుగా సమాచారం. ఉమామహేశ్వరి మరణవార్త తెలియగానే నందమూరి బాలకృష్ణ, రామకృష్ణతోపాటు మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధి నేత నారాచంద్రబాబు నాయకుడు, ఆయన కుమారుడు నారా లోకేష్, కోడలు బ్రాహ్మణి, దివంగత నందమూరి హరికృష్ణ కుమారుడు కళ్యాణ్‌రామ్, నందమూరి సుహాసిని, ఎన్టీఆర్ అల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వర్‌రావు, సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్ తదితర ≫2

## ఓటర్లజాబితా సవరణకు కొత్త మార్గదర్శకాలు

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా 3లో

# పేదల ఇళ్లకు ప్రాధాన్యం

## 15 నుంచి 20 రోజుల్లోగా 1.4లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి!

### విశాఖలో అక్టోబరు 2 నాటికి 1.24 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభం

### ఈ ఆర్థిక సంవత్సరంలో ఇళ్ల నిర్మాణం కోసం రూ.13,105 కోట్లు : సిఎం జగన్



**విజయవాడ, ఆగస్టు1, ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్షేమ కార్యక్రమాల్లో నవరత్నాలు - పేదలందరికి ఇళ్ల కార్యక్రమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య తను ఇస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.15 నుంచి 20 రోజుల్లోగా 1.4లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణం పనులు పూర్తవుతాయన్నారు. అధికారుల సమాచారాన్ని అనుసరించి ఈ నిర్దిష్ట వ్యవధిలో ఇళ్ళను లబ్ధిదారులకు కేటాయిస్తామన్నారు. పూర్తి మౌలిక సదుపాయాలతో టిడ్కో ఇళ్లను అందించాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి.అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. గృహ నిర్మాణ శాఖపై క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న కాలనీలకు సంబంధించి ఇంకా ఎక్కడైనా అవసరాలు ఉంటే అవి సమకూరుస్తున్నామని అధికారులు సిఎం జగన్‌తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ఈ అంశంపై అధికారులతో మాట్లాడుతూ విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.

దాదాపు 63 లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్లు వివరించారు. విశాఖలో ఇచ్చిన 1.24 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.అక్టోబరు చివరి నాటికి ఈ ఇళ్ల నిర్మాణాన్ని అధికారులు చెప్పినట్లుగా ప్రారంభించాలని సిఎం జగన్ ఆదేశించారు.అంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి, అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. ఇళ్ల పట్టాల కోసం చేసిన ఖర్చుకాకుండా కేవలం నిర్మాణం కోసమే గడిచిన ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.3,600కోట్లు ఖర్చు చేసినట్లు సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.13,105 కోట్లు నిర్మాణాల కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ల్యాండ్ సర్వేని పూర్తి చేయడానికి తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు. సర్వేకు సంబంధించి డేటా భద్రతపైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు,సంస్థలతో మాట్లాడాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఈ మాసాంతానికికల్లా కోర్టు కేసుల వివాదాల్లోని ఇళ్ల పట్టాలపై స్పష్టత కోసం ప్రయత్నించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. సమగ్ర ≫2

## పార్లమెంటులో పచ్చి వంకాయ కొరికిన ఎంపి

### గ్యాస్ ధరలపై తృణమూల్ సభ్యురాలి నిరసన



**న్యూఢిల్లీ, ఆగస్టు1:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో విపక్షాల ఆందోళనలు, వాయిదా పర్వం తర్వాత లోక్‌సభలో నేడు చర్చ మొదలైంది. ధరల పెరుగుదలపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడివేడి చర్చ కొనసాగుతోంది. ఈ సందర్భంగా దిగువ సభలో ≫2

## మళ్లీ మోడీయే పిఎం అభ్యర్థి

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**పాట్నా, ఆగస్టు 1:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ ప్రధానిఅభ్యర్థిగా ఎవరుంటారని చాలాకాలంగా చర్చ జరుగుతోంది. ఈ ఉత్కంఠకు తెరదించుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో కూడా ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీనే బిజెపి ప్రధాని అభ్యర్థిగా ఉంటారని స్పష్టం చేశారు. ఆయన నేతృత్వంలోనే ఎన్నికలకు వెళ్లనున్నట్లు వెల్లడిం ≫2

## వివేకా హత్యకేసు కీలక నిందితుల బెయిల్ పిటిషన్ కొట్టివేత

**విజయవాడ,ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి, సిఎం చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుల కీలక నిందితులకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది,వారి బెయిల్ పిటిషన్ హైకోర్టు కొట్టివేసింది.వివేకా హత్య కేసులో ఏ2,ఏ3,ఏ5 నిందితులుగా సునీల్ యాదవ్, ఉమాశంకరరెడ్డి,దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి ఉన్నారు,వారు తమకు అనారోగ్య కారణాలున్నందున బెయిల్ ఇవ్వాలని తమ న్యాయవాదుల ద్వారా పిటిషన్‌ను హైకోర్టులో దాఖలు చేసారు. దీనిపై హైకోర్టు వాదోపవాదాలు విన్న తరువాత వారికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. నిందితులకు అనారోగ్య సమస్యలుంటే జైలు అధికారులే వైద్యులద్వారా అవసరమైన ఆరోగ్య చికిత్సను అందించాలని వ్యాఖ్యానించింది. నిందితులు ప్రస్తుతం కడప జిల్లా సెంట్రల్ జైలులో ఉన్నారు.వివేకానందరెడ్డి మూడేళ్ళకు ముందు తన నివాసగృహంలో హత్యకు గురయ్యారు. అప్పట్లో సంచలనం సృష్టించిన ఈ కేసులో నిందితులరణ చేపట్టింది.ఈ సందర్భంలో సిబిఐ పలువురిపై కేసులు నమోదు చేసింది.వారిలో కీలక నిందితులుగా సునీల్ యాదవ్, ఉమా శంకరరెడ్డి,దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి ఉన్నారు.



విద్యుదాఘాతంతో మృతి చెందిన చేపలతో గిరిజనులు

## గిరిజనుల బతుకుపై విషపు పోటు!

అన్యాయాన్ని ప్రశ్నించి నందుకు చేపలు జీవించే చెరువుకు కరెంటు పెట్టి హతమార్చిన వైనం

చెరువు నీటిలోనే ప్రాణం విడిచిన జలచరాలు

పోలీసులను ఆశ్రయించినా దక్కని న్యాయం

ఊటుకూరు ఘటనపై గిరిజన సంఘాల ఆగ్రహం

**సైదాపురం(నెల్లూరు), ఆగస్టు 1, ప్రభాతవార్త:** బానిసత్వానికి దూరమై గిరిజనులు వారి జీవనం వారు సాగించడం కొన్ని వర్గాల ప్రజలకు కొరకరాని కొయ్యలా మారింది. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తరుణంలో పాత తరం కట్టు బానిసత్వాన్ని గుర్తు చేస్తూ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సైదాపురం మండలం ఊటుకూరు గ్రామంలో ఓ సంఘటన చోటు చేసుకుంది. గిరిజన వర్గాన్ని అణచివేసేందుకు ఏకంగా వారి జీవనాధారమైన చేపల చెరువుకు కరెంటు ఇచ్చి జలచరాలైన చేపలను హతమార్చిన అమానుష సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక గిరిజన కుటుంబాలు, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు వివరాలమేరకు.. ఊటుకూరు గ్రామంలో ≫2

## శాశ్వత అభివృద్ధి లక్ష్యం

### రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన

ప్రభుత్వంపై టిడ్కో ఇళ్ల భారం రూ. 11వేల కోట్లు: మంత్రి సురేష్

**కర్నూలు, ఆగస్టు 1, ప్రభాతవార్త ప్రతినిధి :** సంక్షేమమే కాదు... శాశ్వతమైన అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. సోమవారం కర్నూలు నగర శివారులోని జగన్నాథ గట్టుపై వైయస్సార్ జగనన్న నగర్ లో రూ.729.92 కోట్ల వ్యయంతో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాన్ని మంత్రులు బుగ్గన, రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఓట్ల కోసం చివర్లో పథకాలు అమలు చేయడం కాకుండా మొదటి సంవత్సరం నుండే ప్రజా సంక్షేమాన్ని బాధ్యతగా భావించి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను 90 శాతం అమలు చేశామని మంత్రి తెలిపారు.


డబ్బులు పంచాం అంటున్నారని, కానీ అది పంచడం కాదని పేదలకు సాయం చేయడం అని మంత్రి వివరించారు. ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడమే తప్పా అంటూ మంత్రి ప్రశ్నించారు.. అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా, చేయూత, వసతి దీవెన, విద్యా దీవెన తదితర పథకాలన్నీ ప్రజల సంక్షేమం కోసమే అమలు చేశామని తెలిపారు..గత ప్రభుత్వంలో మిగిల్చిన అప్పులతో పాటు, కరోనావల్ల ఊపిరాడని పరిస్థితి నెలకొందని, అయినా కూడా సామాన్యులకు ఇబ్బంది కలగకుండా పథకాలు అమలు చేశామని,ఏదీ ఆగలేదని





సోమవారం కర్నూలులో టిడ్కో గృహ సముదాయాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు బుగ్గన, ఆదిమూలపు సురేష్, గుమ్మనూరు జయరాం తదితరులు

మంత్రి గుర్తుచేశారు. టిడ్కో ఇళ్లకు సంబంధించి 300 చదరపు అడుగుల ఇళ్లకు బ్యాంకు రుణం రూ.2.65 లక్షలకు గాను వడ్డీతో కలిపితే రూ.12.65 లక్షలు కట్టాల్సి వచ్చేదని, కానీ మన ప్రభుత్వం రూపాయి తోనే ఈ ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ బడుగు బలహీన పేదవర్గాలకు సొంతఇంటి కలను ముఖ్యమంత్రి సాకారం చేస్తున్నారన్నారు.. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని అరకొరగా చేపట్టిందని, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత 4500కోట్లు ఈ కార్యక్రమానికి ఖర్చు చేశామన్నారు.. 300 చదరపు మీటర్లతో నిర్మిస్తున్న టిడ్కో ఇళ్లకు రూ. 2.65 లక్షల రుణంకట్టాలని గతప్రభుత్వంనిర్ణయించగా, ఈ రుణాన్ని ముఖ్యమంత్రి ≫2



## కరోనా సమాచారం

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 58.25కోట్లు |
| మరణాలు-64.20లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 16,464 |
| మరణాలు - 39 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 771 |
| మృతులు -0 |

## పిడుగు పడి ముగ్గురు రైతులు మృతి

**ఒంగోలు, ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలంలోని ఈదర గ్రామ శివారులో సోమవారం సాయంత్రం 5గం.ల సమయంలో గ్రామశివారులో గేదెలు మేపుకుంటుండగా కురిసిన అకాల వర్షానికి పొలాల్లో ఉన్న ముగ్గురు రైతులపై పిడుగు పడింది. దీంతో రైతులు అక్కడికక్కడే మృతిచెందారు. వారు ముగ్గురు ఈదర గ్రామానికిచెందిన వారు. వివరాల్లోకి వెళ్తే. పోతిరెడ్డి పిచ్చిరెడ్డి(50), ఆటకుంట చిన్నరాములు(45), జడ రామాంజమ్మ(30) అనే ముగ్గురు రైతులు మృత్యువాతకు గురయ్యారు. ముగ్గురు తమ గేదెలను మేపుకోవడం కోసం ఉదయం గ్రామంలో ఉన్న ఉత్తరం వైపు ఉన్న పొల్లాలోకి వెళ్లారు. సాయంకాలం భారీ వర్షం కురవడంతో ముగ్గురు ఒక చెట్టు కిందకు చేరగా పిడుగు పడి ముగ్గురు రైతులు మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. మృతిచెందిన వారి బంధువులు రోదించారు. పెద్దఎత్తున గ్రామస్తులు మృతిచెందిన వారిని చూసేందుకు వచ్చారు.

## వెంకన్న ఖజానాకు కాసుల వెల్లువ

### టిటిడి చరిత్రలోనే మొదటిసారిగా రికార్డుస్థాయిలో నెల ఆదాయం

**పి.పద్మనాభమ్/తిరుమల**

కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని, కానుకల రూపంలో భక్తులు సమర్పించుకుంటున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది. దేవదేవుని ఆదాయం ఏ నెలకు ఆనెల రికార్డులు సృష్టిస్తోంది. రెట్టింపవుతున్న భక్తులతో బాటు కానుకలు కూడా భారీగా చేకూరుతున్నాయి. తాజాగా ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా మొట్టమొదట సారిగా జులై నెల ఆదాయం 139.45కోట్లు రూపాయలు ఒక్క హుండీ ఆదాయం చేకూరడం విశేషం. గత రెండు సంవత్సరాల తరువాత కరోనా తగ్గుముఖం పట్టడంతో గత నాలుగు నెలలుగా ఇష్టదైవమ్ తిరుమలేశుని దర్శనార్థం వస్తున్న భక్తులు భారీగా పెరిగారు. దీనికి తగ్గట్లు కానుకల రూపంలో హుండీ ఆదాయం కూడా రెట్టింపవుతోంది. గత



టిటిడి చరిత్ర కంటే గత నాలుగునెలల ఆదాయం గమనిస్తే వడ్డీకాసులవాడి పట్ల దేశవిదేశాల్లో వున్న హిందూ భక్తుల విశ్వాసం ఏ పాటిదో అర్థమవుతుంది. గత మార్చినెలలో వెంకన్న హుండీద్వారా ఖజానాకు 128కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. అలాగే ఏప్రిల్‌లో 127.50 కోట్లు, మేనెలలో 130.5కోట్లు, జూన్‌నెలలో 123.76 కోట్లు రూపాయలు ఇలా వరుసగా వందకోట్లు పైమాటే దాటింది. తాజాగా జులైనెలకు సంబంధించి భక్తుల రద్దీ కొనసాగడం, భక్తులు తమ ముడుపులు చెల్లించుకుని కానుకల రూపంలో హుండీకి ఆదాయం కూడా భారీగానే చెల్లించారు. దీంతో 139.45కోట్లు రూపాయలు జులై నెలలో ఆదాయం రావడం టిటిడి చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా రికార్డు నమోదైంది. గత నాలుగు నెలలకాలంలోనే 649.21కోట్లు రూపాయలు ఖజానాకు చేరాయి.

జులైనెలలోనే వరుసగా నాలుగురోజులు 5కోట్లు రూపాయలు హుండీ ఆదాయం దాటింది. ఇక జులై 4వతేదీ టిటిడి చరిత్రలో రెండవసారి రికార్డుస్థాయిలో 6.18కోట్లు రూపాయలు కానుకల రూపంలో హుండీకి లభించింది. ఒక్కరోజే భారీ మొత్తంలో ఆదాయం రావడం టిటిడి వర్గాల్లో ఆనందం వ్యక్తమైంది. కరోనా తరువాత భారీగానే వెంకన్నకుఆదాయం చేకూరుతుండటంతో 2022-23 వార్షిక బడ్జెట్ మార్పులు ≫2

## వర్షిణి ఆత్మహత్య కేసు: ఏడుగురు నిందితుల అరెస్టు

**విజయవాడ,ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన మైనర్ బాలిక జాస్తి హరిత వర్షిణి(17)ను ఆత్మహత్య కేసులో ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసారు.ఈ నిందితుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు.నిందితులు ఆర్‌బిఐ నిర్దేశిత నిబంధనలను అతిక్రమించి మృతు రాలు కుటుంబ సభ్యుల పట్ల అనుచితంగా వ్యవహరించారని విజయవాడ పోలీసు కమీషనరేట్ డీసీపీ మేరీ ప్రశాంతి స్పష్టం చేసారు.తమ తండ్రి, తల్లి కుటుంబ సభ్యుల పట్ల తన పట్ల అత్యంత అవమానకరంగా నిందితులు వ్యవహరించినందు వలనే హర్షిత వర్షిణి ఆత్మహత్య పాల్పడేందుకు ప్రేరేపితమైందని ఆమె తెలిపారు. ఈ హర్షిత కేసులో నిందితుల వివరాలను ఆమె నందిగామలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియ జేస్తూ జాస్తి ప్రభాకరరావు అనే ≫3

# వరద ప్రాంతాల్లో బురద రాజకీయాలు

## చంద్రబాబుపై మంత్రి రోజా ఘాటు విమర్శలు



**తిరుమల,ఆగస్టు 1 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇటీవల కురిసన వరదలతో పలు ప్రాంతాల్లో నీరునిలచిందని, తన సహజధోరణిలోనే టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వరద ప్రాంతాల్లో బురద రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో పోలవరం ఎందుకు పూర్తిచేయలేదని ఆమె ప్రశ్నించారు. తిరిగి అధికారంలోకి వస్తే పోలవరం పూర్తిచేస్తామని చంద్రబాబు చెప్పడం పై ధ్వజమెత్తారు. సొంత నియోజకవర్గం కుప్పంకు ఏమీ చేయలేదని ఆయన ముంపు మండలాలను జిల్లాగా మారుస్తామని చెబుతున్నారంటూ ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నపుడు అభివృద్ధి చేయకుండా అప్పులుచేసి ఎంజాయ్ చేశారంటూ ఆరోపించారు. పోలవరం కట్టకుండా జయముజయము చంద్రన్న అంటూ భజనలు చేయించుకున్నారని ,పోలవరాన్ని ఏటిఎంలా వాడుకున్నారని విమర్శించారు. ఎన్ని సంక్షోభాలు ఎదురైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదవారి సంక్షేమానికి పనిచేస్తున్నారని రోజా పేర్కొన్నారు. సోమవారం ఉదయం అనుచరులతో కలసి మంత్రి రోజా తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్న ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఏడుకొండల్లో ఆరంభమైన

# అఖండ హరినామ సంకీర్తన



**తిరుమల,ఆగస్టు 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలపై అఖండ హరినామసంకీర్తన సోమవారం ఉదయం పునరుద్దరణ జరిగింది. 2007లో కొండపై అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం మొదలుపెట్టింది. అప్పటి నుంచి 2019 వరకు నిరాటంకంగా జరిపించారు. కరోనా కారణంగా ఈ భక్తికార్యక్రమాన్ని టిటిడి నిలుపుదలచేసింది. ఇప్పుడు పరిస్థితుల్లో భజన కళాకారుల నుంచి వచ్చిన విజ్ఞప్తులతో మళ్ళీ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అఖండ హరినామసంకీర్తనను పునరుద్ధరించారు. ఇందుకు సోమవారం ఉదయం వేదికగా చేసుకుని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు తదితర రాష్ట్రాలకు చెందిన జానపదకళాకారులు పాల్గొని జానపద శైలిలో భజనలుచేస్తారు. ప్రతిరోజూ ఒక్క బృందంలో 15మంది లెక్కన 12బృంధాల్లో కళాకారులు పాల్గొంటార. ఏడాది పొడవునా ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. 7500కు పైగా కళాకారుల బృందాల్లో దాదాపు 1.30లక్షలమంది కళాకారులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని, కంప్యూటరైజ్ విధానం ద్వారా ప్రదర్శనకు అవకాశం కల్పిస్తామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఒక్కో బృందం రోజుకు రెండుగంటల పాటు వివిధ షిఫ్టుల్లో ప్రదర్శన ఇస్తుందని, ఈ కళాకారులకు వసతి, రవాణా ఛార్జీలు ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. ఉదయం 5.30గంటల నుంచి 6గంటలవరకు ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేసింది. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి విజయసారధి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్ ,కళాకారులు పాల్గొన్నారు.

# పశువుల సంత వేలం

**● రూ. 8.2 లక్షలు పలికిన సంత ● కుడి చెరువు యేరు రూ.2.66 లక్షలు ● వేలంతో వివాదాలకు తెర దించిన పంచాయతీ**

**మనుబోలు(నెల్లూరు), ఆగస్టు 1,ప్రభాతవార్త:** శ్రీ పొటిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మనుబోలు పశువుల సంత గొడవకు సోమవారం పంచాయతీ తెరదించింది. పశువుల సంత వేలంపాట నిర్వహించి తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న గొడవకు ఫుల్‌స్టాప్ పెట్టింది. గత కొంతకాలంగా సంత వివా దాస్పదంగా మారిన సంగతి తెలిసిందే.

తెలుగుదేశం పార్టీకి చెందదిన కొందరు వ్యక్తులు సంత వేలం పాట నిర్వహించాలని పంచాయతీ కార్యాలయం వద్ద నిలదీసిన సంగతి గ్రామంలో చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో సోమవారం ప్రశాంతంగా పశువుల సంత, చెరువు యేరు వేలం పాటలో ఎలాంటి వివా దాలకు తావు లేకుండా నిర్వహించారు. 2022-23 సంవత్సరానికి పశువుల సంత సర్కారువారి పాట రూ. 6 లక్షల పైన వేలం నిర్వహించడం జరిగింది. 7 మంది డిపాజిట్‌దారులు హాజరయ్యారు. ఏలూ రు వెంకట కృష్ణారెడ్డి అనే వ్యక్తి రూ. 8.2 లక్షలతో పశువుల సంతను దక్కించుకున్నారు. అలాగే కుడి చెరువు యేరును రూ.2.66 లక్షలతో దువ్వూరు వెంకట రమణారెడ్డి దక్కించుకున్నారు. ఈ వేలంపాట సర్పంచు కంచి పద్మమ్మ అధ్యక్షతన, ఉపసర్పంచు కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈవోపీఆర్‌డి పుట్టా వెంకట రమణయ్య, పంచాయతీ కార్యదర్శి ఆత్మకూరు వెంకట రమణయ్యలు పాల్గొన్నారు.



సచివాలయంలో పోస్టల్ ఆవిష్కరిస్తున్న ఎన్నికల కార్యాలయ సిబ్బంది

# ఓటర్ల జాబితా సవరణకు కొత్త మార్గదర్శకాలు

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా

**సచివాలయం, ఆగష్టు 1, ప్రభాతవార్త :** ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి నూతన మార్గదర్శకాలు నేటినుంచి అమల్లోకి వచ్చినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. 2021 డిశంబర్ 30న జారీచేసిన నోటిఫికేషన్ ద్వారా ప్రజాప్రాతినిద్య చట్టం-1950 సవరించబడిందన్నారు. సవరించిన చట్టంలోని సెక్షన్ 23ప్రకారం ఇప్పటికే ఓటర్లుగా ఉన్నవారు, ఓటర్లుగా నమోదు కావాలనుకునేవారు తమ ఆధార్ సంఖ్యను పొందుపర్చాల్సి ఉంటుందన్నారు. నూతన చట్ట సవరణను అనుసరించి ఇప్పటికే ఓటర్లుగా నమోదైన వారు తమ ఆధార్ సంఖ్యలను 2023మార్చి నాటికల్లా తెలియజేయాల్సి ఉంటుందని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా తెలిపారు. ఒకే నియోజకవర్గంల ఒకటి కంటే ఎక్కువసార్లు నమోదుకాకుండా చూసేందుకు ఓటర్ల నుండి ఆధార్ సంఖ్యల సేకరణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని ఆయన తెలిపారు. అయితే ఆధార్ నంబర్ను సమర్పించని వారిని ఓటర్ల జాబితా నుండి తొలగించడం ఉండదనీ మీనా స్పష్టంచేశారు. బూత్ లెవల్ అధికారి ఓటరు జాబితాతో ఓటర్ల నుండి ఆధార్ నంబర్ సేకరించడానికి ఇంటింటిని సందర్శించడంతోపాటు ప్రత్యేక శిబిరాలు కూడా నిర్వహిస్తారని మీనా పేర్కొన్నారు.

ఆధార్ సంఖ్యను అందించడం పూర్తిగా స్వచ్ఛంధమని, ఓటర్లు ఆధార్ నంబర్ అందించలేకపోతే ఫారం 6బి లో పేర్కొన్న పదకొండు ప్రత్యామ్నాయ పత్రాల్లో ఏదైనా ఒక పత్రాన్ని సమర్పించాలన్నారు. నూతన మార్గదర్శ కాలపై ఓటర్లలో అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లను డిప్యూటీ సీఇఓ వెంకటేశ్వరరావు సోమవారం అమరావతి సచివాలయం ఐదో బ్లాక్‌లో ఆవిష్కరించారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో స్వీప్ కన్సల్టెంట్ మల్లికార్జునరెడ్డి, సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని అపత్రిష్టపాలుచేయడమే లక్ష్యంగా వలంటీర్ల రాకెట్?

### విచారణ చేపట్టిన అధికారులు - ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలతో వెలుగులోకి వచ్చిన విషయం

**అనంతపురం ఆగస్టు 1 ( ప్రభాతవార్త)** ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేసి అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను తీసుకోచ్చింది. అయితే ప్రభుత్వాన్ని , ప్రభుత్వ పథకాలను అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా కొంత మంది వలంటీర్లు రాకెట్‌గా ఏర్పడి పని చేస్తున్నట్లు అనంతపురం జిల్లా తాడిపత్రి మునిసిపల్ అధికారులు ఆలస్యంగా గుర్తించారు. సోమవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వర్షం కారణంగా రద్దయింది. ఈ కారణంగా వర్షం తగ్గిన తర్వాత అధికారులతో కలిసిన ఒక వార్డ్‌లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా వాలంటీర్‌ల పనితీరు సచివాలయ ఉద్యోగుల పనితీరుపై ప్రజలతో ఆరా తీస్తుండగా పని చేసే వారి పేర్లు, ఇళ్ల వద్దకు వచ్చి సేవలు అందించే వారి పేర్లు విషయం గుర్తించారు. ఈ పరిణామంపై ఎమ్మెల్యే సీరియస్ కావడంతో ఇంచార్జ్ మునిసిపల్ కమీషనర్ మల్లికార్జునను ఆరా తీయగా నివ్వెర పోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. వలంటీర్లు కొందరు జట్టుగా ఏర్పడి ముకుమ్మడిగా ప్రభుత్వ ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు గుర్తించారు. ఇందుకు సహకరించిన కొంత సచివాలయ ఉద్యోగులు వ్యవహార శైలిపై కూడా విచారణ చేపట్టి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విషయంపై తాడిపత్రి ఇంచార్జ్ మునిసిపల్ కమిషనర్ ను వివరణ కోరే ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# తెలంగాణలో తాజా కేసులు 771

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 771 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,20,617పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 39,320మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,65,43,619మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,10,773మంది కోలుకోగా (98.80శాతం)సోమవారం 581మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 5733కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 289 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో4, భద్రాద్రి కొత్తగూడెంలో12, జగిత్యాలలో6, జనగామ్‌లో18, జయశంకర్ భూపాలపల్లిలో4, జోగులాంబ గద్వాలలో1, కామారెడ్డిలో12, కరీంనగర్‌లో31, ఖమ్మంలో8, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో0, మహబూబ్‌నగర్‌లో10, మహ బూబాబాద్‌లో 8, మంచిర్యా లలో 21, మెదక్‌లో10, మేడ్చల్ మల్కాజిగిరిలో 47, ములుగులో2, నాగర్‌కర్నూలులో7, నల్లగొండలో 28, నారాయణ్‌పేటలో4, నిర్మల్‌లో0, నిజామాబాద్‌లో16, పెద్దపల్లిలో49, రాజన్నసిరిసిల్లలో14, రంగారెడ్డిలో53, సంగారెడ్డిలో11, సిద్దిపేటలో27, సూర్యాపేటలో10, వికారాబాద్‌లో10, వనపర్తిలో13, వరంగల్ రూరల్‌లో2, హన్మకొండలో11, యాదాద్రి భువనగిరిలో33 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

# మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి మృతి



**రాజ మహేంద్రవరం, ఆగస్టు, 1 ప్రభాతవార్త (బ్యూరో):** తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే నల్ల మిల్ల మూలా రెడ్డి సోమవారం తుది శ్వాస విడిచారు. గత కొద్ది కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం నుండి టిడిపి తరుపున ఏడు సార్లు శాసనసభ్యుడుగా పోటీ చేస్తే నాలుగు సారు విజయం సాధించారు. అతి చిన్న వయస్సులో రాజకీయాల్ల ప్రవేసించారు. 1970-83 రెండు సార్లు రాయవరం సర్పంచ్‌గా, 1978లో రామచంద్రపురం కో-ఆపరేటీవ్ సూపర్ బజర్ చైర్మెన్‌గా ఎన్నికైనారు. 1982లో ఎన్టీఆర్ టిడిపి స్థాపించడంతో ఆయన పార్టీలో చేరారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుడుగా 40 ఏళ్ల కొనసాగారు. ఆయనకు భార్య కొడుకు, కూతురు ఉన్నారు. కొడుకు అనపర్తి మాజీ ఎమ్మెల్యేగా 2014లో పనిచేశారు. ప్రస్తుతం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా కొనసాగు తున్నారు. మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి మృతి పట్ల పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అద్యక్షుడు కె.అచ్చం నాయుడు, జిల్లా అధ్యక్షుడు కొత్లపల్లి జవహార్ ప్రముఖులు సంతాపం ప్రకటించారు.

# కృష్ణా మిగులుజలాల్లో ఎపి, తెలంగాణ వాటాలు తేలుస్తాం



**విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** కృష్ణానది మిగులు జలాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య వాటాలను నిర్ధారించే అంశం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(కెఆర్ఎంబీ) పరిశీలనలో ఉందని జలశక్తి మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. సోమవారం రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అడిగి ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ, కృష్ణా బేసిన్లోని ప్రాజెక్టుల్లో 75శాతం నికర జలాలకు మించి ప్రవహించే మిగులు జలాలను రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసేందుకు నిర్దుష్టమైన విధానం రూపకల్పన చేసే బాధ్యతను కెఆర్ఎంబీ రివర్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఆర్ఎంసీ)కి అప్పగించినట్టు తెలిపారు. వర్షాకాలంలో కృష్ణానదిపై ఉన్న ప్రధాన ప్రాజెక్టుల నుంచి విడుదలయ్యే మిగులు జలాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు నియంత్రిత పద్ధతిలో పంపిణీచేసేందుకు కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ)కు చెందిన సాంకేతిక సంఘాన్ని తమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిందని మంత్రి చెప్పారు. అయితే, ఉభయ రాష్ట్రాలు దీనికి సంబంధించిన అవసరమైన సమాచారం సమర్పించకపోవడంతో సాంకేతిక సంఘం తనకు అప్పగించిన బాధ్యతను పూర్తిచేయలేకపోయిందని ఆయన పేర్కొన్నారు.

ఒక నీటి సంవత్సరంలో కృష్ణా నదిలో లభించే మిగులు జలాలను వినియోగించుకునే స్వేచ్ఛను బచావత్ ట్రిబ్యూనల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కల్పించింది. మిగులు జలాల వినియోగం తప్ప వాటిపై ఆంధ్రప్రదేశ్‌కు హక్కు ఉండబోదని ట్రిబ్యునల్ స్పష్టంచేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం అమలులోకి వచ్చిన తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా ఏర్పడిన నేపథ్యంలో కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల మధ్య ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు చేసేందుకు కృష్ణా జలాల వివాద పరిష్కార ట్రిబ్యూనల్ కాలపరిమితిని పొడిగించడం జరిగిందని మంత్రి వివరించారు.



# మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి

### తెలంగాణ ప్రజలు సిఎంను ఆస్తిగా భావిస్తారు

### టిఎస్ మంత్రి కమలాకర్

**తిరుమల,ఆగస్టు 1 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చూసి ప్రజలు ఓట్లేస్తారని, ముఖ్యమంత్రి కెసిఆర్ తన పని చేతల్లో చేస్తూ ప్రజలకు చేరువవుతున్నాడని తెలంగాణామంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణా ప్రజలు మూడవసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌కు విజయం చేకూరుస్తారని పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్రంలోని కరీంనగర్‌లో 10 ఎకరాల స్థలంలో టిటిడి సహకారంతో శ్రీవారి ఆలయం నిర్మిస్తామని అన్నారు., తెలంగాణా ప్రజలు కెసిఆర్‌ను తమ ఆస్థిగా భావిస్తారని చెప్పారు. సోమవారం ఉదయం అనుచరులతో కలసి తెలంగాణా మంత్రి కమలాకర్ తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్న ఆశీస్సు లందుకున్నారు.

# చీటీల పేరుతో ప్రజలకు టోకరా

**కందుకూరు(నెల్లూరు),ఆగస్టు 1,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరు పట్టణంలోని నాంచారమ్మ కాలనీలో చీటీల పేరుతో ఒకరు ఆ ప్రాంత వాసులకు టోకరా పెట్టారు.

4కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి వెళ్లిపోయినట్లు బాధితులు సోమవారం కందుకూరు డిఎస్పీ కండే శ్రీనివాసరావును కలిసి ఫిర్యాదు చేశారు.

కందుకూరు పశువైద్య శాఖలో అధికారిగా పనిచేసి ఇటీవల రిటైర్ అయ్యారు. అతను ఆ కాలనీ వాసుల దగ్గర చీటీలపాట నిర్వహిస్తూ వారి వద్ద నుంచి 4కోట్ల రూపాయల వరకు బాధితులుపోలీసులకు వెల్లడించారు. ఇటీవల అతను ఇంట్లో నుంచి పరారైనట్లు డిఎస్పీకి ఫిర్యాదు చేశారు. అతనిపై చర్యతీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేసు నమోదు చేసి విచారణజరుపుతామన్నారు.

సిఐ వెంకటరావు, పట్టణ ఎస్సై కిషోర్‌కుమార్ విచారణ జరుపుతారని డిఎస్పీ చెప్పారు.

# విద్యార్థులు కేంద్ర బిందువుగా విధానాలు అమలు

### రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ స్పెషల్ సి.ఎస్. బి.రాజశేఖర్

సచివాలయం, ఆగష్టు 1, ప్రభాతవార్త : జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ అమల్లో భాగంగా విద్యార్థులు కేంద్ర బిందువుగానే రాష్ట్రంలో విద్యా విధానాలను రూపొందించి అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదరి్శ బి.రాజశేఖర్ పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలిగించే విధంగా తరగతుల విలీనాలను చేయడం జరుగదని, ఆ సమస్యలను అన్నింటిని పరిష్కరించి తదుపరి మాత్రమే తరగతుల విలీనం చేయడం జరుగుతుందని ఆయన స్పష్టంచేశారు. అంగన్‌వాడీ పిల్లలకు ప్రీనర్సరీ బోధించే తరగతులను ఒకటి, రెండు తరగతులతో విలీనం చేసి పిపి1 మరియు పిపి2 పాఠశాలలను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. 2021-22విద్యా సంవత్సరంలో 2,943ప్రాథమిక పాఠశాలలను పక్కనే ఉన్న లేదా 250మీటర్ల దూరంలోపు ఉన్న 2,800ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 2022-23విద్యా సంవత్సరంలో 620ఫౌండేషన్ ప్లస్ పాఠశాలలను ఒక కిలోమీటరు దూరం లోపు ఉన్న 4,954పాఠశాలల్లో విలీనం చేయడం జరిగిందన్నారు. నాడు-నేడులో భాగంగా ఈ ఏడాది 32వేల అదనపు తరగతుల నిర్మాణం కనీస పది అంశాలకు సంబంధించి మౌలికవసతులను కల్పించి ఎంతో ఆకర్షణీయంగా సుందరంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నాడు-నేడు కార్యక్రమాన్ని పెద్దఎత్తున అమలుచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత రెండున్నరేళ్ళలో 15వేల 715పాఠశాలల్లో నాడు-నేడు కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగిందన్నారు.

### సీమ మీదుగా గుంటూరు- తిరుపతి- గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైళ్ల పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలోరద్దుచేసిన రైళ్లను రైల్వేమంత్రిత్వ శాఖ దశలవారీగా పునరుద్ధరిస్తోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు-తిరుపతి- గుంటూరుల మధ్య రోజువారి ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 18 నుంచి పునరుద్ధరిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. గుంటూరు నుంచి నంద్యాల, మీదుగా తిరుపతి వెళ్లే నెంబర్ 17261 డైలీ ఎక్స్‌ప్రెస్ ఈనెల 18 నుంచి ప్రతి రోజు సాయంత్రం 4:30 గంటలకు గుంటూరులో బయల్దేరి నరసరావుపేట 05:15/16, వినుకొండ 5:44/45, దొనకొండ 6:14/15, మార్కాపురం 6:39/40, కంభం 7:04/05, గిద్దలూరు 7:39/40, నంద్యాల రాత్రి 09:25/30, బనగానపల్లె 10:09/10, ప్రొద్దుటూరు 11:44/45, ఎర్రగుంట్ల అర్ధరాత్రి 12:03/05, కమలాపురం 12:19/20, కడప 12 : 43/45, నందలూరు 01:24/25, రాజంపేట 01:44/45, కోడూరు, రేణిగుంట 03:15/17, తిరుపతి తెల్లవారు జామున గంటలకు చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17262 డైలీఎక్స్‌ప్రెస్ ఈ నెల 19 నుంచి ప్రతిరోజు సాయంత్రం తిరుపతి నుంచి బయల్దేరిరేణిగుంట, కోడూరు, రాజంపేట రాత్రి 9:09/10, నందలూరు, కడప, కమలాపురం ఎర్రగుంట్ల 10:38/50, మార్కాపురం, దొనకొండ, వినుకొండ నరసరావుపేట, గుంటూరుకు ఉదయం గంటలకు చేరుకుంటుంది.

# ఏడుగురు నిందితుల అరెస్టు

≫ ఆయన ఎస్‌బిఐ వద్ద రెండు క్రెడిట్ కార్డులు తీసుకున్నారన్నారు. వీటి ద్వారా సుమారు 6.35లక్షల రుణాన్ని తీసుకున్నారన్నారు. ఎస్‌బిఐకి చెందిన క్రెడిట్ కార్డుల నిర్వాహణ సంస్థ తమ క్రెడిట్ కార్డులకు సంబంధించి రికవరీలకు ప్రత్యేక ఏజెన్సీలను పెట్టుకుందన్నారు, విజయవాడను సెంట్రలైజ్ చేసుకున్న ఎంఎస్ఆర్, ఎస్ఎల్‌వీ రికవరీ ఏజెన్సీలుకు అటువంటి బాధ్యతను అప్పగించిందన్నారు. ఆ సంస్థలకు చెందిన విజయవాడ నగర ఎస్‌బిఐ కార్డ్ కలెక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ ఏసీఎం సిర్ర పవన్‌కుమార్, ఎంఎస్ఆర్ టీమ్ లీడరు కారుపోలి భాగ్యతేజ, ఎస్ఎల్‌వీ రికవరీ ఏజెన్సీకు చెందిన ఎఫ్ఏలు గజ్జలకొండ వెంకట శివనాగరాజు, చల్లా శ్రీనివాసరావు, సింగారెడ్డి వెంకటేశ్వరరావు, ఎంఎస్ఆర్ రికవరీ ఏజెన్సీ అధినేతలు చిలకా మునిధర్‌రెడ్డి, బురుగు మాధురి, ఎఫ్ఈ చల్లా శ్రీనివాసరావులు నందిగామకు ఇటీవల వచ్చారన్నారు, వారు క్రెడిట్‌కార్డు బకాయి రికవరీ పేరుతో జాస్తి ప్రభాకరరావు ఇంటి వెళ్ళి అప్పు చెల్లింపు చేయాలంటూ పరిధికి మించి వ్యవహరించారన్నారు. వారు రెండు పర్యాయాలుగా జాస్తి ప్రభాకరరావు ఇంటికి వెళ్ళి అనుచితంగా ప్రవర్తిస్తున్న సందర్భంలో జాస్తి హరిత వర్షిణి, ఆమె చెల్లెలను ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు.

లోన్ కట్టండి, కట్టని వారికి చదువులు ఎందుకు గాడిదలు కాసుకోండి అంటూ తీవ్ర పదజాలంతో మాట్లాడారు. వారి చేసిన గోడవకు చుట్టపక్కల వారుసైతం పొగయ్యారు. ఈ ఘటనతో జాస్తి హరిత వర్షిణి మానసికంగా కృంగిపోయింది. ఆర్థిక ఇబ్బందుల వలన తనది, చెల్లెలది కాలేజీ ఫీజు కట్టలేని స్థితిలో కుటుంబం ఉందని భావించింది. లోన్ కట్టనందుకు ఇంత యాగీ చేయాలని క్షోభకు గరయ్యింది. దాంతో ఇంట్లోని వంట గదికి ఉండే హుక్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె రాసిన సుసైడ్‌నోట్, జాస్తి హరిత వర్షిణి తల్లి అరుణ ఇచ్చిన ఫిర్యాదును అనుసరించి పోలీసులు కేసు నమోదు చేసారు. నిందితులను తమ పోలీసు విభాగం అత్యంత చాకచక్యంగా అరెస్ట్‌చేసిందని డీసీపీ మేరీ ప్రశాంతి వివరించారు. ఈ కేసులో నిందితులు ఆర్‌బిఐ నిబంధనలను అనుసరించి రికవరీ సందర్భంలో బకాయిదారుల పట్ల అనుచితంగా, చట్ట విరుద్ధంగా వ్యవహరించమని ఒప్పందం చేసుకునా న్నరన్నారు. ఎంఒఎస్‌కు విరుద్ధంగా వ్యవహరించినందున నిందితులపై ఆత్మహత్యకు ప్రేరిపితం, ఇతర క్రిమినల్ చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేసామన్నారు. ఈ కేసు విచారణ ఇంకా జరుగుతుందని, చార్జీ షీటు దాఖలు నాటికి మరి కొంతమంది నిందితులను అరెస్ట్ చేసామన్నారు. వారిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించామన్నారు. అందువలన వారిని మీడియా ముందు ప్రవేశపెట్టలేక పోయామన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ నాగార్జునరెడ్డి, సీఐ కనకారావులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

**రహదారులు మరియు భవనముల శాఖ**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు**

సుమారు రూ.17.61 లక్షల విలువ గల 2 పనులకు నిట్ నెం.25-26/TO/Tenders/2022-23, తేది: 28.07.2022 ద్వారా టెండర్లు ఆహ్వానించటమైనది. పూర్తి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 16.08.2022 వరకు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, బాపట్ల.

DIPR.No.5416/CL/Advt/1/1/2022-23, తేది: 01.08.2022

VASTU HOUSING FINANCE

**వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "A" వింగ్, నవ్‌భారత్ ఎస్టేట్ , జకారియా బుందేర్‌రోడ్, సేవ్రీ (వెస్ట్) ముంబాయి 400015. మహారాష్ట్ర. CIN NO: U65922MH2005PLC272501

**స్వాధీనతా ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్9తో చదువబడే సెక్షన్ 13 (12)క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద దిగువ సంతకందారు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయినందున సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు పిలుపునిస్తూ డిమాండు నోటీసును జారీ చేసినారు. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, దిగువ పేర్కొన్న తేదీన సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు.

ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఆస్తితో ఎలాంటి లావాదేవీలైనా అటుపై వడ్డీ, ధరలు వగైరాలు మరియు దిగువ పేర్కొన్న మొత్తం కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచి యొక్క ఛార్జికి లోబడి ఉండును.

| క్ర. సం. | రుణ గ్రహీత, సహరుణ గ్రహీత పేరు మరియు LAN నం. | డిమాండు నోటీసు తేదీ & మొత్తం | ఆస్తి వివరణ | తేదీ & స్వాధీనతా రకం |
|---|---|---|---|---|
| 1 | నాగూర్ భాషాషేక్, ఇమామ్‌సాహెబ్ షేక్ బాబూవలీ షేక్, షేక్ నాసర్ బీ LP0000000004873 | 19- ఏప్రిల్-22 రూ. 1855592 05-ఏప్రిల్-22 నాటికి | టిఎస్ నం.34 మరియు 35, ఇం.నం: 12-11-80, మున్సిపల్ వార్డ్ నం.5 బ్లాక్ నం.2, Asst.నం. 50663, తులసీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి దగ్గర, 3వ లేన్, విజయపురి కాలనీ, తులసీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి దగ్గర, రామిరెడ్డితోట, పాత క్లబ్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522001. | నామమాత్రంగా 29 జూలై-22న స్వాధీనం చేసుకొన్నారు |
| 2 | శివరామ కృష్ణ పొట్లూరి, అరుణ పొట్లూరి HL0000000032621 & LP0000000066865 | 21 మార్చి-22 రూ.1275211 & రూ.332545 05-మార్చి-22 నాటికి | చామర్రు యొక్క ఇం.నం. 280, ఇం.నం. 10-75 దగ్గర, ప్లాట్ నం.7, చామర్రు శివారు, అచ్చంపేట గ్రామ పంచాయతీ మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, 522409లో ఉన్నది. | నామమాత్రంగా 28 జూలై-22న స్వాధీనం చేసుకొన్నారు |
| 3 | శ్రీనివాసరావు దొడ్డా సామ్రాజ్యం దొడ్డా HI0000000012501 | 19- ఏప్రిల్-22 రూ. 1897417 05-ఏప్రిల్-22 నాటికి | చామర్రు యొక్క ఇం.నం. 317/2 అమరావతి రోడ్‌కు దగ్గర అచ్చంపేట, ఆంధ్రప్రదేశ్ 522409 | నామమాత్రంగా 28 జూలై-22న స్వాధీనం చేసుకొన్నారు |

తేది : 02.08.2022
ప్రదేశం : గుంటూరు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

వార్త

కల్లాకపటం లేని నవ్వే
ఉత్తమ ఔషధం.
-సిసిరో

## మద్యాదాయమే మహాప్రసాదమా?

దొరతనంబునందు దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనాబాధలేదు.. అని ఎవరిని ఉద్దేశించి, ఏ సందర్భంలో ఎంత కాలం క్రితం చెప్పారో కానీ ఇందులో చాలా అర్థం, అంతరార్థం ఉంది. అంతకుపూర్వంకూడా శ్రీనాథ కవి 'సిరిగలవానికి ఎందరు భార్యలున్నా పర్వాలేదు కానీ బిచ్చమెత్తుకునే వాడికి నీకెందుకు ఇద్దరు భార్యలని పరమశివుడినే ప్రశ్నించారు. అప్పుడే కాదు ఈనాటికి కూడా లక్ష్మీకటాక్షం లేకపోతే జీవనం సాగించడం ఎంత దుర్భరంగా ఉంటుందో వేరే చెప్పాల్సినపనిలేదు. వ్యక్తి కాని,కుటుంబంకానీ, ప్రభుత్వం కానీ ఆదాయం లేకుండా నడవడం, నడపడం సాధ్యమయ్యేది కాదన్నది జగమెరిగిన సత్యం. అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద, బలహీన, బడుగువర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.రెండు తెలుగు రాష్ట్రాలు ఇప్పటికే అప్పులబాటలో పయనిస్తున్నాయి. అయినా ఆ మాటకొస్తే కేంద్రంతోసహా అనేక రాష్ట్రాలు అదే మార్గంలో పయనిస్తున్న విషయం వాస్తవమే కావచ్చు.ఆదాయం మూరెడు, వ్యయం బారెడుఅన్నట్లుగా పాలన సాగుతున్నది. యేటా వేలాది కోట్ల రూపాయలు వడ్డీరూపంలోనే చెల్లిస్తున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే ఎలాంటి పథకాలతో ఓటర్లను ఆకర్షించాలనే నిత్య అన్వేషణలో ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ఇప్పటికి ఇచ్చిన హామీలు అన్ని పూర్తిచేయాలంటే ఎన్ని లక్షల కోట్ల రూపాయలు అవసరమవుతాయో నేతలకు తెలియంది కాదు. అసలు ఈ పథకాలన్నీ పరిపూర్ణంగా పూర్తికావాలంటే రెండు,మూడు దశాబ్దాలు అయినా పూర్తిచేయలేరనేది ఆర్థిక నిపుణుల అంచనా. ఇక నిధులు సమకూర్చుకోవడం కత్తిమీద సాములాంటిదే. అధికారంలోకి ఎవరు వచ్చినా ఏదోఒకరూపంలో ప్రజల నుంచి డబ్బు వసూలు చేయకతప్పదు. అది సరిపోకపోతే అప్పులబాట ఉండనే ఉంది. ఇప్పటికే అప్పులు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇకపై ప్రజలపై భారం వేయకతప్పదు. జిఎస్టీ అన్నా, మరొక పన్ను అన్నా చివరకు అన్నీ ప్రజలపై పడాల్సిందే. ఈ పన్నులు వేయడానికి ఒక విధానం ఉండాలి. ఎన్ని పన్నులు వేసినా, మరెన్ని ఏ రూపంలో నిధులు సేకరించే ప్రయత్నాలు చేసినా ప్రజలకు అందువల్ల కష్టనష్టాలు ఉండకూడదు. కానీ జరుగుతున్నది వేరు. పన్నులు వేసే కొద్దీ ధరలు పెరుగుతాయి. ఇప్పటికీ పెరిగిన ధరలతో బీదాబిక్కేకాదు మధ్యతరగతి ప్రజలతో సహా అన్నివర్గాలు అల్లాడిపోతున్నాయి. గతవారం రోజులుగా పార్లమెంట్‌లో కూడా పెరుగుతున్న ధరలపై చర్చ జరగాలని విపక్షాలు చేసిన అభ్యర్థనలను స్పీకర్ తిరస్కరించడంతో సమావేశాలు వాయిదాల మీద వాయిదాలు పడుతున్నాయి. ఇందువల్ల ఎన్నికోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతున్నదో పాలకులకు తెలియందికాదు. వాస్తవంగాచూస్తే ఎన్నికలప్పుడు పదవులకోసం,అధికారం కోసం ఇష్టానుసారంగా వాగ్దానాల మీద వాగ్దానాలు చేస్తున్నారు. ఓట్లకోసం, సీట్ల కోసం జనాకర్షణ పథకాలకు అంతేలేకుండాపోతున్నది. వేలాది కోట్లరూపాయలు నీళ్లలా వెచ్చిస్తున్నారు.ఆదాయం పెంచుకునేందుకు, అప్పులు తెచ్చుకునేందుకు నిత్యాన్వేషణ జరుగుతూనేఉంది. అన్నింటికంటే ముఖ్యంగా మద్యంద్వారా ఆదాయం పెంచుకునేందుకు అన్నివిధాల ప్రయత్నాలుచేస్తున్నారు. గతవారంలో ఆంధ్రప్రదేశ్‌లో మద్యంషాపులకు జరుగుతున్న పోటీ, పెరుగుతున్న ధరలను చూస్తే విస్తుపోతున్నారు. కోట్లాది రూపాయలకు పెరిగిపోతున్నాయి. చివరకు మద్యాదాయమే మహాప్రసాదంగా మారిపోయింది. పెంచేందుకు అన్ని మార్గాలు ఆలోచిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా మద్యం వినియోగం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. గడిచిన దశాబ్దకాలంలో మద్యం భారత్‌లో రెట్టింపు అయినట్లు గణాంక అధికారాలు వెల్లడిస్తున్నాయి. 2005లో భారత్‌లో తలసరి వార్షిక మద్యంవినియోగం 2.4 లీటర్లు ఉండగా, 2016 నాటికి అది5.7లీటర్లకు చేరుకున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అయితే ఆసియా, పసిఫిక్ దేశాల్లో ఇది 22 లీటర్లుగా ఉందని భారత్‌లో మరింత పెరిగే అవకాశాలున్నట్లు లాభాలుకూడా విపరీతంగా పెరుగుతాయని మద్యం వ్యాపారులు అంచనా వేసుకుంటూ ముందుకు అడుగులు వేసుకుంటున్నారు.మద్యం వల్ల ఆదాయం పెరుగుతున్న మాట వాస్తవమే. అంతిమంగా సమాజంపై ఈ ప్రభావం అనేకరూపాల్లో చూపుతున్నది. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైంగికవేధింపులు వంటి నేరాలకు అంతులేకుండాపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ప్రమాదాల్లోనే యేడాదికి పదిహేనువేల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. మరో యాభైవేల మందివరకు క్షతగాత్రులవుతున్నారు. అందులో కొందరు శాశ్వత వికలాంగులు అవుతున్నారు. మహిళలపై అత్యాచార వేధింపుల నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. చట్టాలు ఎన్నితెచ్చినా, మరెంతమంది అధికారులను నియమించినా ఇవి ఆగడం లేదు. ఇవేకాదు హత్యలు, కిడ్నాప్‌లువంటి నేరాలు కూడా అదుపులేకుండాపోతున్నాయి.అటు ప్రమాదాల్లో కానీ,నేరాల్లో కానీ నిందితులైనవారిలో అధికశాతం మద్యం మత్తులో ఉన్నవారే. మరొకపక్క దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలుమద్యానికి బానిసై చితికిపోతున్నాయి.ఎందరో రోగపీడితులై మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచి పోషించడం ఆదాయం కోసం ప్రజలను తాగించడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి.

> నిజానికి చరిత్ర అంటే ఏమిటి?
> మార్పుల అంచనా మాత్రమే.



నెహ్రూ

> పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### గంజాయి సాగును అరికట్టాలి

**మారుమూల** అటవీ గిరిజన ప్రాంతాల్లో ఎవరికీ తెలియకుండా గంజాయి సాగు చేసేవారనేవారు. గత మూడేళ్లుగా కరోనాతో పనులులేక,అధికారుల అజమాయిషీ కొరవడడం, అక్కడక్కడా పాలకులు వెన్నుదన్నుగా నిలవడంవంటి పలు కారణాలతో వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విస్తరించింది. కోట్లాది రూపాయలు అక్రమార్కులకు ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో సాగు అవుతున్న గంజాయి దేశ విదేశాలకు ఎగుమతి అవుతున్నట్లు భోగట్టా. తద్వారా ఎంతో భవిష్యత్తు ఉన్న యువత నిర్వీర్యమైపోతున్నారు.ఎందరో మహనీయులు పుట్టిన గడ్డగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గంజాయి సాగుకు కేంద్రం కావడం బాధాకరం. ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రానికి వస్తున్నఅప్రదిష్ట తొలగించేందుకు సరైన కార్యాచరణ రూపొందించింది గంజాయిసాగును సమూలంగా తొలగించాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### ఇదేం దౌర్భాగ్యం?

**స్మార్ట్ సిటీస్** పథకం కింద కేంద్రం అమరావతికి రూ.2046 కోట్ల విలువ గల 21 ప్రాజెక్టులను మంజూరు చేసినట్లు, అయితే వీటిలో ఒక్క ప్రాజెక్టుకు కూడా ఇంతవరకు పనులు ప్రారంభించలేదని, డిపిఆర్‌లు కూడా సమర్పించని వైనాన్ని కేంద్రపట్టణాభివృద్ధి శాఖ మంత్రి పార్లమెంట్‌కు తెలియపరిచారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో రాజధాని నిర్మాణానికి నిధులు లేవంటూ రాష్ట్ర హైకోర్టుకు తెలియపరచడం ఆశ్చర్యకరంగా ఉంది.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కుంటిసాకులు చెప్పకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకొని అమరావతిని అభివృద్ధిపరచాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కరవుభత్యం ప్రకటించాలి

**రాష్ట్ర ప్రభుత్వ** ఉద్యోగులకు కరవుభత్యం ప్రకటించాలి. రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరవు భత్యం మంజూరు చేయాలి. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెరిగిన ధరలతో ఏదికొనాలన్నా ఇబ్బందిగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నాలుగు డియేలు, కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేసింది. జూన్ 2021 నుండి రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులకి మూడు డియేలు రావాలి. తక్షణమే పెండింగులో ఉన్న డి.ఏను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకి, ఉపాధ్యాయులకు మంజూరు చేస్తారని లక్షలాది మంది వేయి కళ్లతో ఎదురుచూస్తూ ఉన్నారు.ప్రభుత్వం డి.ఏ పెంపు మీద తక్షణం నిర్ణయం తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పెరిగిన దోమల ఉధృతి

**ఇటీవల** కురిసిన వర్షాలకు దోమలు ఉధృతిబాగా పెరిగింది. సాయంత్రం చీకటి పడే సమయంలో మురికి కాలువలు, అపరిశుభ్ర పరిసరాల నుంచి దోమలు ఇంటి లోపలికి వచ్చి చేరుతున్నాయి. రాత్రిపూట కిటికీలు, తలుపులు మూసివేయాల్సి వస్తుంది.దోమల నివారణకు రసాయన మందులు వాడుతున్నప్పటికీ వీటిప్రభావం తగ్గడం లేదు. దోమలు రాత్రిపూట కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. దోమకాటుతో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ప్రజారోగ్య అధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి. దోమల ఆవాస ప్రాంతాలను నాశనం చేయాలి. వీధులను క్రమం తప్పక శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లడం, నీటి నిల్వ ప్రదేశాలలో మలాథియాన్ మందు పిచికారి చేయడం, ఫాగింగ్ చేయడం వంటి దోమల నివారణ చర్యలు చేపట్టాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కొత్త మండలంగా దామెరకుంటను ప్రకటించాలి

**కొత్త** మండలంగా అన్ని అర్హతలు కలిగిన దామెరకుంటను గతంలో సర్వేలోనే అర్హతలు సంపాదించిన దామెరకుంట ఇప్పుడు మండలంగా ప్రకటన చేయాలి. ఒకవైపుఅన్నారం ప్రాజెక్టను పర్యాటక ప్రాంతం, జనాభారీత్యా కాటారం మండలంలో పెద్ద గ్రామ పంచాయతీ 2 కిలోమీటర్ పరిధిలోనే పరిసరాల్లో గ్రామాలు, మూడు జిల్లాలను కలిపే రహదారులు తక్కువ వ్యవధిలో గమ్యంచేరేవిధంగా 9కిలోమీటర్లలో కాళేశ్వరం పుణ్యక్షేత్రం పక్కనే మహారాష్ట్ర ఇన్ని అర్హతలున్నా దామెరకుంట వెంటనే మండలంగా ప్రకటన చేయాలి. వెనుకబడిన ప్రాంతమైన రైతులు ఎక్కువగా నివసించే ప్రాంతంలో అభివృద్ధిని చేయాల్సిన బాధ్యతలు ప్రభుత్వంపైన ఉన్నది.

-సింగులక్ష్మీనారాయణ, భూపాలపల్లిజిల్లా

### ఐటిహబ్‌లు రావాలి

**భారతదేశంలో** అతిపెద్ద నగరాల్లో ఐటిహబ్‌లు ఏర్పాటు చేయాలి. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, నగరాలు ఇప్పటికే ఐటి హబ్‌లుగా వెలిశాయి. ఎందరో ఐటి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నాయి. కావున మరిన్ని ముఖ్య నగరాల్లో ఐటిహబ్‌లు నెలకొనాలి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క ఐటిహబ్ కూడా లేదు. వైజాగ్, విజయవాడ, కర్నూలు, అనంతపురం, తిరుపతి నగరాల్లో ఐటిహబ్‌లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అలాగే ఐటి హబ్‌లతో కాలేజీ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేయాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ధరల పెరుగుదలను నియంత్రించలేరా?

**కరోనా వలన కూడా ధరలు పెరిగాయని చెపుతున్న ప్రభుత్వాలు ఇదే కరోనా కారణంగా పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు ఛిద్రమైన విషయం కూడా ప్రభుత్వాలు ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలి. గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఉప్పు, పప్పు లాంటి అనేక నిత్యావసర వస్తువుల ధరలు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కో విధంగాఉన్నాయి. అందువలననే ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య బేధాభిప్రాయాలు తలెత్తుతాయి. ధరల నియంత్రణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలి. పేదరికాన్ని నిర్మూలించే దిశగా అడుగులు వేయాలి.**

కైలాస శివప్రసాద్

భారతదేశంలో 2001 సంవత్సరంలో 35 శాతం ఉన్న పేదరికం 2011 నాటికి 22.3 శాతానికి, 2021 నాటికి 10.9 శాతానికి పేదరికం తగ్గినట్లు అధికారిక గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఇదే నిజమైతే దేశ జనాభాలో 38.4 శాతం ఇంకా కట్టెల పొయ్యిపై ఎందుకు వంట చేసుకుంటున్నారో ఆ అధికారులే సమాధానం చెపితే బాగుంటుంది. అదే సమయంలో దేశ సంపదలో 1.4 శాతం ధనికుల చేతిలో 43 శాతం సంపద ఎలా పోగైఉందో అంతుచిక్కని అంశం. గణాంకాలు ఎలాఉన్నా భారతదేశంలో పేద, మధ్యతరగతి ప్రజలు అత్యధికంగా ఉన్నారనేది నిర్వివాదాంశం. గ్యాస్, పెట్రోల్, డీజిల్ వంటనూనె, ఉప్పు, పప్పు, కూరగాయలు లాంటి నిత్యావసర వస్తువులు ఈ అయిదు సంవత్సరాల కాలంలో 140 నుంచి 200 శాతం పెరగడంతో వీరి బతుకు బండి ముందుకు సాగక అష్టకష్టాలు అనుభవిస్తుండడం దురదృష్టకరం. కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ పరిణామం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పేద, మధ్యతరగతి ప్రజల బతుకులపట్ల ఉన్న నిర్లక్ష్యవైఖరి కన్పిస్తుంది. గ్యాస్, పెట్రోల్, డీజిల్, వంటనూనె, ఉప్పు,పప్పు, కూరగాయలు లాంటి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడంతో రెండు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా అనేక కోట్లమంది పేదలు ఒకేపూట తింటూ రెండు పూటలు పస్తులుండే దుర్భర పరిస్థితులు ఏర్పడడం శోచనీయం. కోట్లాది మంది అనుభవిస్తున్న దయనీయమైన పరిస్థితులను కూడా రాజకీయ కోణంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు అభాండాలు వేసుకుంటూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తుండడం అమానుషం. లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ క్రూడాయిల్, వంటనూనె తయారీకి అవసరమైన ప్రొద్దుతిరుగుడు గింజలు లాంటి ముడిసరుకులను ప్రస్తుతం అధికంగా దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అదే సమయంలో వాటి ధరలు అంతర్జాతీయ మార్కెట్లో అధికంగా ఉండడం వల్ల గ్యాస్, పెట్రోల్, డీజిల్, వంట నూనెల ధరలు పెరిగాయని కేంద్ర ప్రభుత్వం చెబుతుండడం గమనార్హం. ప్రజలపై భారం తగ్గించేందుకు తాము ఎక్సైజ్ సుంకం తగ్గించినందువల్ల వాటి ధరలను తగ్గించి ఇవ్వవలసిన బాధ్యతరాష్ట్ర ప్రభుత్వాలదే అని కేంద్రం ధరల పెరుగుదల నెపాన్ని రాష్ట్ర ప్రభుత్వాలపై నెట్టింది. అంతర్జాతీయ మార్కెట్లో కొద్దికాలం మాత్రమే ముడిసరుకుల ధరలు అధికంగా ఉండి కొద్ది నెలల తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు మునుపటివలే సాధారణ స్థితికి చేరినా కేంద్రం మాత్రం అంతర్జాతీయ మార్కెట్‌ను బూచిగా చూపి స్వీయ ఆదాయం కొరకు పెరుగుతున్న ధరలను నియంత్రణ చేయడంలేదని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తుండడం చర్చనీయాంశం. అదే సమ



యంలో గతానికి భిన్నంగా భారతదేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలపై కేంద్రప్రభుత్వం వినూత్నమైన విండ్‌ఫాల్ అనే టాక్స్‌ను విధించడం వలన కూడా చమురు ధరలు అధికంగా అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రాన్ని దుయ్యబట్టడం గమనార్హం. వీటిలో వాస్తవికత ఎలావున్నా ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సబ్సిడీ భారాన్ని ఇరువురు భరించి గ్యాస్,పెట్రోల్, డీజిల్, వంటనూనె, ఉప్పు, పప్పు, కూరగాయలులాంటి నిత్యావసర వస్తువులు, పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో తేవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇరువురిపై ఉంది. కేంద్ర ప్రభుత్వం ఒక ప్రణాళికా బద్ధంగా ప్రజలకు గ్యాస్‌పై ఇస్తున్న సబ్సిడీని నిలిపివేసింది. గ్యాస్ రేటు పెరుగుదల వలన ప్రజలు గృహావసరాలపై ప్రత్యక్షంగా భారాన్ని మోస్తున్నా హోటళ్లు, టీ బంకులు, బజ్జీల కొట్టులలోని ఆహారపదార్థాలతోపాటు గ్యాస్‌ను ఉపయోగించే ఇతర అనేక వాటివలన ఏర్పడే భారాన్ని కూడా ప్రజలు పరోక్షంగా భరించాల్సి రావడం గమనార్హం. పెట్రోల్, డీజిల్ రేట్ల పెరుగుదల వలన అన్ని రకాల రవాణా ఛార్జీలు పెరిగాయి. బస్సులు, ఆటోల లాంటి రవాణా చార్జీలు పెరగడం మధ్యతరగతి, పేద ప్రజలకు మోయలేని భారంగా మారింది. రవాణా ఛార్జీల పెరుగుదల కారణంగా కూరగాయల ధరలుకూడా పేద,మధ్యతరగతి వారికి అందనంత దూరం పెరగడం బాధాకరం. కూరగాయల ధరలు ఆకాశానికి అంటుతున్నా అవి పండించే రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలు చేసుకుంటుండడం ఆశ్చర్యకరం. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంవలన వంటనూనె తయారీకి అవసరమైన పొద్దు తిరుగుడు విత్తనాల డిమాండ్ పెరగడం వలన కూడా నూనె ధరలు పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది. అదే సమయంలో వ్యవసాయ ఆధారిత దేశమైన భారతదేశంలో ముఖ్యంగా రెండు తెలుగురాష్ట్రాలలో అదే పొద్దుతిరుగుడు విత్తనాలను పండించేందుకు రైతులను ప్రభుత్వాలు ప్రోత్సహించకపోవడం ఆశ్చర్యకరం. ఎన్నికల సమయంలో రాజకీయ వైషమ్యాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన అనేక పర్యాయాలు రాత్రనక, పగలనక సమీక్షలు నిర్వర్తిస్తుంటాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల పెరుగుదలతో దయనీయమైన జీవితాలను అనుభవిస్తున్న కోట్లాదిమంది పేద, మధ్యతరగతి ప్రజలకు యుద్ధప్రాతిపదికన ధరలను అందుబాటులో ఉంచేందుకు అనుసరించవలసిన ప్రణాళికల కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు ఒక్కసమీక్ష జరపకపోవడం ముదావహం. కరోనా వలన కూడా ధరలు పెరిగాయని చెపుతున్న ప్రభుత్వాలు ఇదే కరోనా కారణంగా పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు ఛిద్రమైన విషయం కూడా ప్రభుత్వాలు ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలి. గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఉప్పు, పప్పు లాంటి అనేక నిత్యావసర వస్తువుల ధరలు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కో విధంగాఉన్నాయి. అందువలననే ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య బేధాభిప్రాయాలు తలెత్తుతాయి. ధరల నియంత్రణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలుచేపట్టాలి. పేదరికాన్ని నిర్మూలించే దిశగా అడుగులు వేయాలి. ●

# 'అమృతకాలం'లో బిజెపి కలల స్వాప్నికత

జయసూర్య

స్వతంత్ర భారత్‌కి అమృతోత్సవ మహాసందర్భమిది. ఆజాదీకా అమృత మహోత్సవ్ మార్చి 12, 2021 నుండి ఆగస్టు 15, 2022 వరకు కొనసాగుతోంది. మార్చి 12, 1930న జాతిపిత మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించిన సందర్భం నుండి 75 వారాలపాటు ఈ ఉత్సవాలు, భారత ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వర్తిస్తున్నాయి. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖామంత్రి జి.కిషన్‌రెడ్డి, త్యాగాల పునాదుల మీద నిర్మించబడిన చరిత్ర, జాతిని ఉన్నత శిఖరాలపై నిలుపుతుందనే ప్రగాఢ విశ్వాసంతో, ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం వక్రభాష్యాలు లేని చరిత్ర నిర్మాణానికి ఆజాదీకా అమృత మహోత్సవం దోహదపడగలదని భావిస్తున్నట్లు ఒక ముఖాముఖిలో అన్నారు.ఈ ఉత్సవాలలో భాగంగా స్వాతంత్ర్యసమర యోధుల చరిత్ర, ఉద్యమ కాలంలోని మరుగున పడిన సంఘటనల గాథలు, అజ్ఞాత త్యాగధనుల జీవిత విశేషాలు పరిశోధించి చరిత్రలో పొందుపరిచే విధంగా చర్యలు చేపట్టారు. గత 70 ఏళ్లుగా గుర్తింపుకు నోచుకోని మహనీయ త్యాగధనుల జీవిత కథనాలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోంది. 2020లో మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని రూపొందించింది. గత ఏడు దశాబ్దాలుగా భారతదేశ చరిత్ర వక్రీకరించబడిందని, జాతీయ భావాన్ని పెంపొందింపచేసే చరిత్ర పాఠ్యాంశాలు చేర్చి, సమగ్ర జాతీయ దేశ చరిత్ర రూపొందించే చర్యలలో భాగంగా ఆజాదీకా అమృత మహోత్సవ్ స్ఫూర్తిదాయకమని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. భారతదేశ చరిత్రను సరైన కోణంలో వాస్తవాలకు అనుగుణంగా తిరిగి నిర్మించవలసిన అవసరం ఉందని సశాస్త్రీయ పద్ధతిలో తిరిగి రచించాలని మోడీ ప్రభుత్వం భావిస్తోంది. భారతీయ జనతాపార్టీ దేశాధికారాన్ని చేపట్టిన తరువాత వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. భారతదేశాన్ని ఐక్యతాబంధంతో ఏకీకృతం చేసిన సర్దార్ పటేల్‌కు నివాళిగా 600 అడుగుల ఎత్తైన మహోన్నత విగ్రహావిష్కరణతో ధీరోదాత్తులయిన కొందరు జాతినేతల వారసత్వానికి గుర్తింపునకు శ్రీకారం చుట్టింది. సుదీర్ఘకాలం దేశాధికారం హస్తగతం చేసుకొన్న భారత జాతీయ కాంగ్రెస్, నాయకత్వం ప్రధానంగా జవహర్ లాల్‌నెహ్రూ, చరిత్ర శోధనను వామపక్షవాదుల చేతిలో పెట్టారని, వారేచరిత్రను వక్రీకరించారని ప్రస్తుత కేంద్రనాయకత్వం ఆరోపిస్తోంది. భావ ప్రకటన స్వేచ్ఛ పేరిట చారిత్రక వాస్తవాల వక్రీకరణను సరిదిద్దే ప్రయత్నం ప్రారంభమైంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చారిత్రక పునర్నిర్మాణం చేపట్టే లక్ష్యంతో 'ఇండియన్ కౌన్సిల్ ఫర్




హిస్టారికల్ రీసర్చ్‌'పై దృష్టి సారించింది. ఆ సంస్థను వ్యవస్థీకరించి, భారతీయ చరిత్ర రచనలో తాను సైద్ధాంతికంగా భావించే లోటుపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేపట్టింది. ఇంతవరకు సాగుతున్న పరిశోధనా విధానాన్ని లక్ష్యాలను మార్చి ప్రాచీన భారతదేశ చరిత్రను నేటి భవిష్యత్ తరాలకు అందించే పథక రచన ప్రారంభమైంది. అందులో భాగంగా ఇప్పటివరకు నిర్లక్ష్యానికి గురి అయినట్టు తానుభావించే అజ్ఞాత జాతీయ వీరులకు గుర్తింపు, గౌరవించడం ద్వారా దేశ నిర్మాణాన్ని మలుపు తిప్పాలని బిజెపి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రతిభా మహోన్నత వారసత్వానికి తగిన గౌరవమర్యాదలు లోగడ అందలేదని, చారిత్రక తప్పిదాన్ని చక్కదిద్దుతూ అందులో భాగంగా డాక్టర్ అంబేద్కర్ జీవితంతో ముడిపడిన చారిత్రక ప్రదేశాల ప్రాముఖ్యం ఇనుమడింపచేస్తూ పంచతీర్థాలు పేరిట వాటిని అభివృద్ధి చేసింది. డాక్టర్ అంబేద్కర్ గౌరవార్థం ఏటా నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది. అదేవిధంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్‌హింద్ ప్రభుత్వాన్ని ఏర్పాటు స్మరిస్తూ 75వ వార్షికోత్సవం నేపథ్యంలో ఎర్రకోటపై ప్రధాని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహం ఏర్పాటుకు సంకల్పించింది. అంతకుముందు రహస్య పత్రాలను బహిర్గతం చేసింది. స్వాతంత్ర్య పోరాటకాలం, రాజ్యాంగ రూపకల్పన గాథలు నవతరానికి పరిచయం చేయడానికి ఢిల్లీ తీన్‌మూర్తి భవన్‌లో మొత్తం 14 మంది మాజీ ప్రధానుల ప్రదర్శనశాల, ఉమ్మడి వారసత్వంపై సంగ్రహ అవలోకాన్ని దర్శింపచేస్తుంది. ఇప్పటివరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంతగా పట్టించుకోని అజ్ఞాత జాతీయ వీరుల గుర్తింపు కార్యక్రమానికి ఆజాదీకా అమృత మహోత్సవ్ శ్రకారం చుట్టింది. చరిత్రను కాషాయీకరణ చేస్తున్నారనే వామపక్ష మేధావులు, భారత జాతీయ కాంగ్రెస్ వంటి ప్రతిపక్ష పార్టీల విమర్శలు నరేంద్రమోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. భారతీయత జాతీయతా కోణంలోంచి నవభారతాన్ని పునర్నిర్మించడానికి 2014లో ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిన 8 సంవత్సరాలలో అడుగడుగునా ఎన్నో చర్యలు ప్రయత్నాలు నిర్వర్తిస్తూనే ఉంది. మన్యం స్వాతంత్ర్య విప్లవనేత అల్లూరి శ్రీరామరాజు జన్మదిన నివాళి ఘటించడానికి స్వయంగా దేశ ప్రధాని భీమవరం వెళ్లటం, ఆజాదీకా అమృత మహోత్సవ్ సందర్భం పురస్కరించుకొని, నవభారత పునర్నిర్మాణ దిశలో కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న ఈ ప్రయాణంలో ఈ అమృత కాలాన్ని కర్తవ్య నిర్వహణ బాటగా చేపట్టడమే. 91వ ఉప్పుసత్యాగ్రహ వార్షికోత్సవం సందర్భంలో ప్రస్తుతం ప్రారంభమైన 'ఆజాదీకా అమృతమహోత్సవ్' ఈ 75వ స్వాతంత్ర్య మహోత్సవం, ముమ్ముందు రానున్న శతవార్షికోత్సవ స్వాతంత్ర్య మహోత్సవం నాటికి భారతీయ జనతాపార్టీ కలలు కలంటున్న ఆత్మనిర్భర్ ఏక్‌శ్రేష్ఠ భారత్‌కు పునాది కాగలదని దేశ ప్రధాని నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వం గాఢంగా విశ్వసిస్తోంది. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# మానవ అక్రమ రవాణాను అరికట్టాలి



హరి వెంకటరమణ

మిగతా అంశాలలో మన అభివృద్ధి ఎలావున్నా ఇటీవల నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో ప్రకటించిన లెక్కల ప్రకారం 184కేసులున్నాయి. దేశంలో మానవ అక్రమ రవాణాలో మహారాష్ట్ర తరువాత స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. మనుషుల్ని అమ్మడం, కొనడం, వెట్టికొరకు,శరీర వ్యాపారం కొరకు అవయవ వ్యాపారం చేయడం నేరం. అప్పుల్లో చిక్కుకున్నవారు, సామాజికంగా వెనుకబడిన వారు, ఒంటరి మహిళలు, ఇంటి నుంచి పారిపోయిన పిల్లలు, యువతులు, యువకులు, ఉద్యోగం ఆశతో, నకిలీ పాస్‌పోర్టులతో విదేశాలకు వెళ్లినవారు, సోషల్ మీడియా ఎక్కువ ఉపయోగిస్తూ మోసపోయేవారు దీని బారిన పడే అవకాశాలు ఎక్కువ. ఇలా చిక్కినవారితో ఆయా ముఠాలు బలవంతపు నేరాలు చేయిస్తుంటాయి. కొవిడ్ తరువాత ప్రజల వృత్తులు దెబ్బతిన్నాయి. అనేకమంది అప్పుల ఊబిలో మునిగిపోయారు. కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయి. ఈ నేపథ్యంలో అక్రమ రవాణా అంశాలు మన చుట్టూతనే ఏ మేరకు పొంచి ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. గత పదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో చాలా పరిమితసంఖ్యలో నిందితులకు శిక్షలుపడ్డాయి.దాదాపు 74 శాతం కేసులు కొట్టివేశారు. 2018 నుండి 20 వరకు నమోదైన 656 కేసుల్లో 250మంది మాత్రమే రెస్క్యూ అయ్యారు. మిగతా వారి పరిస్థితి అగమ్యగోచరం. రెస్క్యూ అయిన వారిని మొదటగా స్త్రీ, శిశు సంక్షేమశాఖ వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థ వద్ద ప్రవేశపెడుతుంది. వారికి తక్షణం ఇరవైవేల రూపాయల వరకూ ఆర్థిక సహాయం చేసి, కౌన్సిలింగ్ ఇవ్వడం, వారికిగల హక్కుల గురించి చెప్పడం చేయాలి. ఒకసారి రెస్క్యూ అయిన వారికి సుమారుగా ఎనభైవేల రూపాయల వరకూ వచ్చే అవకాశం ఉంది. అయితే ఆచరణలో బాధితులకు కోర్టుల చుట్టూ తిరిగినా ఎన్నిసార్లు ప్రయత్నించినా పరిహారం అందటంలేదు. ఉగ్రవాదం, మత ఉన్మాదం, విపత్తులు, రోడ్డు ప్రమాదాల కన్నా అత్యంత ప్రమాదకరమైనదీ మనుషుల అక్రమ రవాణా లేదా అపహరణ. ఇది మన దేశంలోనేకాదు, ప్రపంచంలోని అనేక చోట్ల ఎన్నో ఏళ్లుగా వేళ్లూనుకుంది. పసిబిడ్డల నుంచి బాలలు, యువతులు, మహిళల వరకూ అక్రమరవాణాకు బలవుతున్నారు. ఈ అక్రమ అపహరణ వెనుక అత్యంత కిరాతకమైన మాఫియా ముఠాలు పనిచేస్తున్నాయి. వీటికి రాజకీయ,సామాజిక, ఆర్థికరంగాలకు చెందిన పలువురు అండదండలు అందిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇది కేవలం ఒక ప్రాంతానికో, రాష్ట్రానికో, అంతరాష్ట్రానికో పరిమితం కాదు. దేశాలు ఖండాంతరాలే దాటుతున్నది. మనుషుల అక్రమ రవాణాకు సంబంధించి 2016 గణాంకాల ప్రకారం దాదాపు లక్షా 11వేల 569 మంది పిల్లలు అపహరణకుగురయ్యారు. ఇందులో



55వేల మందిని మాత్రమే కాపాడారు. అనగా ఒక్క ఏడాదిలో 56వేల మందికిపైగా ఆచూకీ లేదు. వీరందరి జాడతెలియని తల్లిదండ్రుల గుండెకోత వర్ణనాతీతం. ఇలా ఎన్నో కుటుంబాలు, ఎందరో తల్లిదండ్రుల కన్నీటిగాథలు యేటా ప్రతిధ్వనిస్తున్నా, మన ప్రభుత్వాలు ఈ విపత్తుపై దృష్టి పెట్టినదీ, కృషి చేసినదీ నామమాత్రమే. మనదేశంలో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక బాలుడు లేదా బాలిక అపహరణకు గురవుతున్నారు. యువకుల్ని బానిసలుగా, బలవంతపు కూలీలుగా, బాలికలు యువతులను వ్యభిచార కూపంలోకి నెట్టుతున్నారు. బాలికలకు హార్మోన్ ఇంజక్షన్లు ఇచ్చి వారిని వ్యభిచార రొంపిలోకి దించుతున్నారు. పిల్లల అవయవాలు తొలగించి వారిని యాచకులుగా మారుస్తున్నారు. కొన్నిసార్లు దగ్గర బంధువులు, తల్లిదండ్రులే అక్రమరవాణా ముద్దాయిలుగా ఉంటున్నారు. విగ్రహాలకు లక్షల కోట్లు వృథాగా తగలేస్తున్న ప్రభుత్వాలు ఈ అమానుష అక్రమ రవాణాను అడ్డుకోవడానికి తగిన చర్యలు తీసుకోకపోవడం దారుణం. ఈ రాక్షసకాండను నిరోధించి, నేరగాళ్లను కఠినంగా శిక్షించేందుకు అనువైన చట్టాలు తీసుకురావాలని ఐక్యరాజ్యసమితి ఎప్పుడో తీర్మానించింది. ఈ ఒడంబడికపైన మనదేశం సంతకం చేసింది. ఎప్పుడో బ్రిటిష్ పాలకులు చేసిన 1860 భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 370, 1976 నాటి వెట్టిచాకిరి వ్యవస్థ, 1956 నాటి అనైతిక తరలింపు (నిరోధక)చట్టం వీటినే మనుషుల అక్రమ తరలింపు కేసుల్లోని నిందితులపై ఉపయోగిస్తున్నారు. 2013లో మాత్రమేపిల్లల అక్రమ తరలింపును ఐపిసీ సెక్షన్370లో నేరంగా పరిగణించాలని నిర్ణయించారు. ఈ చట్టాలు ఆచరణలో అక్కరకు రానందునే దేశ సర్వోన్నత న్యాయస్థానం 2004లో సమగ్రమైన కఠినచట్టం తీసుకురావాలని ఆదేశించింది. గత అయిదేళ్లుగా వివిధ సంస్థలు, సంఘాలతో చర్చించి మానవ అక్రమ రవాణా నిరోధక బిల్లుపై చర్చలు చేస్తున్నారు. గత సంవత్సరం పార్లమెంటు ఎగువ సభ ఆమోదించినా పెద్దలసభ బిల్లులో లోపాలు చూపి తిరస్కరించింది. ఈ పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ఆమోదించవచ్చు. ఈ కొత్తబిల్లులో శిక్షలు కఠినతరం చేయడం, మహిళలు, పిల్లలతోపాటు ట్రాన్స్‌జండర్స్‌ను, పురుషులను కూడా పరిగణనలోకి తీసుకోవడం ముదావహం. అన్నింటికంటే ముఖ్యమైన విషయం ఈ అంశంపై పోలీసుల్లో చైతన్యం కలిగించడం. ఎవరైనా స్టేషన్‌కు వెళ్లి మా అమ్మాయి తప్పిపోయిందని ఫిర్యాదుఇస్తే అక్రమ రవాణా దిశగానూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలి. ఈ కేసులలో రిపోర్టింగ్ చాలా తక్కువగా ఉంటుంది. ప్రేమ, పెళ్లి, ఉద్యోగం పేరుతో జరిగే అక్రమరవాణాపై దృష్టిసారించాలి.దాదాపు ప్రతి జిల్లాలోనూ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. వీటికి నిధులు కేటాయించాలి. స్థానిక పోలీస్ స్టేషన్‌లతో పూర్తిగా అనుసంధానం చేయాలి. సోషల్ మీడియా ద్వారా సైబర్‌క్రైమ్స్ పెరుగుతున్నందున ఆ దిశగా కూడా అక్రమ రవాణాపై దృష్టిపెట్టాలి. టెక్నాలజీని అభివృద్ధి కోసం వినియోగిస్తున్నారు. ప్రస్తుతం ట్రాఫికర్స్ సోషల్ మీడియాని అక్రమరవాణాకు వేదికగా చేసుకుంటున్నారు. అందరూ మేలుకొని కలిసి పనిచేయకుంటే బాలలు, యువత నిరంతరం ప్రమాదం అంచుల్లోనే తమ జీవితాలు కొనసాగించవలసిన దుస్థితి ఏర్పడుతుంది. ●

గుంటూరు వార్త

# 'స్పందన' అర్జీలను మనసుపెట్టి పరిష్కరించండి

గుంటూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త ప్రతినిధి: 'స్పందన' లో ప్రజల నుంచి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోనిఎస్ఆర్ శంకరన్ హాలులో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమంలో జెసి రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు స్పందనలో 194




మంది పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతులను అందజేశారు.. ఈసందర్భంగా జెసి రాజకుమారి అధికారులతో మాట్లాడారు.. సమస్యల ఫిర్యాదులను స్వీకరించిన అధికారులు, వాటిని మనసుపెట్టి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.. సమస్యలను పరిష్కరించిన తర్వాత వాటిని రీ ఓపెన్ అవ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందనలో వచ్చిన ప్రజా సమస్యలకు వెంటనేపరిష్కారం చూపాలని జిల్లా అధికారులను ఆదేశించారు.. పెండింగ్‌లో ఉన్న24 గంటల్లోపు పరిష్కరించాల్సిన దరఖాస్తులు, 48 గంటల్లో పరిష్కరించాల్సిన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సకాలంలో చర్య తీసుకొనక కేసు కంటెంప్ట్ వరకు వెళితే సదరు అధికారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. రీఓపెన్ అయిన పిటీషన్లు, వాటిని ఎండార్స్మెంట్ చేసినట్టు గుర్తించటం జరిగిందన్నారు. పెండింగ్ పిటీషన్లు బియాండ్ ఎస్ఎల్ఎలోకివెళ్లకుండా సకాలంలో తగు చర్యలు తీసుకోవాలన్నారు.. ఈకార్యక్రమంలో డిఆర్డీడిఎ, డ్వామా పి.డిలు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, జడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి, డిఎస్ఓ పద్మశ్రీ, జెడి సోషల్ వెల్ఫేర్ మధుసూదనరావు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఓటరుకార్డు.. ఆధార్ అనుసంధానంపై అవగాహన



గుంటూరు నగరపాలక సంస్థ, ఆగష్టు 1, ప్రభాతవార్త : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆగస్టు 1నుంచి ఓటర్ కార్డును ఆధార్‌తో నగరంలో ఓటుహక్కు కల్గిన ప్రతిఒక్కరూ అనుసంధానంచేసుకోవాలని అవగాహన పోస్టర్లను నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడుతో కలసి నగరకమీషనర్ గుంటూరు ఈస్ట్ ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కీర్తి చేకూరి,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన అధికారితో కలసి నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం మందిరంలో విభాగాధిపతులతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు,తొలగింపు,వివరాల దిద్దుబాటు చిరునామా మార్పు తదితర అవసరాలకు కొత్త దరఖాస్తులు సోమవారం నుండి అమల్లోకి వచ్చిందన్నారు.నగరంలో ఓటుహక్కు లేని 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు నూతన ఓటుకొరకు ఫారం 6ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2023జనవరి 5వ తేదిన నగర ఓటర్ల తుది జాబితాను ప్రచురిస్తామన్నారు.

## స్పందన అర్జీలు స్వీకరణ



గుంటూరు క్రైం,ఆగస్టు 1, ప్రభాతవార్తః స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్ కోరారు. నగరంలోని జిల్లా పోలీసుకార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను ఎస్పీతో పాటుగా ఏఎస్పీలు సుప్రజ, శ్రీనివాసరావులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో విచారించిన తరువాతే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆస్తి వివాదాలు, కుటుంబ తగాదా లకు సంబంధించిన అర్జీలను ఎస్పీ పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ నరసింహారావు, సీఐలు శ్రీనివాస్, బెల్లం శ్రీనివాసరావు, ఐటీ కోర్ ఇన్‌ఛార్జి ఎస్సై వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రొస్టేట్ గ్రంథి సమస్యలపై అప్రమత్తం'




గుంటూరు కల్చరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త : ప్రొస్టేటు గ్రంధి పురుషుల్లో ఉంటుందని అది మూత్రకోశం దిగువన ఉంటుందని వృద్ధాప్యం వచ్చిన తర్వాత ఎక్కువమందిలో ప్రొస్టేటు గ్రంధి పెద్దదికావడం,మూత్రసంబంధిత సమస్యలు పెరగటం జరుగుతాయని,అప్రమత్తంగా ఉండాలని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో ప్రముఖ యురాలజిస్టు డాక్టర్ పెనుమత్స ప్రీతమ్ అన్నారు.సంస్థ కార్యాలయంలో జరిగిన ఆరోగ్యసభకు ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు అధ్యక్షత వహించారు.డాక్టర్ ప్రీతమ్, సుబ్బారెడ్డి,ఆర్ రామచంద్రరావు,సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యయోధుల విగ్రహాలను ముస్తాబు చేయండి

గుంటూరు కల్చరల్, ఆగష్టు 1, ప్రభాతవార్త : నగరంలో వివిధ ప్రాంతాల్లో పెద్దసంఖ్యలో స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలున్నాయని వాటిలో చాలావరకు రంగు వెలిసిపోయి అపరిశుభ్ర వాతావరణంలో ఉన్నాయని వాటన్నంటిని అజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఆగష్టు మొదటివారంలో శుభ్రంగా ఉంచే ఏర్పాటు చేయాలని అవగాహన సంస్థ సభ్యులు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. .స్థానికులు కూడా తమ ప్రాంతాల్లో ఉన్న విగ్రహాలకు రంగులు వేయించుకోవాలని ఎక్కడా లేనివిధంగా రవీంద్రనాధ్ ఠాగూర్,లాల్ బహదూర్ శాస్త్రి,అల్లూరి సీతారామరాజు లాంటి గొప్పవారి విగ్రహాలు కూడా గుంటూరులో ఉన్నాయని విద్యాసంస్థలు తమ విద్యార్థులను ఆ విగ్రహాల వద్దకు తీసుకెళ్ళి చూపించి వారి చరిత్రను పిల్లలకు తెలియజేయాలని అవగాహన సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## వాలంటీర్ల ప్రమేయం లేకుండా బిఎల్ఓ లే చూసుకోవాలి



ప్రత్తిపాడు, ఆగస్టు 1, ప్రభాతవార్త : ఓటరు కార్డుకు ఆధార్‌కు లింకు చేసే ప్రక్రియపై ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.ఎల్.సంజీవకుమారి అధ్యక్షతన సోమవారం 47బిఎల్ఓ ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఓటును నమోదుచేసుకోవాలనుకునే 18ఏండ్ల వయస్సు వారు ఫామ్ 6ని వినియోగించారన్నారు.ఓటును తొలగించేందుకు ఫామ్7,కొద్దిపాటి పొరపాటులను సరిచేసుకునేందుకు ఫామ్ 8,ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశం వారికి ఫామ్ 8ఎ ని వినియోగించి ప్రజాప్రాతినిద్య చట్టం ద్వారా ఎలక్షన్స్ జరిగాయన్నారు.ప్రస్తుతం ఫామ్ 8ఎ రద్దుచేసి 4రకాల ఫామ్‌లను కుదించి ఫామ్ 8లోనే మొత్తం పొందుపరిచారని వివరించారు.సోమవారం నుంచి కొత్తఫామ్ 6బి అమల్లైందన్నారు.ఈఫామ్ 6బి ప్రక్రియ 31మార్చి 2023నాటికి పూర్తికావాలన్నారు.ఈ ప్రక్రియలో వాలంటీర్ల ప్రమేయం లేకుండా బిఎల్ఓ లే చూసుకోవాలని లేని యెడల శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సిబ్బంది ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ చందు మాణిక్యాలరావ్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జెసి రాజకుమారి. చిత్రంలో డిఆర్వో కె.చంద్రశేఖరరావు

# ఓటర్ల జాబితా సవరణలపై జెసి సమావేశం




ఓటర్ల జాబితాల సవరణ, ఆధార్ అనుసంధానంపై ప్రచురించిన పోస్టర్లను విడుదల చేస్తున్న జెసి రాజకుమారి, అధికారులు, రాజకీయపార్టీ ప్రతినిధులు

గుంటూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త ప్రతినిధి: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వచ్ఛంద ప్రాతిపదికన ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధాన కార్యక్రమం ఆగస్టు 1 నుంచి ప్రారంభించినట్టు జిల్లా జెసి జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ, నూతన మార్గదర్శకాలు అనుసరించి ఓటరు కార్డుకు ఆధార్ డేటా అనుసంధాన ప్రక్రియ కోసం ఓటర్లున 2023 మార్చి 31 నాటికి తమ ఆధార్ నంబర్ తెలియజేయాల్సి ఉంటుందన్నారు.. అయితే ఇది పూర్తిగా స్వచ్ఛందమని, ఆధార్ నంబర్ సమర్పించని వారిపేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించటం ఉండదని స్పష్టం చేశారు.. ఇప్పటికే ఓటర్లుగా నమోదై ఉన్నవారి ఆధార్ నెంబర్ కోసం నూతనంగా ఫారమ్ 6బి ప్రవేశపెట్టామన్నారు.. ఇసిఐ, ఇరోనెట్, గరుడ, ఎన్వీఎస్పీ, విహెచ్ఎ తదితర వెబ్‌సైట్‌లలో నూతన దరఖాస్తులు అందుబాటులోఉన్నాయని తెలిపారు. 6బి దరఖాస్తును ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఎన్నికల సంఘంకు సమర్పించవచ్చన్నారు.. బూత్‌లెవల్ అధికారి ఓటరు జాబితాతో ఓటర్ల నుంచి ఆధార్ నెంబర్ సేకరించటానికి ఇంటింటిని సందర్శించటంతోపాటు ప్రత్యేక శిబిరాలు కూడ నిర్వహిస్తారన్నారు. ఆధార్ సంఖ్యను అందించటం పూర్తిగా స్వచ్ఛందమని, ఓటర్లు ఆధార్ నెంబర్‌ను అందించలేకపోతే ఫారం 6బిలోపేర్కొన్న 11 ప్రత్యామ్నాయ పత్రాల్లో ఏదైనా ఒక పత్రాన్ని సమర్పించాలన్నారు.. ఆధార్ సంఖ్య సేకరణ, నిర్వహణ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకుంటారని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇది జనబాహుళ్యంలోకి వెళ్లకుండా సేకరించిన హార్డ్ కాపీలు ఇఆర్ఓల ద్వారా డబుల్ లాక్‌తో సురక్షితంగా ఉంచుతారన్నారు.. ఆధార్ అనుసంధాన కార్యక్రమం ఆగస్టు 31 వరకు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని ,సెప్టెంబర్ 4 మరియు అదే నెలలో రెండో ఆదివారం ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామన్నారు. అదే విధంగా నూతన మార్గనిర్దేశకాల ప్రకారం ఇకనుండి నూతన ఓటర్ల నమోదు జనవరి 1 తేదీతోపాటు ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీల్లో మొత్తం నాలుగు విడతల్లో అవకాశం కల్పించబడిందని తెలిపారు. ఓటు హక్కు నమోదు కోసం 17 సంవత్సరాల 6 నెలలు దాటిన వారు దరఖాస్తుల చేసుకోవచ్చని, వారికి 18 సంవత్స రాలు నిండినతర్వాత ఆటోమేటిక్‌గా ఓటరు జాబితాలో నమోదు చేయబడుతుందన్నారు. కేంద్ర ఎన్నికల కమీషన్ ఓటరునమోదు, సవరణ పత్రాలకు సంబంధించి పలు కీలక మార్పులు చేసిందన్నారు. ఓటరు నమోదుక ఫారం 6, జాబితాలో పేరు తొలగింపునకు ఫారం 7, వివరాలు సరిదిద్దటానికి ఫారం 8 ఉపయోగించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2023 కు సంబంధించి ఆగస్టు 4 నుంచి అక్టోబర్ 24 వరకు పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ , ఓటరలన జాబితాల సవరణ... అక్టోబర్ 25 నుంచి నవంబర్ 7 వరకు ఓటరు జాబితాకు సంబంధించి 1 నుంచి 8 ఫార్మాట్లు సిద్ధం చేయటం, అక్టోబర్ 1వతేదీ నాటికి అర్హత కలిగిన ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాను సిద్ధం చేయటం జరుగుతుందన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను నవంబర్ 9న ప్రచురించి, డిసెంబర్ 8 తేదీ వరకు క్లైమ్స్, అభ్యంతరాలు స్వీకరించటం జరుగుతుందన్నారు. క్లైమ్స్, అభ్యంతరాలు స్వీకరించటానికి రెండు శనివారాలు మరియు ఆదివారాలు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబర్ 26వ తేదీ నాటికి క్లైమ్స్, అభ్యంతరాలు పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. 2023 జనవరి 3నాటికి ఎన్నికల కమిషన్ ఫైనల్‌పబ్లికేషన్‌కు అనుమతులు మంజూరు చేసి సప్లమెంట్స్ డేటా బేస్ అప్‌డేటింగ్ చేస్తారన్నారు. తుది ఎలక్ట్రోల్ జాబితా 2023 జనవరి 5న ప్రచురిస్తారని తెలిపారు.. పోలింగ్ స్టేషన్లలో1500 ఓటర్లు దాటితే రేషనలైజేషన్ చేస్తారన్నారు. ఎన్నికల కమిషన్‌అమలుచేస్తున్న నూతన మార్గదర్శకాలను ప్రజలకు అవగాహన కల్పించటంలో రాజకీయ పార్టీలు భాగస్వాములై సహకారం అందించాలని జెసి కోరారు. ఈసందర్భంగా ఓటర్ల జాబితాల సవరణ, ఆధార్ అనుసంధానంపై ప్రచురించిన పోస్టర్లను జెసి, డిఆర్వో రాజకీయ పార్టీలప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.. బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరతనగండ్ల వాసు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఎం) సెక్రటరీ కృష్ణకాంత్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి.బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ ఆఫీస్ సెక్రటరీ కంచెర్ల శివరామయ్య, జనసేన పార్టీ ప్రతినిధి గాదె వెంకటేశ్వరరావు, గ్రేట్ ఇండియా పార్టీప్రతినిధి కె.రవీంద్ర, నవతరం పార్టీ ప్రతినిధి ఆర్.సుబ్రహ్మణ్యం, జనసహాయక శక్తి పార్టీ ప్రతినిధి షేక్ ఉమర్‌బాషా, నేషనల్ నవక్రాంతి పార్టీ ప్రతినిధి కె.శ్రీనివాసరావు, నవరంగ్ కాంగ్రెస్ పార్టీప్రతినిది షేక్ జలీల్ పాల్గొన్నారు.

> నూతన మార్గదర్శకాలు అనుసరించి ఓటరు కార్డుకు ఆధార్ డేటా అనుసంధాన ప్రక్రియ కోసం ఓటర్లున **2023 మార్చి 31 నాటికి** తమ ఆధార్ నంబర్ తెలియజేయాల్సి ఉంటుంది. . అయితే ఇది పూర్తిగా స్వచ్ఛందం, ఆధార్ నంబర్ సమర్పించని వారిపేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించటం జరగదు

> భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వచ్ఛంద ప్రాతిపదికన ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధాన కార్యక్రమం ఆగస్టు 1 నుంచి ప్రారంభించాం.

## జిజిహెచ్‌లో మంకీఫాక్స్ కలకలం



గుంటూరు మెడికల్, ఆగస్టు 1, ప్రభాతవార్త : గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రిలో మంకీ ఫాక్స్ కలకలం రేపింది.మంకీఫాక్స్ లక్షణాలతో గతనెల 29వ తేదిన 8ఏండ్ల బాలుడు జిజిహెచ్‌లో చేరాడు.ఆ బాలుడికి శరీరంపై గడ్డలు రావడంతో బాలుడి తల్లిదండ్రులు ఆందోళన చెంది జిజిహెచ్‌కు తరలించారు.తొలుత వైద్యులు మంకీఫాక్స్ లక్షణాలుగా భావించి బాలుని నుంచి రక్తనమూనాలను సేకరించి పూణేలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపించారు.మంకీఫాక్స్ వైరస్ రిపోర్టు నెగిటివ్‌గా వచ్చిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తెలిపారు.ప్రస్తుతం బాలుని ఆరోగ్యపరిస్థితి సాధారణంగా ఉందని ఆమె వివరించారు.

## తెలుగుభాషకు వన్నెతెచ్చిన మోదుగుల రవికృష్ణ



గుంటూరు కల్చరల్, ఆగష్టు 1, ప్రభాతవార్త : తెలుగు భాష సంస్కృతి,సాహిత్యం చరిత్రలపై లోతైన పరిశోధనల ద్వారా మోదుగుల రవికృష్ణ రాసిన పుస్తకాలు పలువురి ప్రముఖుల ప్రశంసలు అందుకోవడం ప్రశంసనీయమని ఆర్‌విఆర్ విద్యా కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ గుడివాడ ప్రభావతి పేర్కొన్నారు.సోమవారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై గొల్లపల్లి సుబ్బారావు సేవా సంస్థ ఆధ్వర్యంలో మోదుగుల రవికృష్ణ గ్రంథ ద్వయ ఆవిష్కరణ సభ నిర్వహించారు. రెడ్డి విద్యా కళాశాల ప్రిన్సిపల్ సెట్లం చంద్రమోహన్ అధ్యక్షత వహించగా,విద్యావేత్తలు డాక్టర్ పెరుగుపల్లి బలరామ్, బి.ధర్మారెడ్డి,పుస్తకాలపై సమీక్ష నిర్వహించారు.

## పుష్పరాజ్‌కు ఘననివాళి



పెదకాకాని, ఆగస్టు 1,ప్రభాతవార్త: పెదకాకాని సెంటర్‌లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అధ్యక్షతన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది,మాజీ మంత్రి జె.ఆర్.పుష్పరాజ్‌కు ఘనంగా నివాళులర్పించారు. పెదకాకాని ,వెనిగండ్ల గ్రామాలకు మంచి నీటిని అందించిన ఘనత అపర భగీరధుడు జె.ఆర్.పుష్పరాజ్ అని అన్నారు. పెదకాకాని గ్రామ ఉపసర్పంచ్ వాలివేటి మురళీకృష్ణ, శివాలయం మాజీ ఛైర్మన్ దర్శిభాస్కర్‌రావు,తెలుగు యువత అధ్యక్షుడు మేడ కృష్ణ,ఎస్.సి.సెల్ నాయకులు అత్మకూరి వెంకటేశ్వర్లు,చిరుమమిళ్ల విజయబాబు,పార్టీ రైతు నాయకులు మర్రి రెడ్డి రామిరెడ్డి,ఉల్లం శ్రీను,బిసి సెల్ జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీనువాసు తదిదరులు పాల్గొన్నారు,

## ఘనంగా గల్లా అరుణకుమారి జన్మదిన వేడుక



గుంటూరు అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ మాతృమూర్తి గల్లా అరుణకుమారి జన్మదిన వేడుకలు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో ఎంపి గల్లా జయదేవ్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్‌ను కోవెలమూడి రవీంద్ర (నానీ) కట్‌చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు.గల్లా అరుణకుమారి ఇలాంటి వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోవెలమూడి రవీంద్ర (నాని) ఆకాంక్షించారు.కార్యక్రమంలో తెదేపా నేతలు రావిపాటి సాయి,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## గార్డెన్స్ వెంకన్న ఆలయంలో పుష్పయాగం



గుంటూరు కల్చరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో సూరెడ్డి రాంప్రసాద్,పద్మజ దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారి తిరునక్షత్రం సందర్భంగా సోమవారం పుష్పయాగాన్ని వైభవంగా నిర్వహించారు అమ్మవారి మూల విరాట్‌కు విశేషాభిషేకాలు,అర్చనలు,అలంకరణ జరిగాయి. సాయంత్రం వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ్య పర్యవేక్షించారు.

## తల్లిపాలే బిడ్డకు దివ్య ఔషధం




ప్రత్తిపాడు, ఆగస్టు 1, ప్రభాతవార్త : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం గొట్టిపాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు పిల్లల తల్లులకు తల్లిపాల ఆవశ్యకతపై వైద్యాధికారిణి వై రత్నశ్రీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బిడ్డపుట్టిన 30ని..లోపే ప్రతితల్లి బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారానే బిడ్డకు దివ్యఔషదంలా పనిచేస్తుం దన్నారు. 6నెలలపాటు పోతపాలు కాకుండా తల్లిపాలు మాత్రమే అందించాలని ఏడవనెల నుండి అనుబంధ ఆహారంతోపాటుగా 2సంవత్సరాల వరకు పాలను కొనసాగించాలని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రత్తిపాటి మరియరాణి,పిహెచ్ఎన్ డి.నిర్మలాదేవి,సూపర్‌వైజర్ ఎన్.విజయకుమారి, ఎఎన్ఎం కళావతి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఓటిపి చెప్పగానే ఖాతా నుంచి రూ.54వేలు నగదు మాయం

ప్రత్తిపాడు, ఆగస్టు 1, ప్రభాతవార్త : మండల పరిధిలోని చినకొం డ్రుపాడు గ్రామానికి చెందిన చావలి గంగాధర్ వాలంటీర్‌గా పనిచేస్తున్నాడు.గత 8ఏళ్ల నుండి ఎస్‌బిఐ బ్యాంకు క్రెడిట్ కార్డు వాడుతున్న ఇతనికి ఓ నాలుగురోజుల నుండి అతనికి తెలియని నంబర్ల నుండి ఫోన్‌లు వస్తున్నాయి. జూలై 31వ తేది సాయంత్రం 7.30గంటలకు 80169 36586నంబర్ నుండి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి ఎస్‌బిఐ కార్డు పబ్లిక్ సర్వీస్ నుండి మాట్లాడుతున్నట్లుగా చెప్పి ప్రస్తుతం అతని క్రెడిట్‌కార్డు లిమిట్‌లో ఉన్న రూ.60వేలను లక్ష రూపాయల వరకు పెంచుతామని ఫోన్‌కి వచ్చిన ఓటిపిని చెప్పమనడంతో అతను ఓటిపి చెప్పడంతో వెనువెంటనే ఖాతా నుంచి రూ.54వేలు మాయమయ్యాయి.అప్పటినుంచి పై తెలిపిన ఫోన్ నంబర్ స్విచాఫ్ అయ్యిందని సోమవారం స్థానిక ప్రత్తిపాడు పోలీస్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు.సదరు ఫిర్యాది ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్ ప్రతాప్‌కుమార్ తెలిపారు.

## 'గ్రంథద్వయ' ఆవిష్కరణ



గుంటూరు కల్చరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై సోమవారం గుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ ఆధ్వర్యంలో సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ రచించిన కొన్ని సమయాలు-కొందరు పెద్దలు,చరిత్రదారులలో గ్రంధావిష్కరణ సభ జరిగింది.సభకు రెడ్డి బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ శెట్లెం చంద్రమోహన్ అధ్యక్షల వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్‌విఆర్ బిఎడ్ కళాశాల,ప్రధానాచార్యులు డాక్టర్ గుడివాడ ప్రభావతి గ్రంధాన్ని ఆవిష్కరించారు.సాహితీవేత్తలు డి.ధర్మారెడ్డి,పెరుగుపల్లి బలరామ్‌లు పుస్తక సమీక్షలు నిర్వహించారు.సభలో బచ్చలి మురళీకృష్ణ,వేలమూరి శ్రీరామ్,కోమాకుల శివాజీ తదితరులు పాల్గొని రచయిత మోదుగుల రవికృష్ణను ఘనంగా సత్కరించారు.

## జగనన్న తోడు పథకం చిరువాపారులకు గొప్ప వరం వంటిది

**కర్లపాలెం, ఆగస్టు1, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న తోడు పథకం చిరువ్యాపారులకు గొప్పవరం వంటిదని ఎంపిడివో అమ ృతలూరు ఏలిషాబాబు అన్నారు. స్ధానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నతోడు పదకం లో జిల్లాలోనే కర్లపాలెం మండలాన్ని ముందజలోఉంచిన బ్యాంకర్లను సోమవారం ఆయన ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ జగనన్న పదకం రూ.10000 వడ్డిలేని రుణం చిరు వ్యాపారులకు ఎంతో ఉపయోగ కరంగాఉంటుందన్నారు. బాపట్ల జిల్లాలోకర్లపాలెం మండలంలో బ్యాంకు నుంచి475 మంది స్త్రీ నిధి నుండి 384 మందికి రుణం ఇప్పించవలసి ఉండగా గడువుకుముందే బ్యాంకునుంచి 585 మందికి స్త్రీనిధి నుండి 384 మొత్తం 969మందికి రూ.96.9లక్షలు టార్గెట్ పూర్తి చేయటం జరగిందన్నారు. అంతేకాకుండా జిల్లాలో ప్రధమ స్ధానంలో ఉంచిన యూనియన్‌బ్యాంకు మేనేజర్ పెట్లూరి హనుమంతరావును పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో బ్యాంకు వారి తోడ్పాటు ఉన్నప్పుడేప్రభుత్వం అశించిన ఫలాలు లబ్ధిదారుల చెంతకు చేరే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాసరెడ్డి, సిసిలు ఎస్ పూర్ణచంద్రరావు, కె. శివకోటేశ్వరరావు, ఎమ్ లక్ష్మీసోమేశ్వరి, అకౌంటెంట్ లక్ష్మి, బ్యాంకు సిబ ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉంటే పెన్షన్ ఇస్తాం..

### --ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర, అగస్టు 1 ప్రభాతవార్త**

: కులంతో పనిలేదు..మతంతో పనిలేదు..వర్గంతో పనిలేదు..రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్పష్టం చేసారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఎంపిడిఓ శ్రీనివాసులు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్



పెన్షన్లు అందిస్తున్న అన్నాబత్తుని శివకుమార్, ఎంపిపి పద్మావతి

మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్నవారికి మరింత ఆసరా కల్పించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. ఎన్నికల్లో ఓట్లు వేసారా..లేదా..అని చూడలేదని..ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవాలన్నదే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. అర్హత గల ప్రతి ఇంటిలో సుమారు రూ.50 వేల నుండి రూ.లక్షా 20 వేల వరకు సంవత్సరానికి అందించామని ఆ ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. పేదలకు ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత సంక్షేమం పొందిన అందరిపై ఉందన్నారు. సంక్షేమాన్ని పొందిన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశీర్వదించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స ంక్షేమ పథకాలను ఎటువంటి అవినీతి లేకుండా పేదవాడి ఖతాలో జమ చేయటం జరిగిందన్నారు. మండలంలో ప్రస్తుతం 9 వేల 425 మందికి పెన్షన్లు ఇస్తున్నామని..నూతనంగా 478 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు అయినట్లు చెప్పారు. పేదలను మరింత ఆదుకోవాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం చేయూత, అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా..జగనన్న విద్యాదీవెన,,జగనన్న వసతి దీవెన వంటి పథకాలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఎంపిపి పద్మావతితో కలసి శివకుమార్ నూతనంగా మంజూరైన పెన్షన్‌లను పంపిణీ చేసారు. కార్యక్రమంలో తహశీల్ధార్ నాంచారయ్య, మండల ఉపాధ్యక్షులు అద్దంకి బోసుబాబు, బొల్లిముంత పోతురాజు, మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు పిల్లి రాధిక, అంబటి సంధ్యాదేవి, బొల్లు కరుణశ్రీ, బొంతు వేణుగోపాలరెడ్డి, సిద్దెల బోసుబాబు, ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి, తూములూరు ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కొల్లిపర, అగస్టు 1 ప్రభాతవార్త:** ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని విజిలెన్స్ ఏవో జె.వాసంతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని, కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ



చేసారు. హాస్పిటల్‌లో మందులను, రికార్డులు..స్టోర్ రూమ్‌లో మందులను..వైద్యులు, సిబ్బందికి సంభందించిన రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ మరింత మెరుగైన సేవలు పేద ప్రజలకు అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు తనిఖీ చేయటం జరిగిందన్నారు. హాస్పిటల్‌లో కావలసిన మౌళికవసతులు గురించి..సిబ్బంది యొక్క పరిస్ధితి గురించి ఉన్నతాధికారులు తెలియజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్ఐ తాడిపర్తి లక్ష్మారెడ్డి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనంతా అద్వాన్నం..

**కొల్లిపర, అగస్టు 1 ప్రభాతవార్త:** వైసీపీ పాలన అంతా అద్వానంగా ఉందని..ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తగిన సమయంలో బద్ధి చెబుతారని మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి ద్వజమెత్తారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు సోమవారం టీడీపీ కార్యాలయం నుండి తహశీల్ధార్ కార్యాలయం వరకు నాయకులు..కార్యకర్తలతో ర్యాలీ



తహశీల్ధార్ నాంచారయ్యకు టీడీపీ నాయకులు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

నిర్వహించారు. ఈ సందర్భంగా చిన కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హత కలిగిన వారి రేషన్‌కార్డు తొలగింపుతో పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. రేషన్ పంపిణీలో నాణ్యత లేని వస్తువుల పంపిణీ చేస్తూ మోసానికి పాల్పడుతూ పేదల పొట్టకొడుతున్నారన్నారని మండిపడ్డారు. రేషన్ షాపులో ఇచ్చే కందిపప్పు..పంచదార ధరల పెంచారని..రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపించారు. ఉచిత బియ్యం అందరికీ పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం తహశీల్ధార్ నాంచారయ్యకు టీడీపీ నాయకులు వినతి పత్రం అందజేసారు. కార్యక్రమంలో కొల్లి కోటిరెడ్డి, కోటా మార్కండేయులు, కంచర్ల అమృతరాజు, మర్రెడ్డి సుధాకర్‌రెడ్డి, ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, భీమవరపు వేణుగోపాలరెడ్డి, ఆరిమండ శివనాగ మల్లీశ్వరరెడ్డి, ఆరే శేఖర్, షేక్ రఫీ, పాలడుగు జోగేంద్ర, చిమటా హర్షవర్ధన్, ఉయ్యూరు వెంకటరెడ్డి, బొంతు చంద్రిక, జంగా శ్రీనివాసరెడ్డి, చిమటా హర్షవర్ధన్, పటాన్ పిరోజ ్, కంచర్ల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్నంగిలో మువ్వన్నెల జెండాపై ప్రజలకు అవగాహన

**కొల్లిపర, అగస్టు 1 ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆజాదీక అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు..ఉపాధ్యాయులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని గ్రామ పురవీధుల్లో కొనసాగిస్తూ ఇంటింటికీ మువ్వన్నెల జెండాపై ప్రజలకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, ఉపాధ్యాయులు పొత్తూరు సాంబశివరాజు, బన్నారావూరు రమేష్‌బాబు, చంద్రశేఖర్, రవికుమార్, కోటేశ్వరరావు, రాంబాబు, రాజేశ్వరి, లలిత కుమారి పాల్గొన్నారు.





# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## స్పందన ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి

**బాపట్ల, ఆగస్టు1, ప్రభాతవార్త:** స్పందన ఆజ్జిలను వెంకటే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్ధానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని



స్పందన కార్యక్రమంలో ప్రజల సమస్యలకు సంబందించి అర్జిలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలపై వచ్చినార్జిలను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన ఆర్జిలు తిరిగి మరళా రాకుండా పరిష్కరించాలన్నారు. అధికారులు క్షేత్రస్ధాయిలో పర్యటించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెగ్గర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవిన్యూ అధికారి పి.రోజా, సిపిఓ భరత్‌కుమార్, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సత్యసాయి, ద్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శంకర్‌నాయక్, డి.ఎం.హెచ్‌వో యాస్మిన్, ఆర్‌టిఓ చంద్రశేఖర్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పిడి.ప్రసాద్, జిల్లా పంచాయితి అదికారి రమేష్, డిఎస్‌ఓ విలీమ్స్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి స్పందన దోహదం

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి స్పందన కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజల సమస్యలు తెలుసుకొనేందుకు ప్రభుత్వం స్పందన కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమస్యలు సత్వరమే పరిష్కరించుకోవచ్చన్నారు. స్పందన కార్యక్రమం రోజున అన్ని శాఖల అధికారులు ఇక్కడే ఉంటారన్నారు. తద్వారా సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కరించుకోవచ్చన్నారు. స్పందనలో అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే కిలారి కొన్ని అర్జీలను అప్పటికప్పుడే పరిష్కరించి అర్జీదారుల మెప్పు పొందారు. వివిధ భూ సమస్యలకు సంబంధించి ఆరు అర్జీలు అందినట్లు తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ పూషడపు శివసుబ్రహ్మణ్యం, మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్, గృహనిర్మాణశాఖ డిఇ డియన్‌వి కోటేశ్వరరావు, ఎఈ రాజశేఖరరెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బిఎం శేషమాంబ, ఉద్యానశాఖాధికారి ఉష, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## సేవలో వాసవిక్లబ్‌ల పాత్ర ఎనలేనిది

**పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** పేద ప్రజలకు, అవసరార్థులకు సేవలు అందించడంలో వాసవిక్లబ్‌ల పాత్ర ఎనలేనిదని వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు సుదర్శన్ అన్నారు. ఇంటర్నేషనల్ అధ్యక్షుల అధికార పర్యటన సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. వాసవిక్లబ్‌ల బలోపేతానికి సభ్యత్వాన్ని మరింత పెంచాలని ఆదేశించారు. అధికార పర్యటన సందర్భంగా నాగేంద్రస్వామి పుట్ట వద్ద



భక్తుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సుదర్శన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రభుత్వ హాస్పిటల్ వద్ద రోగులకు ఉపయోగపడే విధంగా 15 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. పొన్నూరులో వివిధ ప్రాంతాలలో 72బెంచీలను ఏర్పాటు చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు చెప్పారు. పలువురు పేదలకు బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఆర్థోపెడిక్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపినీ చేశారు. 342మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన పిర్యాదులను నిర్ధిష్ట గడువులోపు పరిష్కరించాలి

**బాపట్లరూరల్, ఆగస్టు01, ప్రభాతవార్త:** స్పందన పిర్యాదులను నిర్ధిష్ట గడువులోపు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో మొత్తం 51 పిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ నిర్థిత గడువు లోపు పరిష్కరించని పక్షంలో శాఖా పరమైన చర్యలు తప్పవని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేధిక స్పందన కార్యక్రమం అని అన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను స్వయంగా



స్పందన కార్య క్రమంలో బాధితులు సమస్యలను వింటున్న ఎస్పీ వకుల్ జిందాల్

ఆయన అడిగి తెసుకుని వారు ఇచ్చిన రిపోర్టులను క్షుణ ంగా చదవి వెంటనే స ంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి స్పందన ద్వారా వచ్చిన పిర్యాదులను చట్ట పరిదిలో త్వరిత గతిన విచారించి నిర్ధిష్ట గడువులోపు పరిష్కరించాలని బాధితులకు న్యాయం చేయాలని అదికారులను అదేశించారు. బాపట్ల జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం జరుగుతుందని బాపట్ల ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలు జిల్లాకార్యాలయాని వచ్చి స్వేచ్ఛగా తమ సమస్యలు విన్నవించుకోచ్చునని, వాటిని సంబంధి పోలీసు అధికారుల పై శాఖాచర్యలు తీసుకుంటామన్నారు. స ్పందన కార్యక్రమంలో కుటుంబకలహాలు, ఆర్ధిక లావాదేవిలు, భూవివాధాలు, ఇతర సమస్యల గురించి 51 మంది పిర్యాదు దారులు తమ సమస్యలు విన్నవించుకున్నారన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో బాపట్ల జిల్లా అదనపు ఎస్పీ పి.మహేష్, స్పందన సెల్ ఇన్స్‌పెక్టర్ వి.మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** ఐకమత్యంతో ఏకతాటిపై వున్న మాల-మాదిగల మధ్య నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణ పేరుతో చిచ్చుపెట్టారని, మళ్ళీ అదే నినాదాన్ని కేంద్ర ప్రభుత్వం తెరపైకి తెస్తుందని, దేశంలో 70శాతం ఉన్న ఎస్సీలందరూ ఏకతాటిపైకి వచ్చి అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య పిలుపునిచ్చారు. నిడుబ్రోలు రేపల్లె బస్టాండ్ సెంటర్‌లో మాలమహాసభ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి జరిగిన 25సంవత్సరాల వర్గీకరణ వ్యతిరేక మహోద్యమసభ జరిగింది. సభలో చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు బిజెపి పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు దుష్టాలోచన చేస్తుందని దీన్ని అడ్డుకోవాల్సి ఉందన్నారు. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ చేసే విధంగా బిల్లు పెట్టేందుకు చూస్తున్నట్లు తమకున్న సమాచారమన్నారు. దీన్ని అడ్డుకొనేందుకు త్వరలో ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టబోతున్నామని, ఎస్సీలంతా ఆ కార్యక్రమంలో పాల్గొని మన సత్తా చాటాలన్నారు. 70శాతం ఉన్న ఎస్సీలాంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యాధికారం మనదే అవుతుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక్కరే జాతికోసం పోరాడారని, మనమంతా కలిసి పోరాడలేమా అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే మనమంతా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఆపాలనే చైతన్యం ఎస్సీలలో తీసుకురావాల్సి ఉందన్నారు. ఎస్సీలంతా ఐకమత్యంతో లేకపోవడం వల్లే ఈనాటికీ రాజ్యాధికారాన్ని సాధించలేకపోయామన్నారు. మనలో కొంత మంది వారి స్వార్థం కోసం ఏ పార్టీ అధికారంలో ఉండే ఆ పార్టీకి కొమ్ముకాస్తూ పదవులు అలంకరిస్తున్నారని, పార్టీలు మారే ఎస్సీ సామాజిక వర్గంలోని రాజకీయనాయకులకు చురకలంటించారు. ఇలాంటి నాయకుల వల్లే ఉద ్యమం నీరుకారుతుందన్నారు. ఇప్పటికైనా ఎస్సీలంతా ఐక్యత, రక్షణ రాజ్యాధికారం దిశగా అడుగులు వేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సభలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్‌కుమార్ తదితరులు ప్రసంగించారు. సభలో మాలల్లారా - ఏకంకండి, వర్గీకరణ - కబర్దార్ కబర్దార్, హాలో మాల - ఛలో ఢిల్లీ, జై భీం - జై జై భీం అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తొలుత ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమంలో అశువులు బాసిన పివి రావు, పాలడుగు సునీల్, అంజయ్య మాస్టారు, దిలావర్ సురేష్, శివకుమార్, ఎద్దు శాంతిబాబు, గుంటూరు శ్రీనివాసరావు, చింతల మౌర్య, పల్లెం శ్యాం, చేబ్రోలు బుల్లిబాబు, పాలంగి శేషయ్య, నేలపాటి చినబాబు, కలేకూరి ప్రసాద్, మద్దెల శాంతయ్య, మద్దూరి నగేష్‌బాబు తదితరులకు రెండు నిముషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించారు.



ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమంలో మరణించినవారికి నివాళులర్పించి జోహార్లు అర్పిస్తున్న నాయకులు

## పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికి సంక్షేమ పథకాలు

**కర్లపాలెం, ఆగస్టు1, ప్రభాతవార్త:**

కుల, మత, రాజకీయ పార్టీలతో సంభంధం ఏకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పదకాలను అంధిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని మండల పార్టీ అధ్యక్షులు డి.శీతారామిరెడ్డి అన్నారు. మండలంలోని పంచాయతీ కార్యలయం వద్ద నూతనంగా లబ్ధిదారులకు మంజూరైన ఫించన్‌లను సోమవారం ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్లపాలెం పంచాయతికి దాదాపుగా వంద నూతన ఫెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. జడ్పీటీసి పిట్ల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అర్హతే ప్రమాణికంగా లబ్ధిదారులకు




ప్రభుత్వం సంక్షేమ పదకాలు అందించటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పాలనను ప్రజలకు చేరువ చేయాలనే ధ్యేయంతో సచివాలయ వ్యవస్ధలను ఏర్పాటు చేసి పదకాలను నేరుగా లబ్ధిదారుల గృహాల వద్దకే అందిస్తున్న ఘనత వైసిపికే దకుతుందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోనా రగుపతి ప్రత్యేక శ్రద్ధతో కర్లపాలెంలో ఎక్కువ మందికి ఫించన్లు మంజూరయ్యాయన్నారు. నర్రావారిపాలెంలో మండల యూత్ అధ్యఓఉ8డు ఏడుకోండలు, పెద్దగొల్లపాలెంలో సర్పంచ్ నానీ, తుమ్మలపల్లి సర్పంచ్ ఏడుకొండలు ఫించన్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఏంపిటిసిలు ఆసిఫ్ ఆలి, హైమావతి, కొ ఆప్షన్ సభ్యులు అమీర్‌బేగ్, కర్లపాలెం సర్పంచ్ నక్కా లలితకుమారి, జయభరత్‌రెడ్డి, ఎంపిడివో ఎలిషాబాబు, ఏపిఎం శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ పటాన్‌బెనర్జీ, కాగిత కరుణకుమారి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాలన ప్రజలకు చేరువచేయడమే ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**వడ్డిముక్కల(పొన్నూరు), ఆగస్టు 1,ప్రభాతవార్త:** పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామంలో సోమవారం నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ జరిగింది. 436మందికి నూతన పెన్షన్లను అందజేశారు. ప్రజలు వివిధ పనులతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి న పనిలేకుండా గ్రామంలోనే సమస్యలు పరిష్కరించుకొనేందుకే సచివాలయాలను ఏర్పాటు చేశారన్నారు. సచివాలయాల ద్వారా



రైతులకు యూరియా బస్తాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

ప్రజలంతా వారి వారి సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లు అందజేసేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆర్బీకేల ద్వారా రైతులు అన్ని సేవలను పొందవచ్చన్నారు. ఎమ్మెల్యే కిలారి వడ్డిముక్కల వస్తున్న నేపథ్యంలో వడ్రాణం రవి సుధాకర్ నేతృత్వంలో కిలారి వెంకట రోశయ్యకు ఘనంగా స్వాగతం పలికారు. వడ్డిముక్కల గ్రామంలో అనేక కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రవి సుధాకర్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున గ్రామంలో పెన్షన్‌లు మంజూరు చేయడం పట్ల, రైతులకు రాయితీపై యూరియాను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవనం పద్మలీల, ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, వైకాపా జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, ఎఓ దేగల వెంకట్రామయ్య, ఇన్‌చార్జి ఎంపిడిఓ పూషడపు శివసుబ్రహ్మణ్యం, జాలాది యానాదిరావు, యూత్ నాయకులు ఆకుల రామమోహన్, భవనం వంశీరెడ్డి, గ్రామ అధ్యక్షుడు సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ కార్డు ఆధార్ అనుసంధానం తదితర అంశాలపై రాజకీయ పార్టీలతో సమావేశం



**చిలకలూరిపేట, ఆగస్ట్1, ప్రభాతవార్త:** పట్టణంలోని తహసిల్దార్ కారా ్యలయంలో వివిధ రాజకీయ పార్టీ నేతలతో తహసిల్దార్ జి సుజాత సమావేశం నిర్వహించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఓటు కార్డుకు ఆధార్ అనుసంధానం, ఓటరు దరఖాస్తుల విషయం గురించి, పోలీంగ్‌బూత్‌ల మార్పు, తదితర అంశాలపై పార్టీ నేతలతో చర్చించారు. అనంతరం ప్రతిపాదనలు ఏమైనా ఉన్నట్లయితే నిర్ణీత సమయంలోగా సమర్పించవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు సంబందించిన ప్రతినిధులు, నాదెండ్ల తహసిల్దార్, చిలకలూరిపేట డిప్యూటి తహసిల్దార్, సీనియర్ సహాయకులు (ఎన్నికలు) మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పల్నాడు జిల్లాలో 13,600 మందికి నూతన పెన్షన్లు

**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో నూతనంగా ఆగస్టు నుండి 13,600 మందికి నూతన పెన్షన్లను అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డిలు అన్నారు. స్థానిక టౌన్‌హాల్లో నూతన పెన్షన్ల పంపిణీ కార ్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. లబ్దిదారులను ఉద్దేశించి కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డిలు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కుల,మతాలకు అతీతంగా పెన్షన్లను అందిస్తు ందన్నారు. నరసరావు పేట పట్టణ పరిధిలో 654 మందికి కొత్తగా పెన్షన్లు అందజేయడం జరిగిందన్నారు. కొత్తగా పెళ్ళైన వారికి రైస్ కార్డులు, ఇళ్ళ పట్టాలను అందిస్తుందన్నారు. అమ్మఒడి పథకంలో వచ్చే నగదు పిల్లల అవసరాలకు వినియోగించాలన్నారు. అదే విధంగా 39 లక్షల మందికి అందే పెన్షన్లు గడిచిన మూడేళ్ళ కాలంలో 63 లక్షల మందికి చేరిందని ఎమ్మెల్యే గోపిరెడ్డి వివరించారు. నెలకు రూ.2 వేల నుండి రూ.2500లకు పెన్షన్‌ను పెంచడం జరిగిందన్నారు. జనవరి నుండి జూన్ వరకు, జూలై నుండి డిసెంబర్ వరకు సంవత్సరంలో రెం డు పర్యాయాలు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. తొలుత నూతన పెన్షన్‌దారులకు పెన్షన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



నూతన పెన్షన్లను అందిస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి

# ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సోమవారం పల్నాడు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 91 ఫిర్యాదులు జిల్లా వ్యాప్తంగా వచ్చినట్లు అధికారులు తెలియజేశారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత సబ్ డివిజన్ డిఎస్పీలకు ఎస్పీ ఆదేశాలిచ్చారు. సబ్ డివిజన్ల పరిధిలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించి పోలీసులు పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలన్నారు. ప్రజలు స్వేచ్ఛగా వచ్చి పోలీసులకు తమ సమస్యలను తెలియజేసే విధంగా స్నేహపూర్వకంగా నడుచుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలో ప్రతి గ్రామానికి ఒక కానిస్టేబుల్‌ను నియమించాలని, క్షేత్రస్థాయిలో గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాలను గుర్తించి తక్షణమే అధికారులకు సమాచారం అందించాలన్నారు. మోసాలు, బెదిరింపులు, దాడులకు పాల్పడే వారి పట్ల చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్పీ రవిశంకర్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిందుమాధవ్, డిఎస్పీలు రవిచంద్ర, విజయభాస్కరరెడ్డి, జయరాంప్రసాద్, సి.ఐ.భక్తవత్సలరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, అధికారులు

# ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవం

**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ఆజాదీ కా అమృత్ మహోత్సవం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పట్టణంలో సోమవారం ఘనంగా జరిగింది. కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ఆగస్టు 1 నుండి 15వతేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి రోజూ స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుంటూ వ్యాసరచన, క్రీడలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తామని కలెక్టర్ శివశంకర్ తెలియజేశారు.

ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా నరసరావుపేటను జిల్లాగా ప్రకటించిన సందర్భంగా ప్రభుత్వ పరంగా జరుగుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములుగా మారి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. తొలుత మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పల్నాడు రోడ్డు వరకు కొనసాగింది.

మహాత్మాగాంధీ విగ్రహానికి, అంబేద్కర్, గుర్రం జాషువా, బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మాజ్యోతిరావుపూలే, మథర్ థెరిస్సా విగ్రహాలకు కలెక్టర్, ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేసి శ్యామ్‌ప్రసాద్, కమిషనర్ డి.రవీంద్ర, డిఆర్ఓ, ఆర్డీవో, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు, విద్యార్థులు, ప్రజలు

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం

**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ప్రతి కుటుంబానికి సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సంక్షేమ పథకాన్ని అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. పట్టణంలోని చాకిరాలమిట్ట ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి గడపకు వెళ్తున్న సందర్భంలో లబ్దిదారులు తమకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల సంతోషాన్ని వెలుబుచ్చుతున్నట్లు తెలిపారు. పట్టణంలో, గ్రామాలలో నూతనంగా వందల సంఖ్యలో పెన్షన్లు మ ంజూరైనట్లు తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 39 లక్షల పెన్షన్లు ఇస్తే నేటి ప్రభుత్వం రూ.63 లక్షల పెన్షన్లు ఇస్తుందన్నారు. 24 లక్షలకు పైగా పెన్షన్లను అదనంగా గత మూడేళ్లలో మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో టిడిపి పెన్షన్లకు నెలకు రూ.400 కోట్లు ఇస్తే, ప్రస్తుత ప్రభుత్వం నెలకు రూ.1500 కోట్లను అందిస్తుందని తెలియజేశారు. గతంలో పెన్షన్ రావాలంటే జన్మభూమి కమిటీలు ఎంతో ఇబ్బంది పెట్టేవని తెలిపారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా నూతన పెన్షన్ల మంజూరుతో పాటు నేరుగా ఇంటికే 1వతేదీన పెన్షన్లను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

# రేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**చిలకలూరిపేట, ఆగస్ట్1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేషన్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని నియోజకవర్గ టిడిపి నాయకులు అన్నారు. సోమవారం ఈ మేరకు పార్టీ అఫిస్‌వద్ద నిరసన ప్రదర్శన చేసిన అనంతరం తహసిల్దార్ జి సుజాతకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పులపాలు చేశాడు అని ఆయన్ని వెంటనే గద్దె దించాలి అని డిమాండ్‌చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు, మరియు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపుమేరకు నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వందలాది రేషన్‌కార్డులు రద్దుఅయ్యాయని, రేషన్ షాపులలో ఇచ్చే వస్తువులలో నాణ్యతలేదని, కరోనా సమయంలో కేంద్రప్రభుత్వం ఇచ్చే ఉచిత బియ్యాన్ని 4నెలలుగా పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం ఆపివేసిందని, టిడిపి హయంలో కిలోబియ్యం రూ1, రూ40కి 1కిలో కందిపప్పు, రూ10కి అరకేజి పంచదార మరియు రూ12కి అయోడైజ్డ్ సాల్ట్ మరియు ఇతర వస్తువులు రాయితీ ధరకు అందించడం జరిగిందని తెలిపారు. సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగలకు రూ 500 కోట్ల వ్యయంతో పండుగ కానుకలను రాష్ట్రంలోని 1.47 కోట్ల రేషన్ కార్డుదారులకు అందించినట్లు తెలిపారు. కరోన సమయంలో కేంద్రం పియంజికెవై పథకం ద్వారా ఉచిత బియ్యంను ఈ సంవత్సరం సెప్టెంబరు వరకు పొడిగించిందని పేదలకు ఉచిత బియ్యాన్ని అప్పటివరకూ అందచేయాలని వారు కోరారు. ఇంటిముందుకే రేషన్‌బియ్యం పేరుతో ప్రారంబించిన యండియు వాహనాలు ఇంటింటికి వచ్చి బియ్య ం పంపిణి చేయడంలేదని అన్నారు. రేషన్ వ్యవస్థద్వారా ఇవ్వవలసిన వస్తువులను కుదించి బియ్యానికే పరిమితం చేయడం ఆహర భ ద్రతా చట్టాన్ని ఉల్లంఘించటమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర, జిల్లా, ముఖ్య నాయకులు, మరియు వివిధహోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, సెక్రటరీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తహసిల్దార్ జి సుజాతకు వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

# ఆయిల్ మిల్లుల్లో తనిఖీలు

**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆయిల్ మిల్లుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. స్థానిక బరంపేటలో ఉన్న ఆయిల్ మిల్లులో ఈ తనిఖీలు జరిగాయి. తనిఖీలను ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడారు. వినియోగదారులు తప్పనిసరిగా ప్యాకెట్ ఆయిల్‌ను మాత్రమే వాడాలన్నారు. జూల్ ఆయిల్‌ను వినియోగించవద్దన్నారు. 250 ఎంఎల్‌కు మాత్రమే ప్రభుత్వ అనుమతి ఉందన్నారు. ప్యాకెట్ ఆయిల్ వలన కల్తీకి అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. అదే విధంగా దానిపై తయారీ తేదీ, తయారీదారుడు, ఎక్స్‌పైర్ తేదీ వంటి వివరాలు ఉంటాయని తెలిపారు. వ్యాపారులు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని, ఆయిల్స్‌ను విక్రయించాలని ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలియజేశారు.



ఆయిల్ మిల్లుల్లో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

# ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్

**చిలకలూరిపేట, ఆగస్ట్1, ప్రభాతవార్త:** పట్టణంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్‌కా తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దా ర్ జి సుజాత మహాత్మాగా ంధి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్‌తో పాటు డిప్యూటి తహసిల్దార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మరియు సిబ్బంది పాల్గొని పుష్పాంజలి ఘటించా రు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్‌కా తిరంగా కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు పురపాలక సంఘంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలి నిర్వహించారు. అనంతరం సబ్‌రిజిష్టార్ ఆఫీస్ వద్దనున్న సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మరియు మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోటరమణ, శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్, ఎ శ్రీనివాసరావులు, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం సందర్భంగా సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేస్తున్న కమీషనర్ సిహెచ్ గోవిందరావు

# నూతన పెన్షన్లు పంపిణీ

**నాదెండ్ల, ఆగస్ట్1, ప్రభాతవార్త:** మండలంలోని ఇర ్లపాడు గ్రామంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం సందర్భంగా ర్యాలి నిర్వహించారు. అనంతరం నూతన పెన్షన్లును, ఒటిసి పట్టాలను లబ్దిదారులకు గ్రామ సర్పంచ్ రమాదేవి అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు ఎడుకొండలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్లు పంపిణీ

**నాదెండ్ల, ఆగస్ట్1, ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మహత్మాగాంధి విగ్రహనికి గ్రామ సర్పంచ్ శోభారాణి, పంచాయితీ సెక్రటరి రాఘవయ్య, గద్దె బ్రదర్స్, మండల పరిషత్ వైస్ ఛైర్మన్ బండారు వరప్రతాప్‌లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వైసిపి నాయకుడు గద్దె కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన పెన్షన్‌లను లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాసరావు,కమ్మ సీతయ్య, బాజి, మాజీ ప్రెసిడెంట్ వింధ్యారాణి మరియు వార్డు మెంబర్లు షేక్ మహబూబి, కోట ఏలియా, కొండలు, అచ్చెమ్మ,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.



# 27 వ వార్డులోని అంగన్‌వాడి కేంద్రం తనిఖీ

**చిలకలూరిపేటటౌన్, ఆగస్ట్1, ప్రభాతవార్త:** పట్టణంలోని 27వ వార్డులో గుండయ్యతోటలో ఉన్న అంగన్‌వాడి కేంద్రాన్ని సిడిపిఓ శాంతకుమారి, ఏసిడిసిఓ శ్రీలత సందర్శించి రికార్డులను పరిశీలించారు. కేంద్రంలో ఉన్న చిన్నారులను పలకరించి వారు తిన్న ఆహర పదార్ద వివరాలను, వారు నేర్చుకున్న అక్షరాలతో పాటు ఆటపాటల తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అంగన్‌వాడి వర్కర్ సునీతకు సిడిపిఓ శాంతకుమారి తెలియచేశారు.



# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మోర్జంపాడు గ్రామంలో శ్రీదత్త హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. మధ్యాహ్నం నుండి రాత్రి వరకు ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు, సేవలు కొనసాగాయి. హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, డాక్టర్ జ్ఞానేశ్వరి సూచనల మేరకు హాస్పటల్ సిబ్బంది, వైద్యులు సేవలను అందించారు. శిబిరంలో 500 మందికి పైగా రోగులు పాల్గొని వైద్యసేవలను పొందారు. ఉచితంగా బిపి, షుగర్, ఇసిజి పరీక్షలను నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ కార ్యక్రమంలో డాక్టర్ పి.మహేశ్వరరావు, వాసవి, హాస్పటల్ సిబ్బంది సేవలందించారు.

# వైకాపా పాలనకు ప్రజలు బ్రహ్మరధం

**వినుకొండ, ఆగస్టు1, ప్రభాతవార్త:**

వైకాపా పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శావల్యాపురం వేల్పూరు గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బొల్లా నూతన పింఛన్ల లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో 299, వేల్పూరు గ్రామంలో 77 మందికి నూతన పింఛన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆజాదీ కా అమృత మహోత్సవ్ హర్ ఘర్ కా తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ పట్టణంలోని మున్సిపల్ ఆఫీసు నుంచి ర్యాలీగా బయలుదేరి శివయ్యస్థూపం సెంటర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే నర్సరావుపేట రోడ్డులోని బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు, జీవితాలను పణంగా పెట్టిన మహనీయులను ప్రతి భారతీయ పౌరుడు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆనాటి పోరాట త్యాగ ఫలితం వల్లే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# హనుమాపురంలో గడప-గడపకు మన ప్రభుత్వం

**బొల్లాపల్లి, ఆగస్టు1, ప్రభాతవార్త:** మండలంలోని హనుమాపురం గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరిగింది. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరించారు.ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ ఎటువంటి వివక్ష లేకుండా పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమ వైకాపా ప్రభుత్వమని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

## - తెదేపా జిల్లా అధ్యక్షులు జీ.వీ

**వినుకొండ, ఆగస్టు1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికార వైకాపా పార్టీ పేదోళ్ళ నోళ్ళు కొట్టి రాక్షస పాలన చేస్తుందని తెదేపా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. మండలంలోని నాగులవరం గ్రామంలో బాదుడే-బాదుడు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు జీ.వీకి ఘన స్వాగతం పలికారు. టీడీపీ వీర మహిళలు జీ.వీకి హారతులు పట్టి వీర తిలకం దిద్ది ఆశ్వీరించారు. బటన్‌నొక్కే సీఎం వల్ల రాష్ట్రంలో ఏ రంగం, ఏ వర్గం, ఏ ఒక్కరు బాగుపడలేదన్నారు. నిత్యవసర ధరలు, ఆర్టిసి ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు పెంచడం పేదలకు మేలు చేయడమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిజమైన అర్హులకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదన్నారు. టీడీపీతోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**వరద బాధితులకు వినుకొండ టీడీపీ సహాయం....**కోనసీమ వరద బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని తెదేపా జిల్లా అధ్యక్షులు జీ.వీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరద బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు వినుకొండ టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో 50క్వింటాళ్ళ కూరగాయలు తరలిస్తున్నట్లు తెలిపారు. అలాగే పశుపోషకులకు సహార్దం శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు రెండు లారీల పశుగ్రాసం అందించడం జరిగిందని వీటన్నింటిని వరద బాధిత ప్రాంతాలకు చేరవేస్తునట్లు జీ.వీ పేర్కొన్నారు. ప్రజలకు ఏ కష్ట వచ్చినా ఆదుకునే ఒకే ఒక్క పార్టీ టీడీపీ అని అన్నారు. చంద్రబాబునాయుడు పిలుపు మేరకు, ప్రజల శ్రేయస్సు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐదు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

**గురజాల ,ఆగష్టు 1,ప్రభాతవార్త,** రేషన్ వ్యవస్థ ను నిర్వీర్యం చేస్తున్న వైసిపి ప్రభుత్వ మొండి వైఖరి ని,వ్యతిరేక విధానాలు మాను కొవాలనిగురజాల తెదేపా నాయకులు సోమవారం నిరసన ర్యాలీ చేపట్టారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అదేశాల మేరకు వైసిపి ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక కార్యక్రమాలపై పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సాధారణంగా ఇచ్చే బియ ్యం తో పాటు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఉచిత బియ్యాన్ని అందించాలని,బియ ్యం పంపిణీ చేసే వాహనలను ఎక్కడో వీధి చివర ఉంచకుండా ప్రతి ఇంటి వద్దకు బియ్యం,సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.రేషన్ తోపాటు కందిపప్పు,పంచధార,చిరుధాన్యాలు,గోధుమపిండి,వంటి గతంలో అమలైన అన్ని రకాల సరుకులను రేషన్ వ్యవస్థలో కొనసాగించాలని అంటూ గురజాల తహసిల్దారు కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గురజాల పట్టణ,మండల .గ్రామాల వార్డు స్థాయిలో నుండి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



రేషన్ బియ్యం పై నిరసన వ్యక్తం చేస్తున్న తెదేపా నాయకులు

# తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం

**కారంపూడి, ఆగస్టు 1, ప్రభాతవార్త :** తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమైందని కారంపూడి పిహెచ్‌సి వైద్యాధికారి బాలకిషోర్ నాయక్ అన్నారు. సోమవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండలంలోని మిరియాల గ్రామంలో విద్యార్థులతో పిహెచ్‌సి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల కిషోర్ నాయక్ మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాధాన్యతను గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వివరించారు. ప్రసవించిన గంట తరువాత బిడ్డకు పాలివ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏడుకొండలు, సిహెచ్ఓ రామాంజనేయులు, ఎంఎల్ఆర్‌పి ఝాన్సీరాణి, ఎఎన్ఎం నూర్‌బేగం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ఉచిత ఆయుర్వేద శిబిరానికి విశేష స్పందన..

**కారంపూడి, ఆగస్టు 1, ప్రభాతవార్త :** మండలంలోని ఒప్పిచర్ల గ్రామం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఆయుర్వేద శిబిరానికి విశేష స్పందన లభించిందని డా॥ ఉదయలక్ష్మితెలిపారు. 232మంది పాఠశాలలోని విద్యార్థులకు, గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. కరోనాను నియంత్రించేందుకు ఇమ్యునిటీ పెరిగేందుకు విద్యార్థులకు అగస్త్య హరితికీ మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డివి భద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారం

**రాజుపాలెం, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పల్లెల సమగ్ర అభివృద్ధి నిరంతర ప్ర క్రియని, ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించి వనరులు, వసతుల కల్పనకు కృషి చేస్తామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. సోమవారం రాజుపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ప్రజల నుంచి సంతృప్తికరమైన స్పందన లభిస్తుందన్నారు. నిబంధనల ప్రకారమే పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. కావాలనే వివాదాలు సృష్టిస్తే సహించేది లేదని అంబటి హెచ్చరించారు. పార్టీలకతీతంగా ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సంస్కరణలతో సరికొత్త పాలనా ఒరవడిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని పేర్కొన్నారు. పథకాల అమలులో లబ్ధిదారులకు ఏవైనా చిన్నచిన్న లోపాలు ఉంటే వాటిని సరి చేసి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్కరికి పథకాలు అందించకుండా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు. వృద్ధులను, వికలాంగులను పరామర్శించి పెన్షన్ ఎలా అందుతుందో అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు చమర్చిన కళ్ళతో ఈ ప్రభుత్వం చల్లగా ఉండాలని దీవిస్తుండటంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల నిధులు ప్రభుత్వం అందిస్తుందని, వాటి ద్వారా సి.సి.రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం, విద్యుత్ స్తంభాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు వినియోగిస్తామన్నారు. సమిష్టి కృషితో గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించి తెలియజేసి ప్రభుత్వ కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, సర్పంచ్ పులిబండ్ల అశోక్, ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు దొంతిరెడ్డి సునీతరెడ్డి, నాయకులు బాసు లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, ఎంపిడిఓ తలుపుల శ్రీనివాసరావు, తహశీల్దార్ శివారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, ఇతర గ్రామాల, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



**ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు**

## గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం

**అచ్చంపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** అచ్చంపేట మండలం కోనూరు గ్రామానికి చెందిన అర్వపల్లి అంకారావు (17) మృతదేహాన్ని అధికారులు గుర్తించారు. ఆదివారం తన స్నేహితులతో కృష్ణానదిలో ఈత కొట్టేందుకు వెళ్ళిన అంకారావు గల్లంతయ్యాడు. అధికారులు, స్థానికులు పడవలతో కనిపించకుండా పోయిన అంకారావు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు సోమవారం అంకారావు మృతదేహాన్ని నదిలో గుర్తించారు. మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా అంకారావు రెడ్డి కాలేజీలో డిప్లమో రెండవ సంవత్సరం చదువుతున్నాడు.

## స్వతంత్ర సమరయోధులకు ఘనంగా నివాళులు

**పెదకూరపాడు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు, పాటిబండ్ల సర్పంచ్ మన్నం లూర్ధురాణి జోసఫ్, లగడపాడు



సర్పంచ్ వేమవరపు నాగేశ్వరరావులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల గొప్పతనాల గురించి ప్రజలకు, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి వారి గొప్పతనం తెలిసేలా ఆగస్టు 1వతేదీ నుండి 15వతేదీ వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య జన్మించడం మన పల్నాడు జిల్లాకు ఎంతో గర్వకారణమని, భారతదేశంలో ఏ ప్రాంతం వారికి దక్కని గొప్ప ప్రాధాన్యత పల్నాడు ప్రాంత ప్రజలకి దక్కిందని, ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం కచేరీ సెంటర్ నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి శివాజీ, ఎంపిపి మీరయ్య, ఎంపిడిఓ, కార్యదర్శి, విఆర్ఓ శిల్వకుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ఆధార్ లింక్ చేయించుకోవాలి

### - తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్

**పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** ప్రతి ఓటరు విధిగా తమ ఓటుకు ఆధార్ లింక్ చేయించుకోవాలని అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ అధికారి, తహశీల్దార్




**ఓటుకు ఆధార్ లింక్‌కు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ ఇతర అధికారులు**

ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్ కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం అందుకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ పూషడపు శివసుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బిఎం శేషమాంబ, గృహనిర్మాణశాఖ ఎఈ రాజశేఖరరెడ్డి, ఉద్యానశాఖాధికారి ఉష తదితరులు పాల్గొన్నారు.

## మెనూ పక్కాగా అమలు చేయాలి

**పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూను పక్కగా అమలు చేయాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. ఇటీవల మునిసిపల్ పరిధిలో నుంచి విద్యాశాఖ పరిధిలోకి వచ్చిన శ్రీరామా పురపాలక ప్రాథమిక పాఠశాలను



సోమవారం ఎంఈఓ సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. మధ్యాహ్నభోజన పథకం సక్రమంగా జరుగుతుందా..?లేదా?అనే విషయాలతో పాటు పాఠశాలలు ఉపాధ్యాయుల సంఖ్య, విద్యార్థుల సంఖ్య, ఈ సంవత్సరం అడ్మిషన్లు తదితర విషయాలను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులకు చదవడం, వ్రాయం పూర్తిస్థాయిలో నేర్పించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జిప్రధానోపాధ్యాయుడు నరేష్‌కుమార్ వివరాలను ఎంఈవోకు తెలిపారు.

# మందుబాబుల ఆగడాలు..

### పోలీసు నిఘా ఉంచాలని గ్రామస్థుల వినతి

**లాలుపురం(గుంటూరు రూరల్), ఆగస్టు 1, ప్రభాతవార్తః** సమయం రాత్రి 10 గంటలు. ఓ యువకుడు చడీచప్పుడు లేకుండా ఒక ఇంట్లోకి చొరబడ్డాడు. మరొక ఇద్దరు యువకులురోడ్డుపై కాపలా కాస్తున్నట్లు నిలబడి ఉన్నారు. విషయం గుర్తించిన ఇంటి యజమాని కేకలు పెట్టడంతో స్థానికులు అప్రమత్తమయ్యారు. ఇంట్లోకి చొరబడిన యువకునితో పాటుగా బయట ఉన్న ఇద్దర్ని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. హమ్మయ్య దొంగల్ని పట్టుకొని పోలీసులకు అప్పగించామని గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. డామిట్ కథ అడ్డం తిగినట్లుగా... వాళ్లు దొంగలు కాదని పోలీసుల విచారణలో తేలింది. ఆ ముగ్గురు మందుబాబులని తెలిసింది.వివరాల్లోకి వెళితే... ఆదివారం రాత్రి లాలుపురం వెలివెల్లివారిపాలెంకు చెందిన సూరిబాబు ఇంట్లోకి ఒక యువకుడు ప్రవేశించాడు. విషయం గుర్తించిన అతను కేకలు వేయడంతో ఇంటి చుట్టుప్రక్కల వాళ్లు అప్రమత్తమై అతన్ని పట్టుకున్నారు. అతన్ని వెంబడిస్తున్న ఇద్దరు యువకులను కూడా వాళ్లు బంధించి నల్లపాడు పోలీసులకు అప్పగించారు.అనంతరం సీఐ బత్తుల శ్రీనివాసరావు వారిని తమదైన శైలిలో విచారించారు. ఈ నేపథ్యంలో వారు అసలు విషయం బయట పెట్టారు. 'తాము మద్యం సేవించడానికి గుంటూరు నుంచి సమీపంలోని ప్లాట్లలోకి వచ్చామని, డబ్బులు లేక పోవడంతో తమ వెంట వచ్చిన బీహార్ యువకునిపై దాడి చేయడంతో అతను పారిపోయి సమీపంలోని ఇంట్లోకి వెళ్లాడు. అతన్ని వెతుక్కుంటూ మేము కూడా ఇంటి సమీపంలోని వచ్చాము. ఇంతలో ఇంటి యజమానితో పాటుగా గ్రామస్థులు అప్రమత్తమై అతనితో పాటుగా మమ్మల్ని పట్టుకొని పోలీసులకు అప్పగించారని' వారు వివరించారు. జనం నిదురపోక ముందే దొంగలు రావడం ఏమిటని గ్రామస్థులు కొందరు చర్చించుకోవడం గమనార్హం. లాలుపురం సమీపంలోని విద్యుత్తు సబ్‌స్టేషన్ ఖాళీ ప్లాట్లలో నిత్యం మందుబాబు హల్‌చల్ చేస్తున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం వారి ఆగడాలు మితిమీరుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంపై పోలీసులు ప్రత్యేక దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

## సిఎంకు పేరు తెచ్చేలా పనిచేయాలి

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మానస పుత్రిక అయిన సచివాలయాల సేవలను ప్రజలకా విస్తృతపరచాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కోరారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో




సచివాలయాల ఉద్యోగులు పర్మినెంట్ అయ్యాక మొదటి జీతం తీసుకొన్న సందర్భంగా కృతజ్ఞతా పూర్వకంగా ఎమ్మెల్యే కిలారిని సత్కరించారు. ఈ సందర్భంగా కిలారి మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి వల్లే మీకు ఉద్యోగాలు వచ్చాయని, జగన్మోహనరెడ్డికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలని కోరారు. ప్రొబిషన్ పిరియడ్ అయిపోయి పర్మినెంట్ అయిన సచివాల ఉద్యోగులకు ఎమ్మెల్యే కిలారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి ప్రసాద్, మునిసిపల్ మేనేజర్ తిరుమశెట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో మువ్వన్నల జెండా ఎగరాలి

### - మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ

**పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** ప్రతి ఇంట్లో మువ్వన్నల జెండా ఎగురవేయాలని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ కోరారు. పట్టణంలో ఇంటింటా జాతీయ జెండా అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధ మాట్లాడుతూ ఆజాద్‌కా



అమృత్ మహోత్సవాలలో భాగంగా ఈ నెల 15వ తేదీ వరకు ఇంటింటా మువ్వన్నెల జెండా ఎగురవేయాలని కోరారు. ఈ సందర్భంగా జాతీయ జెండాపై ప్రజల్లో అవగాహన కల్పించారు. మునిసిపల్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది ర్యాలీలో పాల్గొని పెద్ద ఎత్తున ఇంటింటా జాతీయ జెండా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ తిరుమలశెట్టి వెంకట్రావు, మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్‌ఎన్ ప్రసాద్, సిటి మిషన్ మేనేజర్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం

### - టిడిపి యూత్ నాయకుడు సుఖవాసి సుధీర్‌చంద్

**పొన్నూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో అధికారం చేపట్టే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని టిడిపి యూత్ నాయకుడు సుఖవాసి సుధీర్‌చంద్ పిలుపునిచ్చారు. ఇటీవల వివిధ విభాగాలకు నియమితులైన అధ్యక్షులను, కమిటి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుఖవాసి సుధీర్‌చంద్ మాట్లాడుతూ టిడిపి రాష్ట్రంలో, మరీ ముఖ్యంగా నియోజకవర్గంలో బలంగా ఉందని, అయితే ఇంకా మరింత బలోపేతం అయ్యేందుకు ప్రతికార్యకర్త సైనికుడిగా పనిచేయాలని కోరారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన ఎద్దు సోంబాబు, మండల ప్రధాన కమిటి అధ్యక్షుడుగా నియమితులైన బండ్లమూడి బాబూరావు, ఆయా కమిటి సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరె వరప్రసాద్, చలమశెట్టి సీతారామయ్య, పఠాన్ అహ్మద్‌ఖాన్, బండారు వంశీ, మండవ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం

**సత్తెనపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పట్టణంలో సోమవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. చిరు జల్లులతో ప్రారంభమైన వర్షం పెద్దదైంది. ఒక ప్రక్క రైతన్నలు పంటలను సాగు చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ వర్షం ఊరటను కలిగించిందని అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షానికి తోడు పట్టణంలో విద్యుత్ కోత విధించడంతో ప్రజలు కొంత ఇబ్బందులు పడ్డారు. ఏది ఏమైనప్పటికీ వర్షం రాకతో ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుంది.

## ఘనంగా బొర్రా అప్పారావు జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** విజన్ సంస్థ ఛైర్మన్ బొర్రా అప్పారావు పుట్టిన రోజు సందర్భంగా రాజుపాలెం మండలం కొండమోడు పరిధిలోని వీరమ్మకాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఆశ్రమంలోనే చిన్నారులకు, వృద్ధులకు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 50 కేజీల బియ్యాన్ని నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కార్పోరేటర్ చంద్రగిరి సతీష్, అంచులవారిపాలెం మాజీ సర్పంచ్ అంచుల ఉదయభాస్కర్, అంచుల ఏడుకొండలు, గలబా నాగేశ్వరరావు, అల్లంశెట్టి వెంకటేశ్వరరావు, అంచుల శేషగిరి పాల్గొన్నారు.

## ప్రజలకు ఆహార భద్రత అనేది రాజ్యాంగబద్ధంగా సిద్ధించిన హక్కు

### : మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి ధ్వజం

**పెదకూరపాడు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ప్రభుత్వంపై మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ధ్వజమెత్తారు. ప్రజలకు ఆహార భద్రత అనేది రాజ్యాంగబద్ధంగా సిద్ధించిన హక్కని, దశాబ్దాలుగా అమలవుతున్న ఆహారభద్రత కార్యక్రమాలను గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో తిలోదకాలు అవ్వడం బాధాకరమన్నారు. రేషన్ షాప్‌లో వచ్చే సరుకుల్లో నాణ్యత లోపం కంది పప్పు, పంచదార ధరలు అమాంతంగా పెంచడం, ప్రజలకు సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ తోఫా ఎత్తి వేయడం, పిఎంజెకేవై పథకం కింద ఉచిత బియ్యం పొడిగించడం, దొరికిందని నాలుగు నెలలుగా ఏపీలో నిలుపుదల చేయడం విడ్డూరం అని అన్నారు. ఇంటి వద్దకే బియ్యం అందిస్తామంటూ వాహనాలు మూల చివరిలో నిలిపి ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్న వారి శైలిని చూస్తే సిగ్గుచేటుగా ఉందన్నారు. అలాంటప్పుడు ఎండీయు వాహనాలు ఎందుకని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ప్రశ్నించారు.



## నకిలీ, అనధికార బయో మందులు అమ్మితే లైసెన్సులు రద్దు

**సత్తెనపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** నకిలీ, అనధికార బయో మందులు అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తామని వ్యవసాయ సంచాలకులు కె.అమల కుమారి అన్నారు. సోమవారం పట్టణంలోని పురుగు మందులు, ఎరువులు, విత్తనాల షాపులలో ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుమతి లేకుండా విత్తనాలు, ఎరువులు, బయో పురుగుమందులను నిల్వ చేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సత్తెనపల్లిలో ఎవరైనా లైసెన్స్ లేకుండా విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయశాఖ జారీ చేసిన లైసెన్స్ కలిగిన షాపులు, గుర్తింపు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు.



## మదరసా చిన్నారుల మధ్య షరీఫ్ పుట్టినరోజు వేడుకలు

**పెదకూరపాడు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మదరసా విద్యార్థుల మధ్య వైకాపా మండల కన్వీనర్ షేక్.షరీఫ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మదరసాలో చిన్నారుల నడుమ దువ్వా నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ ఛైర్మన్ రఫీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి శివాజీ, ఎంపిపి మీరయ్యలు షరీఫ్‌కు పుట్టినరోజు కేక్‌ను తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బాలిషైదా, సుభాని, వైస్ ఎంపిపి బాషా, స్టూడియో రఫీ తదితరులు పాల్గొన్నారు.

## అంచులవారిపాలెంలో పింఛన్ల పంపిణీ

**సత్తెనపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండలంలోని అంచులవారిపాలెం గ్రామంలో సోమవారం నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ అంచుల రామాంజనేయులు ఆధ్వర్యంలో మంత్రి అంబటి రాంబాబు నూతనంగా మంజూరైన పెన్షన్లను పెన్షన్‌దారులకు అందించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలను విజయవంతంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ శివారెడ్డి, ఎంపిడిఓ తలుపుల శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి హరిసూరమ్మ నాగేశ్వరరావు, వేపూరి స్వామి, శంకరరావు, వైస్ సర్పంచ్ గలాభ ధనలక్ష్మి, డబ్బూరి ఆయేరయ్య, సెక్రటరీ ముక్తార్, వెల్ఫేర్ అసిస్టెంట్ నవ్య, గలబా రమణారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం

**సత్తెనపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీలో మోసం, రేషన్ కార్డుల తొలగింపు, నాణ్యత లేని వస్తువుల పంపిణీ, రేషన్ కోటాలో కోత, రేషన్ షాపులో ఇచ్చే కందిపప్పు, పంచధార ధరల పెంపు, రేషన్ బియ్యం, అక్రమ రవాణా, ఉచిత బియ్యాన్ని అందరికీ పంపిణీ చేయాలని డిమాండ్ చేస్త తెలుగుదేశం పార్టీ నాయకులు తహశీల్దార్‌కు వినతిపత్ర ం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మన్నెం శివ నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ సాంబయ్య, జిల్లా కార్యదర్శి బత్తుల చంద్రశేఖర్, వార్డు కౌన్సిలర్ షేక్.జానీబాషా, పచ్చ సుధీర్, ఆళ్ళ అమరేశ్వరరావు, మారెళ్ళ మల్లేశ్వరరావు, గన్నమనేని శ్రీనివాసరావు, పోట్ల ఆంజనేయులు, గంగూరి వెంకట్రావు, జింకా లోకేశ్వరరావు, నందం కబ్బయ్య, పీలా సాంబశివరావు, జోరిగే శ్రీను, సర్వేపల్లి వెంకట్రావు, మారెళ్ళ స్వామి, దేవతి శివప్రసాద్, నాగం కార్తీక్, నూర్‌బాషా, జాన్‌బాబు, స్టార్ సుభాని, బాబు, చల్లా మస్తాన్‌రావు, వెంకటేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంట మువ్వన్నెల జెండా ఎగురవేత

**కారంపూడి, ఆగస్టు 1, ప్రభాతవార్త :** మండలంలో ప్రతీ గ్రామంలోని ప్రతీ ఇంట అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా మువ్వన్నెల జెండా ఎగురవేద్దామని ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం



మండలంలోని పెదకొదమగుండ్ల పంచాయితీ కార్యాలయంలో ఘర్ తిరంగ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మేకపోతు శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో నేటి నుంచి ఆగస్టు 15వ తేది వరకు గ్రామ గ్రామానా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. తొలుత మహాత్మాగాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్, నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారద శ్రీనివాసరెడ్డి, ఈఓపిఆర్‌డి సత్యప్రసాద్, వైసిపి నాయకులు మందాల అంజిరెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి, గ్రామ కార్యదర్శి కసిన్యానాయక్, విద్యా కమిటీ ఛైర్మన్ సైదారెడ్డి, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింట మువ్వెన్నల జెండాను ఎగురవేద్దాం

**దుర్గి, ఆగస్టు 1, ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవాలలో భాగంగా మువ్వెన్నల జెండాను ఎగురవేద్దామని ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు గ్రామ గ్రామానా హర్ ఘర్ తిరంగ విజయవంతంగా నిర వ్హహించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా ఎంపిడిఒ కార్యాలయం నుంచి సచివాలయం వరకు ప్రజలను చైతన్యం పరచటానికి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఉన్నం వెంకటేశ్వర్లు, తోటకూర వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ చాట్ల శాంత రమేష్, షేక్.హుస్సేన్, సుబ్రమణ్యం, గ్రామ కార్యదర్శులు హాఫీజుద్దీన్, విజయకుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రాంత బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**నకరికల్లు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** వరద ప్రాంత బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని నకరికల్లు మాజీ ఎంపిపి, పల్నాడు జిల్లా టిడిపి నాయకులు నాగోతు శౌరయ్య డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు గోదావరి వంటి నదుల నుండి వచ్చిన వరద నీటితో ఎన్నో గ్రామాలు మునిగిపోవడం జరిగిందన్నారు. ప్రతిపక్ష నాయకులు, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు వరద ప్రాంతాల్లో పర్యటించి అక్కడి ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల విలువైన సూచనలు, సలహాలు స్వీకరించి బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం బాధితులను ఆదుకోవడంలో చిత్తశుద్ధిని కనపరచడం లేదన్నారు. రైతులు పంటలను, ఆస్తులను సైతం కోల్పోయారన్నారు. ఇటువంటి సమయంలో మంత్రులు వరద ప్రాంతాల్లో పర్యటించి ఆయా కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఒక్కో కుటుంబానికి దాదాపు రూ.లక్షకు పైగా నష్టం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని, రోడ్లకు మరమ్మత్తులు చేయాలని ఈ సందర్భంగా నాగోతు శౌరయ్య డిమాండ్ చేశారు.

## ఢిల్లీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎంపికైన ఎస్ఎస్ఎన్ కళాశాల ఎన్‌సిసి క్యాడెట్స్


**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్స్ ఎం.భూపతి ఆగస్టు 15న ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎంపికయ్యారు. ఎన్‌సిసి అధికారి మేజర్ బిఎస్ఆర్‌కె రాజు సోమవారం వివరాలను తెలియజేశారు. ఢిల్లీ వేడుకలకు ఎంపికైన భూపతిని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు అభినందించారు. అదే విధంగా ప్రిన్సిపాల్ మల్లయ్య, కమిటీ సభ్యులు బత్తుల మురళి, అధ్యాపకులు అభినందించిన వారిలో ఉన్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయన్నారు. భూపతి ఎంపిక కావడం పల్నాడు జిల్లాకు గర్వకారణం అన్నారు. ఆంధ్రా, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రదర్శించే అవకాశం కలిగిందని కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు తెలియజేశారు.

## క్రికెట్ గ్రౌండ్‌లో సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల పోటీలు

**నరసరావుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు సోమవారం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంట్రల్ జోన్ పోటీలు జరిగాయి. వివరాలను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావు తెలియజేశారు. సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల బాలుర క్రికెట్ లీగ్ పోటీలలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా జట్టు, ప్రకాశం జిల్లా జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా జట్టు 66 ఓవర్లలో 249 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ఆ జట్టులో రక్షణ్ 96, వినయ్ 52, ప్రణీత్ 42 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ప్రకాశం జట్టు మొదట రోజు ఆట ముగిసే సమయానికి 23 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసింది. మ్యాచ్‌లను జిల్లా ఏసిఏ ప్రతినిధులు ఎం.సీతాపతిరావు, సెలెక్టర్లు షాకీర్‌హుస్సేన్, తుమ్మల పర్యవేక్షించారు.

## రేషన్ వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న తెలుగు రాష్ట్రాలు

**పెదకూరపాడు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీ రేషన్‌ను తాము ఇస్తున్నట్లుగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నాయని తెదేపా మండల పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పలువురు టిడిపి నాయకులతో కలిసి డిప్యూటీ తహశీల్దార్ నిర్మలాకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 35 శాతంతో పేద ప్రజలకు రేషన్ అందిస్తుంటే మొత్తం తామే ఇస్తున్నట్లుగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు చెప్పుకుంటూ అర్హత ఉన్నా కుంటిసాకులు చెప్ప కార్డులను రద్దు చేసి రేషన్ వ్యవస్థను భ్రష్టుపట్టించే విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రభుత్వాల చేతకాని తనానికి వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి గంగినేని లీలావతి, మాజీ ఎంపిటిసి షేక్.ముంతాజ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి షేక్.అజీముల్లా, మండల మహిళా అధ్యక్షురాలు సరిపూడి కృష్ణకుమారి, కె.వెంకటరామయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు రఫీ, ఎస్.సి.నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత బంధుకు నిధుల కొరత లేదు

### తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణలో దళిత బంధు పథకం అమలుకు ఏ మాత్రం నిధుల కొరత లేదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కె ఈశ్వర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో ఈ పథకం అమలుకు ఎటువంటి అనుమానాలకు తావు లేదన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి 100 యూనిట్లకు సంబంధించి మొత్తం 11,500 పూర్తి కాగా, మిగిలిన 335 యూనిట్లకు నాలుగైదు రోజుల్లో గ్రౌండింగ్ పూర్తవుతుందని వివరించారు. నియోజకవర్గానికి 1,500యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ త్వరలోనే మొదలవుతుందని చెప్పారు. అన్ని రంగాల్లోనూ అణగారిన ఎస్సీ వర్గాల జీవితాల్లో వెలుగు నింపేందుకు సీఎం కేసీఆర్ దళిత బంధును అమలు చేస్తున్నారన్నారు. ఇది విప్లవాత్మకమైన పథకమని, ఇటువంటి పథకం దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. రానున్న ఎనిమిదేళ్లలో తెలంగాణ వ్యాప్తంగా 17లక్షల ఎస్సీకుటుంబాలకు ఈ పథకం అందుతుందని వెల్లడించారు.

## సీతారామం సినీ టికెట్ల ధర ఖరారు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ నెల5వ తేదీన విడుదల కానున్న సీతారామం సినిమా టికెట్ల ధరలను ఖరారు చేశారు. తెలంగాణలో సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలిపి 150 రూపాయలు,మల్టిప్లెక్స్ థియేటర్లలో జీఎస్టీతో కలిపి 195 రూపాయలుగా నిర్ణయించారు. అలాగే ఆంధ్రప్రదేశ్లో సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలిపి 147 రూపాయలు, మల్టిప్లెక్స్ థియేటర్లలో 177 రూపాయలు జీఎస్టీతో కలిపి ధరలను ఖరారు చేశారు. కాగా హను రాఘవపూడి దర్శకత్వంలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ హీరోగా సీతారామం సినిమాలో నటించారు. మృణాల్ ఠాకూర్, రష్మిక మందన్నా ఫి మేల్ లీడ్ పాత్రలను పోషిస్తున్నారు. వైజయంతి మూవీస్ సమర్పణలో స్వప్న సినిమాస్ బ్యానర్పై స్వప్నదత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో 5వ తేదీన థియేటర్లలో విడుదల కానుంది.

## ఈసెట్ పరీక్షకు 91 శాతం మంది హాజరు

### నేడు ప్రాథమిక కీ విడుదల: కన్వీనర్ విజయ కుమార్రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2022 సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఈసెట్-2022కి 91 శాతం మంది హాజరైనట్టు కన్వీనర్ విజయకుమార్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్లోనూ పరీక్షను నిర్వహించారు. పరీక్షకు 10,331 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 9402 మంది హాజరైనట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రాథమిక కీని నేడు(మంగళవారం) సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నారు. అభ్యర్థులు తమఅభ్యంతరాలను 4వ తేది సాయంత్రం 6గంటల వరకు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని కన్వీనర్ తెలిపారు.

## నేడు పిజి ఇసెట్-2022

### 19 సబ్జెక్టుల్లో అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష: కన్వీనర్ లక్ష్మీనారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్లో పీజీ అడ్మిషన్ల కోసం నిర్వహించే పీజీఈసెట్-2022 పరీక్ష నేడు(మంగళవారం) నిర్వహించనున్నారు. పరీక్షను రెండు సెషన్లలో నిర్వహిస్తున్నట్టు పీజీఈసెట్-2022 కన్వీనర్, ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు 14,933 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. పరీక్షను 12 ఆన్లైన్ సెంటర్లలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో 5 కేంద్రాల్లో హైదరాబాద్లో ఉండగా 7 కేంద్రాలు వరంగల్లో ఉన్నట్టు తెలిపారు.

# మెదక్ రైల్వే రేక్ పాయింట్ ప్రారంభం

## మెదక్ ప్రాంత వాసుల చిరకాల వాంఛ నెరవేరింది: టిఎస్ మంత్రులు హరీష్రావు, నిరంజన్ రెడ్డి



సోమవారం రేక్ పాయింట్ను ప్రారంభిస్తున్న మంత్రులు హరీష్రావు, నిరంజన్రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్రెడ్డి తదితర నాయకులు

**మెదక్, ప్రభాతవార్త ప్రతినిధి:** మెదక్ ప్రాంత వాసుల చిరకాల వాంఛ నెరవేర్చిన ఘనత కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వానిదే అని మంత్రులు హరీష్రావు, నిరంజన్రెడ్డిలు అన్నారు. సోమవారం మెదక్ రైల్వే స్టేషన్లో రైల్వే రేక్ పాయింట్ను మంత్రులు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీష్రావు మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో ఎరువుల నూతన రేక్ పాయింట్ ప్రారంభం అనేది చాలా గొప్ప విషయమని, ఈ ప్రాంత వాసులు ఎన్నో ఏళ్ల నుండి కళ గంటున్న కళ నెరవేర్చడం ముఖ్యమంత్రి కేసీఆర్తోనే సాధ్యమైందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్రావు, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్రెడ్డిలు అన్నారు. మెదక్ పట్టణానికి రైలు వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వ వాట 100 కోట్ల రూపాయలు తొందరగా చెల్లించి త్వరితగతిన పూర్తి చేసుకున్నామని ఈ సందర్భంగా ఆయన సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గతంలో ఎరువుల కావలన్నా, మెదక్ ప్రాంతంలో పండిన వరి పంటను ప్రతి సంవత్సరం సనత్నగర్లోని ఎఫ్సీఐకి తరలించాల్సి వచ్చేదని, ఎరువులు తీసుకు రావడం, బియ్యాన్ని సనత్ నగర్కు తరలించడానికి రెండూ కూడా మెదక్లోని రేక్ పాయింట్ నుండి అతి సులువుగాఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చన్నారు. మెదక్లో నిర్మించిన రేక్ పాయింట్ వల్ల మెదక్, సిద్ధిపేట ప్రాంత ప్రజలకు, రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రేక్ పాయింట్ వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విధంగా సింగూర్ జలాలు మెదక్ జిల్లా వాసులకే దక్కుతున్నాయన్నారు. అలాగే వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా వాసులకు ఈ రోజు ఎంతో శుభ దినమని, దశాబ్దాల తరబడి ఎదురుచూస్తున్న ఈ ప్రాంత వాసుల కోరిన నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్రెడ్డిల ప్రత్యేక చొరవ వలనే అని, రైల్వే లైన్తో పాటు రేక్ పాయింట్ను కూడా ఒకేసారి ప్రారంభించుకోవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. గూడ్స్ రైళ్లు రావడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులతో పాటు ఇతర వ్యాపార లావాదేవీలు కూడా పెరుగుతాయని, దాంతో ఈ ప్రాంతం పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. దేశంలోనే రైతులకు ఎక్కువ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వం, టీఆర్ఎస్ ప్రభుత్వం అని, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని అన్నారు. ఇక్కడ రేక్ పాయింట్ ఏర్పాటుతో సనత్నగర్లోని ఎఫ్సీఐలో బియ్యం నిల్వ చేసి ఇతర రాష్ట్రాలకు పంపే బదులు రైల్వే రేక్ పాయింట్ ప్రక్కన పెద్ద పెద్ద గోదాంలు నిర్మిస్తే మెదక్ నుండే దేశంలోని వివిధ రాష్ట్రాలకు బియ్యం పంపిణీ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవేం దర్రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్రెడ్డి, ఎంపీ ప్రభాకర్రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్రెడ్డి, ఎమ్మెల్సీలు ఫారుక్ హుస్సేన్, యాదవరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ర్యాకల హేమలత, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్రెడ్డి, కలెక్టర్ హరీష్, అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో షూటింగ్ల బంద్ అంతంత మాత్రమే

### కొనసాగుతున్న స్టార్ హీరోల చిత్రీకరణ బంద్పై ఫిల్మ్ ఛాంబర్ నుండి ఫెడరేషన్కు అందని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** చిత్ర నిర్మాణ వ్యయాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలుగు రాష్ట్రాల్లో చేపట్టిన సినిమా షూటింగ్ల బంద్ అంతంత మాత్రంగానే జరుగుతోంది. ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయానికి వ్యతిరేకంగా పలువురు నిర్మాతలు తొలి రోజు సోమవారం షూటింగ్లను కొనసాగిస్తున్నారు. తెలుగు సినిమా షూటింగ్ల బంద్పై గందరగోళం ఏర్పడడంతో పలు చిత్రీకరణలకు అంతరాయం లేకుండా జరుగుతున్నాయి. ప్రస్తుతం తెలుగుతో పాటు, తమిళ, కన్నడ సినిమాల చిత్రీకరణలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో దాదాపు 20కు పైగా సినిమాలకు సంబంధించిన షూటింగ్లు జరుగుతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా చిత్రీకరణలు జరుగుతున్న వాటిల్లో ప్రధానంగా స్టార్ హీరోల సినిమాలు ఉండడం విశేషం. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో విజయ్ 'వారసుడ్ను, సితార ఎంటర్ట్రైన్మెంట్లో ధనుష్ 'సార్ష్ షూటింగ్లు జరుగుతున్నాయి. షూటింగ్లను బంద్ చేయాలని ఫిల్మ్ ఛాంబర్ నుండి ఫిల్మ్ ఫెడరేషన్కు నోటీసు అందక పోవడంతో ఈ గందరగోళం ఏర్పడింది. సినిమా షూటింగ్ల బంద్ సమాచారం ఫెడరేషన్కు లేఖ అందక పోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ క్రమంలో బంద్ చేయాలనే నోటీసు అందకపోగా, దీనిపై స్పష్టత లేకపోవడంతో ఫెడరేషన్కు చెందిన వర్కర్స్అంతా సినిమా చిత్రీకరణలకు వెళ్లిపోయారు. బంద్పై ఫిల్మ్ ఛాంబర్ నుండి అధికారికంగా లేఖ అందితేనే బంద్కు సహకరిస్తామని చిత్ర పరిశ్రమకు చెందిన కార్మికులు స్పష్టం చేస్తున్నారు. కాగా ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్ణయానికి తెలుగు ఫిల్మ్ ఫెడరేషన్ కూడా పూర్తి మద్దతు ఇవ్వడంతో నిర్మాణంలో ఉన్న పెద్ద, చిన్న సినిమాలు దాదాపు 30 వరకూ నిలిచిపోతాయని భావించారు. అయితే కొన్ని సినిమాలు జరగడంతో చిత్ర పరిశ్రమలో చర్చనీయాం శంగా మారింది. కాగా చిత్ర నిర్మాణ వ్యయం, ఓటీటీ, టికెట్ల ధరల తగ్గింపు తదతర అంశాలపై తెలుగు సినిమా ప్రొడ్యూసర్స్ గిల్డ్ అగస్టు 1వ తేదీ నుండి షూటింగ్లను బంద్ చేయాలని నిర్ణయించింది. సినిమా టికెట్ ధర సామాన్యులకు అందుబాటులో ఉంచాలని, నగరాలు, పట్టణాల్లోన సాధారణ థియోటర్లు, సి క్లాస్ సెంటర్లలలో టికెట్ ధరలు 100 రూపాయలు, 70 రూపాయల జీఎస్టీతో కలిపి ఉంచాలని, మల్టీప్లెక్స్లలో జీఎస్టీతో కలిపి 125 రూపాయలు, మీడియం బడ్జెట్, మీడియం హీరో సినిమాలకు టికెట్ ధర నగరాలు, పట్టణాల్లో 100 రూపాయలుతోపాటు, జీఎస్టీ కలిపి ఉండాలని, అదే సి సెంటర్లలో 100 రూపాయలు జీఎస్టీతో కలిపి ఉండాలని, మల్టీప్లెక్స్లో అత్యధికంగా 150 రూపాయలు, జీఎస్టీతో మాత్రమే ఉండాలని గిల్డ్కు చెందిన నిర్మాతలు ప్రతిపాదిస్తున్నారు. అలాగే భారీ బడ్జెట్ చిత్రాలను 10 వారాల తర్వాతే ఓటీటీకి ఇవ్వాలి. పరిమిత బడ్జెట్లో తెరకెక్కిన చిత్రాలు 4వారాల తర్వాత ఓటీటీకి ఇవ్వవచ్చు. 6 కోట్ల రూపాయల లోపు బడ్జెట్ చిత్రాలపై ఫెడరేషన్తో చర్చించాక తుది నిర్ణయం తీసుకోవాలి. సినిమా ప్రదర్శనకు వీపీఎఫ్ (వర్చువల్ ప్రింట్ ఫీజు) చార్జీలు ఎగ్జిబిటర్లే చెల్లించాలి, నిర్మాతలను తప్పుదోవ పట్టిస్తున్న మేనేజర్ల వ్యవస్థ రద్దు, సమయ పాలన ఖచ్చితంగా అమలు చేయడం, తమ సహాయకులకు వసతి, ఇతర సౌకర్యాలు కావాలని నటులెవరూ డిమాండ్ చేయడానికి వీలులేదని, వాళ్ల పారితోషికం నుంచే సహాయకులకు చెల్లింపులు జరుపు కోవాలని అంటున్నారు.

**అందరూ షూటింగ్లు ఆపాల్సిందే: నిర్మాత నట్టికుమార్**

నిర్మాతల గిల్డ్ తీసుకున్న నిర్ణయం ప్రకారం అందరూ సినిమా షూటింగ్లను ఆపాల్సిందేనని నిర్మాత నట్టి కుమార్ స్పష్టం చేశారు. షూటింగ్లు నిలుపుదల చేయక పోయినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిత్ర పరిశ్రమలో సమస్యలను పరిష్కరింప చేసే దిశగానే షూటింగ్ల బంద్న ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్ణయించిందని, దీనికి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కూడా పూర్తి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ నేడు బైలింగ్వేల్ సిని మాల చిత్రీకరణలు జరుగుతున్నాయన్నారు. ఈ విధంగా దాదాపు 16 సినిమాలకు సంబంధించి షూటింగ్లు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటికి పనిచేసేది తెలుగు సాంకేతిక నిపుణులు, వర్కర్స్ కాబట్టి అందరూ చిత్రీకరణలు ఆపాల్సిందేనని తేల్చిచెప్పారు. నిర్మాత దిల్రాజు తాను చెప్పిన విషయానికి కట్టుబడి ఉండాలన్నారు. తెలుగు ఫిల్మ్ఛాంబర్ నుండి బంద్పై అధికారిక లేఖరానుందని తెలిపారు. చిత్రపరిశ్రమ అందరూ ఫిల్మ్ఛాంబర్ నిర్ణయానికి కట్టుబడి వ్యవహ రించాలని పేర్కొన్నారు.

## రోగులకు చిరుధాన్యాలతో చేసిన పోషకాహారాన్ని అందిస్తున్న అపోలో హెల్త్ సిటీ: ప్రారంభించిన డాక్టర్ సంగీతా రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రోగులకు చిరుధాన్యాలతో చేసిన పోషకాహారాన్ని అందిస్తున్న భారతదేశపు మొట్టమొదటి ఆసుపత్రిగా అపోల్ హెల్త్ సిటీ నిలిచింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు అపోలో ఆసుపత్రి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డిని ఐఒన్యూ ట్రిహబ్ సీఈవో డాక్టర్ దయాకరరావు అభినందించి సత్కరించారు. హైదరాబాద్లోని జొన్నలు మరియు ఇతర తృణధాన్యాలకు సంబంధించిన పరిశోధనా సంస్థ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్(ఐసీఏఆర్-ఐఐఎంఆర్) హాస్పిటల్స్ లో రోగులు తృణధాన్యాల వినియోగాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఐసీఏఆర్-ఐఐఎంఆర్ న్యూట్రిహబ్ కార్యక్రమాన్ని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించినందున ఇది అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. న్యూట్రిహబ్, ఐసీఏఆర్-ఐఐఎంఆర్ డాక్టర్ బి దయాకరరావు, అపోలో ఆసుపత్రి గ్రూప్స్ జేఎండీ డాక్టర్ సంగీతారెడ్డిని సత్కరించారు. అపోలో హాస్పిటల్స్ గ్రూప్, జూబ్లీహిల్స్లోని అపోలో హెల్త్సిటీ రోగులకు ఇప్పుడు సూపర్ ఫుడ్ మిల్లెట్ను చురుకుగా అందిస్తున్న భారతదేశంలోని మొట్టమొదటి హాస్పిటల్గా గుర్తింపు అందుకుంది. ఈ సందర్భంగా సంగీతారెడ్డి మాట్లాడుతూ మిల్లెట్ సాగు మరియు వినియోగం పర్యావరణ మరియు ఆరోగ్యదృక్కోణం నుంచి ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కలిగిస్తుందన్నారు. తృణధాన్యాలను పండిచడంఅనేది పర్యావరణ అనుకూలమైందన్నారు. వాటిని పండించడానికి వర్షపు నీరు సరిపోతుందన్నారు. కాబట్టి నీటి వనరులు కూడా ఎక్కువగా అవసరం ఉండదన్నారు. వాటి సాగుకు ఎరువులు మరియు పురుగు మందులు అవసరం లేదన్నారు. సాగు చేయడానికి మరియు గణనీయమైన లాభాలను ఆర్జించడానికి చవకైనవన్నారు. అన్నింటికి మించి చాలా ఆరోగ్యకరమైనవని అన్నారు. ప్రస్తుత తరం పడుతున్న అనేక జీవనశైలి వ్యాధులకు దివ్య ఔషధమన్నారు. అపోలో హాస్పిటల్స్ అన్నింటిలోనూ సూపర్ ఫుడ్ మిల్లెట్ డైట్ని పేషంట్లలో బాగా ప్రాచుర్యంలోకి తీసుకువస్తుందన్నారు.

## శీలానికి వెలకట్టిన గ్రామపెద్దలు

### పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలి

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా నిజాంపేట మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన ఓ దళిత యువతిపై ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో అదే సామాజిక వర్గానికి చెందిన దళితుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయమైన బాధిత బాధితురాలు ఆదివారం సాయంత్రం నిజాంపేట పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. దీంతో నిజాంపేట పోలీసులు అత్యాచారానికి పాల్పడిన పాపిబాబును తీసుకొచ్చి విచారించగా తాను మహిళపై అత్యాచారం చేసినట్లు ఒప్పుకున్నాడు. అయితే ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు కావడంతో నార్లాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది కుల పెద్దలు అదే రోజు సాయంత్రం పోలీస్స్టేషన్ వచ్చి గ్రామంలో మాట్లాడుకుంటామని ఎస్సైకి చెప్పడంతో పోలీసులు బాధితురాలిని, అత్యాచారానికి ఒడిగట్టిన పాపి బాబును వారి వెంటన పంపించేశారు. కాగా కుల పెద్దలు సోమవారం పంచాయతీ వివరించి అత్యాచారానికి గురైన బాధితురాలు శీలానికి 60వేల రూపాయాలు వెలకట్టారు. అందులో నుంచి మొదటి విడతగా 30 వేల రూపాయలను బాధితురాలికి అందజేశారు. మరో 30 వేల రూపాయలు తర్వాత ఇస్తామని అన్నారు. అంతేకాకుండా కులపెద్దలు అందరూ కలిసి తీర్పు చెప్పరాని దీనికి కట్టుబడి ఉండాలని బాధితురాలికి హుకుం జారీ చేశారు. అయితే అత్యాచారం జరిగిన విషయంలో తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని నిజాంపేట ఎస్సై శ్రీనివాస్రెడ్డి తెలిపారు. తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు పోలీస్స్టేషన్కు వచ్చినమాట వాస్తవమేనని ఈ విషయంలో తమకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇవ్వలేదన్నారు. నిందితుడిని మాత్రం పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారించినట్లు తెలిపారు.

## విద్యుత్ అంబుడ్స్మెన్గా నిజాముద్దీన్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** విద్యుత్ సమస్యలను పరిష్కరిం చేందుకు ఏర్పాటు చేసిన అంబుడ్స్మన్కు అధికారిని నియమిస్తూ తెలంగాణ విద్యుత్ నియంత్రణా మండలి నిర్ణయం తీసుకుంది. అంబుడ్స్ మన్గా నిజామాబాద్ జిల్లా యరగట్ల మండలం తడిపాకల్ గ్రామానికి చెందిన మహ్మద్ నిజాముద్దీన్ను నియమించింది. ఈ మేరకు సోమవారం వీటి వివరాలను వెల్లడించింది. విద్యుత్ సమస్యలపై వినియోగదారుల ఫిర్యాదులు ఫోరంలో పరిష్కారం కాని వాటిని అంబుడ్స్మన్కు అప్పీలు చేసుకోవాల్సి ఉంటుంది. ఎల్ఎల్ఎం చదివిన నిజాముద్దీన్ 1985 సంవత్స రంలో నిజామాబాద్ జిల్లాలో న్యాయవ్యవస్థలో స్టెనోగ్రాఫర్గా చేరారు. తదుపరి 1992 సంవత్సరం జూన్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పనిచేశారు. అనంతరం 1996లో జిల్లా మున్సిఫ్, సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతిపొందారు. తర్వాత పదోన్నతిపై జిల్లా జడ్జిగా నియమితులయ్యారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణకు ప్రత్యేక న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. అలాగే సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, వక్స ట్రిబ్యునల్ చైర్మన్గా పనిచేసి ఈ ఏడాది జూన్లో పదవీ విరమణ చేశారు.

## రూ.400 కోట్లతో కోహెడ మార్కెట్:మంత్రి నిరంజన్రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఆసియాలోనే అత్యంత పెద్దదిగా కోహెడ మార్కెట్ను నిర్మించనున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరం జన్రెడ్డి చెప్పారు. ఇందుకుగాను 400 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్లో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీలోని అజాద్పూర్, ముంబా యిలోని వాసి, గుజరాత్లోని రాజ్కోటన మార్కెట్ల లేఅవుట్ నమూనా మాదిరిగా కోహెడ మార్కెట్ను నిర్మించ తలపెట్టినట్లు వివరించారు. 178 ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన కోహెడ మార్కెట్ స్థలంలో 41.57 ఎకరాల్లో షెడ్లు, 39.70 ఎకరాల్లో కోల్డ్ స్టోరేజీలు, 39.70 ఎకరాల్లో 681కమిషన్ ఏజెంట్ల దుకాణాలు, రహదారులు, పార్కింగ్ తదితర సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్, అంతర్జాతీయ విమానాశ్రయం, రీజినల్ రింగ్ రోడ్ దగ్గరగా ఉండడంతో కోహెడ మార్కెట్కు ప్రాధాన్యం.

## తగ్గిన చికెన్ ధరలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణలో చికెన్ ధరలు తగ్గాయి. మొన్నటి వరకూ చికెన్ కిలో 280 రూపాయల వరకూ ఉండగా, ఇప్పుడది 180 రూపాయలు 200 రూపాయల వరకూ ధర పలుకుతోంది. వేసవిలో కోళ్లు చనిపోవడం, ఉత్పత్తి తగ్గడంతో చికెన్ ధరలు భారీగా పెరిగాయి.

## నేతన్నల కోసం కొత్త బీమా

### 7వ తేదీ జాతీయ దినోత్సవం రోజున ఆరంభం!

### దేశంలో తొలిసారి కార్మికులకు బీమా పథకం

### రాష్ట్రంలో 80,000 మంది నేత కార్మికులకు లబ్ధి

### తెలంగాణ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేతన్నల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో వినూత్న పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి కె.తారకరమారావు స్పష్టం చేశారు. అందులో భాగంగానే చేనేత, మరమగ్గాల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రైతు భీమా తరహాలోనే నేతన్న భీమా పథకాన్ని ఈనెల 7వ తేది జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి అమలు చేయబోతున్నామని ప్రకటించారు. భీమా కాలంలో లబ్దిగిరులైన చేనేత, మరమగ్గాల కార్మికులు ఎవరైనా దురదృష్టవశాత్తు చనిపోతే వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా నామినికి రూ.5లక్షల రూపాయలను అందజేస్తామన్నారు. లబ్దిదారులు చనిపోయిన పది రోజుల్లోనే ఈ మొత్తం ఖాతాలో జమ అవుతుందన్నారు. చేనేత, పవర్లూం కార్మికులు ఎవరైనా దురదృష్టవశాత్తు చనిపోతే వారి కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ పథకం అమలుకు చేనేత, జౌళి శాఖ నోడల్ ఏజెన్సీగా ఉంటుందన్నారు. నేతన్నల భీమా కోసం లైఫ్ ఇన్సురెన్సు కంపెనీ ఆఫ్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. వార్షిక ప్రీమియం కోసం చేనేత, పవర్ లూం కార్మికులు ఒక్క రూపాయి సైతం కట్టాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే భీమా ప్రీమియం మొత్తాన్ని ఎల్ఐసికి చెల్లిస్తుందన్నారు. దీని కోసం రూ.50కోట్లు కేటాయించామన్ని మంత్రి రూ.25కోట్ల రూపాయలను ఇప్పటికే విడుదల చేసినట్లు తెలిపారు.

60 సంవత్సరాలలోపు ఉన్న చేనేత, మరమగ్గాల కార్మికులందరూ ఈ నేతన్న భీమా పథకానికి అర్హులు అన్నారు. సుమారు 80వేల మంది చేనేత, మరమగ్గాల కార్మికులకు నేతన్న భీమా కవరేజ్ లభిస్తుందన్నారు. ఇక ఈ పథకం అమలు చేసేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. అర్హులైన చేనేత, పవర్ లూం కార్మికులు, అనుబంధ కార్మికులు అందరికి నేతన్న భీమా పథకాన్ని అమలు చేస్తామన్నారు.

## కోరుట్ల వెటర్నరీ కళాశాలలో అద్భుత ఆవిష్కృతం



**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా కోరుట్ల పివి.నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ పశువైద్య కళాశాలలో అద్భుత ఆవిష్కరణ నెలకొంది. అద్దె గర్భంతో నాణ్యమైన మేలి రకపు దూడలకు జన్మనిచ్చేందుకు కళాశాల ప్రొఫెసర్స్ రెండు సంవత్సరాలుగా చేసిన ప్రయత్నాలు సక్సెసయ్యాయి. భారత ప్రభుత్వ సహకారంతో పివి.నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ కోరుట్లలో గైనకాలజిస్ట్, టీఎస్ఎన్డీపీ సంయుక్త విభాగంలో ఈ అద్దె గర్భం ఈ ప్రాజెక్ట్ చేపట్టారు. 2019సంవత్సరంలో ఈ ప్రాజెక్ట్ మొదలు కాగా 2020నుండి ప్రయోగాలు ప్రారంభించగా, 2022లో సత్ఫలితాలనిచ్చాయి. సరోసగి పద్ధతి పద్ధతి ద్వారా రాయికల్ మండలంలోని సింగరావుపేట్ గ్రామంలోని రాజశేఖర్రెడ్డి అనే రైతు ఆవుకు రెండు మగ దూడెలు, ధర్మపురి మండలంలో ఒక రైతుకు చెందిన ఆవుకు ఒక ఆడ దూడను పుట్టించి సక్సెసయ్యారు.

**ఆడ దూడెల జన్మానికి ప్రయత్నం : అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణకుమారి:** సరోసగి పద్ధతి ద్వారా ఒక ఆవుకు రెండు మగ దూడలు, మరో ఆవుకు ఒక ఆడ దూడను పుట్టించగలిగామని, రాబోయే కాలంలో ఆవులకు కేవలం ఆడ దూడెలు పుట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణకుమారీ తెలిపారు. ఈ సరోగసి (ప్రయోగాల) కోసం మేలు రకం దేశవాళీ ఆవుల నుండి అండాలను సేకరించి 24గంటల తర్వాత ఇంక్యూబేటర్లో భద్రపరిచి, 20గంటల తర్వాత అట్టి అండాలు అభివృద్ధి జరిగాయో లేవో చూసుకొని అట్టి వృద్ధి చెందిన అండాలను మేలు రకమైన ఆంబోతుల నుండి సేకరించిన వీర్యంతో ఫలదీకరణం చేసి, ఫలదీకరణ పొందిన అండాలను మళ్లీ 20గంటల ప్రాసెస్ తర్వాత వచ్చిన పిండాలను 7రోజుల పాటూ ఇంక్యూబేటర్లో పెంచడం జరిగాకా అట్టి పిండలను రైతుల వద్ద ఉన్న ఎదుకు వచ్చిన ఆవుల దగ్గరకు వెళ్లి ప్రత్యేకమైన పద్ధతిలో పిండమార్పిడి చేయడం జరుగుతుంది. ఆవులకు పిండి మార్పిడి చేసే పద్ధతిని సరోసగి పద్ధతియని, ఈ సరోగసి పద్ధతిన రెండు ఆవుల నుండి మూడు దూడెలు పుట్టడం జరిగిందన్నారు. ఈ పద్ధతిన తెలంగాణలో మొదటసారియని, ఈ ప్రయోగం విజయవంతం అయినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రయోగాన్ని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పద్ధతిన జన్మించిన దూడులు ఎలాంటి అనారోగ్యానికి గురైన, అధిక ఉష్ణోగ్రతను తగ్గుకోగలవన్నారు. తర్వాతి కాలంలో కేవలం ఆడి దూడెలు పుట్టే విధంగా ప్రయత్నాలు జరుగుత్నుట్లు అసిస్టెంట్ ఫ్రొసెసర్ అరుణకుమారి తెలిపారు.

**తక్కువ సమయంలో ఎక్కుడ దూడెలను పుట్టించే అవకాశం : ప్రొఫెసర్, కళాశాల హెడ్ : రామచంద్రరెడ్డి**

### అద్దె గర్బంతో ఒక ఆవుకు కవలలు, మరో ఆవు దూడ జన్మ

సరోగసి పద్ధతిన పిండ దానం చేసే ఆవుల నుండి ల్యాబ్లో 30 నుండి 40దూడెలను అభివృద్ధి చేసి అద్దె గర్భం ద్వారా మామూలు ఆవుల్లో ప్రవేశపెడితే మంచి దూడెలు రావడానికి అవకాశం ఉంటుందన్నారు. అద్దె గర్భంలో ఆవు, దూడెలను పుట్టించే వినూత్న పద్ధతి ద్వారా తక్కువ సమయంలో పాల ఉత్పత్తులు చేసే అవకాశం ఉందన్నారు. ఈ పద్ధతిలో ప్రాశ్చాత్య దేశాలైన అమెరికా, బ్రెజిల్ వంటి దేశాలు పెద్ద ఎత్తున పాల ఉత్పత్తులను పెంచుకున్నాయి. స్వాతంత్ర్య రాకముందు మన ఆవులు సంవత్సర కాలంలో 25వందల లీటర్ల పాలు ఇస్తే అక్కడి అమెరికా, బ్రెజిల్లోని ఆవులు సైతం పాలిచ్చేవన్నారు. మన దేశం నుండి తీసుకుపోయిన ఆవుల ద్వారా బ్రెజిల్ దేశస్థులు ఎక్కువ పాల ఉత్పత్తులు చేయడంలో సఫలమయ్యారన్నారు. లోకల్ జాతి ఆవులు చాలా అంతరించిపోయాయని, సంకర జాతి ఆవుల ద్వారానే పాల ఉత్పత్తులు పొందుతున్నారని, సంకర జాతి ఆవుల వల్ల విదేశీ రక్తశాతం పెరిగి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. దేశవాళీ ఆవుల పాల ఉత్పత్తులు పెంచుకుంటే ఆరోగ్య సమస్యలు తగ్గుతుంటాయని, తక్కువ ఖర్చుతోనే ఎక్కువ పాల ఉత్పత్తులు జరుగుతాయన్నారు. కోరుట్ల పరిసర ప్రాంతాల రైతులు ఈ పద్ధతిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సంక్షేమ పథకాల రూపశిల్పి సిఎం

**భట్టిప్రోలు, ఆగస్టు 1, ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాల రూపకల్పన చేసిన సిఎం జగన్మోహనరెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా వుండాలని మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో జరిగిన నూతన పెన్షన్ల మంజూరు సభకు ఎంపిడిఓ గుమ్మ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన



లబ్దిదారులకు ధృవపత్రాలు అందిస్తున్న మంత్రి డాక్టర్ నాగార్జున

మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అమలుచేయని అనేక పథకాలు పేద, బడుగు, బలహీన వర్గాలకు నేటి ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతన్నలు, నేతన్నలు, చేతివృత్తిదారులు తదితరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పథకాలు నేరుగా ఇంటికి, బ్యాంకు ఖాతాలకు జమచేయటం జరుగుతుందన్నారు. నియోజక వర్గ పరిధిలోని 5 మండలాలకు కొత్తగా 1889 పెన్షన్లు మంజూరు కాగా అందులో భట్టిప్రోలు మండలానికి 368 మంజూరయ్యాయన్నార. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టినా మన సిఎం మాటతప్పకుండా ప్రతి పేద సంతోషంగా ఉండాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నారన్నారు. మంత్రి కొంతమంది లబ్దిదారులకు పెన్షన్లు అందించారు. సమావేశంలో తహశీల్దారు గాజుల శ్రీధర్‌బాబు, ఎంపీపీ దావూరి వెంకటలలితమల్లేశ్వరరావు, వైస్‌ఎంపీపీ కవుతరపు పిచ్చయ్యశాస్త్రి, జడ్‌పిటిసి తిరువీధుల ఉదయభాస్కరిబాలాజీ, కోఆప్షన్ సభ్యులు షేక్ సలీం, భట్టిప్రోలు సర్పంచ్ ధారా రవికిరణ్మయిచన్నయ్య, పలు గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఇరువురు వ్యక్తులు కత్తులతో దాడి - తీవ్రగాయాలు

**భట్టిప్రోలు, ఆగస్టు 1, ప్రభాతవార్త :** ఇరువురు వ్యక్తులు రక్త సంబంధీకులు ఒకరికొకరు కత్తులతో దాడి చేసుకోవటంతో తీవ్రగాయాలపాలైన సంఘటన మండలంలోని పెదపులివర్రు గ్రామంలో చోటుచేసికొంది. భట్టిప్రోలు ఎస్‌ఐ వై. సురేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మేకల రామారావు కుమారుడు శ్రీనివాసరావు, మేకల సుబ్బారావు కుమార్డు శ్రీనివాసరావులు సోమవారం మధ్యాహ్నం గొడవపడి ఒకరు కొబ్బరికాయల కత్తి, మరొకరు అరటికాయల కత్తులతో దాడిచేసుకున్నారని తెలిపారు. యిరువురు వరుసకు బాబాయి కొడుకులు. వీరిని రేపల్లె వైద్యశాలకు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## నియోజక వర్గ ఎస్సీసెల్ టిడిపి కార్యదర్శిగా పోకూరి

**భట్టిప్రోలు, ఆగస్టు 1, ప్రభాతవార్త :** వేమూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా మండలంలోని అద్దేపల్లికి చెందిన పోకూరి సురేంద్రను నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా సురేంద్ర మాజీమంత్రి నక్కా ఆనందబాబు తనపై నమ్మకంతో పదవి కల్పించారని, తగిన విధంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆనందబాబును కలిసి పుష్పగుచ్ఛం అందించి సురేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రముఖ హాస్యనటుడు సారథి కన్నుమూత

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** సీనియర్ హాస్యనటుడు కె.జె.సారథి (83) సోమవారం ఉదయం కన్నుమూశారు. కిడ్నీ, లంగ్స్ సమస్యలతో బాధపడుతున్న ఆయన.. నెల రోజులుగా హైదరాబాద్ సిటిన్యూరో సెంటర్‌లో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 2 గంటల ప్రాంతంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కడలి విజయసారథి. 1942 జూన్ 26న పశ్చిమగోదావారి జిల్లాలోని పెనుగొండలో ఆయన జన్మించారు. దాదాపు 350 చిత్రాలకుపైగా నటించడమే కాకుండా నిర్మాతగా మారి రెబల్‌స్టార్ కృష్ణంరాజుతో ధర్మాత్ముడు, అగ్గిరాజు, శ్రీరామచంద్రుడు, విధాత వంటి చిత్రాలను నిర్మించారు.

## హుస్నాబాద్ మైనారిటీ పాఠశాలలో
## 20 మందికి కోవిడ్

### 16 మంది విద్యార్థులు, నలుగురు సిబ్బందికి పాజిటివ్

### ఆందోళనలో విద్యార్థుల తల్లితండ్రులు

**హుస్నాబాద్/హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** హుస్నాబాద్ పట్టణంలోని మైనారిటీ బాలికల పాఠశాలలో కరోనా కలకలం రేగింది.గడిచిన మూడు రోజులుగా పాఠశాలలోని ముగ్గురు బాలికలు తీవ్రజ్వరంతోపాటు గొంతు నొప్పిగా ఉందని విషయం తెలుసుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి సోమవారం రోజున వారిని హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కరోనా పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి పాజిటీవ్ రావడంతో అప్రమత్తమైన ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్‌రెడ్డితో మాట్లాడి సోమవారం పాఠశాలలోనే కరోనా టెస్టు క్యాంపు నిర్వహించి విద్యార్థులు 172 మందితో పాటు 39 మంది సిబ్బందికి కూడా పరీక్షలు నిర్వహించడంతో అందులో 16 మంది విద్యార్థులతో పాటు నలుగురు సిబ్బందికి సైతం పాజిటివ్ నిర్ధారణ అయింది. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లింత ండ్రులు భయాందోళనకు గురై పాఠశాలలో ఉన్న తమ పిల్లలను తమ ఇండ్లకు తీసుకెల్లేందుకు పాఠశాల ఎదుట బారులు తీరారు.ఈ విషయంపై ప్రభాతవార్త ప్రిన్సిపల్‌తో మాట్లాడగా పాఠశాలలో పాజిటివ్ వచ్చిన విద్యార్థులలో 15 మందిని తమ తల్లితండ్రులు వచ్చి తీసుకెల్లారని,ఇంకా ఒక్కరు మాత్రమే పాఠశాలలో ఉన్నారని,పాఠశాల విద్యార్థులకు కరోనా పాజిటీవ్ వచ్చిందనే విషయం తెలియగానే పాజిటీవ్ వచ్చిన విద్యార్థులను క్వారంటైన్‌లో ఉంచి పాఠశాలలో హైపోక్లోరైడ్‌తో పిచికారి చేయించామని, మిగిలిన విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల కోసం ఆందోళన చెందవద్దని పాఠశాలలో ఉన్న తమ విద్యార్థుల బాగోగులు మేమే చూసుకుంటామన్నారు. పాఠశాలకు ఎలాంటి సెల వులు కూడా ప్రకటించలేదని సూచించారు.

## 75 యేళ్ల స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ జెండాకు ప్రాధాన్యత ఇస్తున్నారు.. రూపకర్తను మరిచారు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** దేశంలో 75 యేళ్ల స్వాతంత్ర్య వేడుకలలో జాతీయ జెండాకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మరి జాతీయ జెండాను రూపొందించిన పింగిలి వెంకయ్యకు సైతం ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హను మంతరావు అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. పింగలి వెంకయ్య విగ్రహాన్ని పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ జెండా మీదా ఎంత ప్రేమ చూపిస్తుందో మన తెలుగువాడైన పింగళి వెంకయ్యకు కూడా అంత గౌరవం ఇవ్వాలన్నారు. పింగలి వెంకయ్య కుటుంబ సభ్యులకు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని, పార్లమెంటులో విగ్రహం ఏర్పాటు చేయాలంటూ తీర్మానం చేసి పంపాలన్నారు. ఆగస్టు 2న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆ గ్రామానికి వెళ్లి జాతీయ జెండా ఎగురవేస్తామన్నారు.

## వీఆర్వోల సర్దుబాటుపై ప్రభుత్వ ఉత్తర్వులు

### రెవెన్యూ మినహా ఇతర శాఖల్లో లాటరీ పద్ధతి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో సర్‌ప్లస్‌గా ఉన్న వీఆర్వోలను ఇతర శాఖలకు సర్దుబాటు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ శాఖ మినహా మిగతా ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీల ఆధారంగా వీఆర్వోలను సర్దుబాటు చేసే అధికారాన్ని జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. రెవెన్యూ శాఖలో మిగిలి ఉన్న పలు శాఖలలో భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. ఈమేరకు దానికి సంబంధించిన జీవో విడుదలైంది. వీఆర్వోల సర్దుబాటులో భాగంగా ఆయా జిల్లాల కలెక్టర్లు కేటాయించిన శాఖలలో సంబంధిత జిల్లా అధికారులు వీఆర్వోలను అంతే సమాన స్థాయి కలిగిన పోస్టులలో నియమించాలని పేర్కొ న్నారు. అలాగే, వీఆర్వోవోలను లాటరీ పద్ధతిలో ఇతర శాఖలలో సర్దుబాటు చేయాలనీ, జూనియర్ అసిస్టెంట్లు హోదాలో వీఆర్వోలను నియమిం చాలని జీవోలో పేర్కొన్నారు. సంబంధిత ఉద్యోగి విధులలో చేరిన రోజు నుంచి వారి జీతభత్యాలు, అలవెన్సులను వారికి అందేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ పేరిట జారీ చేసిన జీవోలో స్పష్టం చేశారు.

## వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కల్పించాలి

**తెనాలి, ఆగష్టు 1, ప్రభాతవార్త :** వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు చిలకా కిరణ్ మాదిగ డిమాండ్



రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ నేతలు

చేశారు. స్థానిక కొత్తపేటలోని తహశీల్థార్ కార్యాలయం వద్ద ఎంఆర్‌పిఎస్‌ఆధ్వర్యంలో రిలేనిరాహారదీక్ష శిభిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ సురేష్‌మాదిగ, వి సుధీర్, కిషోర్ మాదిగ, ఆలపాటి కరుణ, కె ఆశీర్వాదం, కె మనోజ్, శశి, నరేష్,శ్రీకాంత్, చైతన్య, ప్రసన్న, హోసన్నా తదితరులున్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**తెనాలి, ఆగష్టు 1, ప్రభాతవార్త :** అర్హులైన పేదలందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సిఎం జగన్‌కు చెందుతుందని మున్సిపల్‌వైస్‌ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక 15వ వార్డులో నూతనంగా సంక్షేమ పింఛన్లు పొందిన లబ్దిదారులు వైస్‌ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో



సిఎం జగన్మోహనరెడ్డి, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు వైసిపినేతలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఉచిత రేషన్ పంపిణీలో వైకాపా నిర్లక్ష్యం

### -మాజీ మంత్రి ఆలపాటి ఆరోపణ

**తెనాలి, ఆగష్టు 1, ప్రభాతవార్త :** పేదల కోసం కేంద్రం ఉచితంగా అందిస్తున్న రేషన్‌బియ్యాన్ని లబ్దిదారులకు అందివ్వటంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యంగా కనబరుస్తుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయం వద్ద నుంచి ఆ పార్టీ శ్రేణులు పట్టణంలో ర్యాలీగా తరలివచ్చి తహశీల్థార్



తహశీల్థార్ రవిబాబుకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి

కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ మం త్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని వైసిపి ప్రభుత్వం పేదల పట్ల అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. తక్షణమే ఉచిత బియ్యాన్ని లబ్దిదారులందరికీ పంపిణీ చేయాలని ఆందోళన నిర్వహించారు. అనంతరం తహశీల్థార్ కె రవిబాబుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయం

**తెనాలి, ఆగష్టు 1, ప్రభాతవార్త :** ఆజాదీ కా అమృత మహోత్సవ్‌లో భాగంగా స్థానిక ఐతానగర్‌లోని ఎన్‌ఎస్‌ఎస్‌ఎం ఉన్నతపాఠశాలలో సోమవారం పింగళి వెంకయ్య జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఆగష్టు 2 వెంకయ్య జయంతి సందర్భంగా 500 మంది



విద్యార్థులు పింగళి వెంకయ్య అక్షరాకృతిగా ఏర్పడి అందరినీ ఆకట్టుకున్నారు. జాతీయ జెండా రూపకర్త ఆంధ్రప్రదేశ్‌కు చెందినవాడు కావటం గర్వకారణమని ప్రముఖ చిత్రకారుడు బెల్లంకొండ వెంకట్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ వ్యవస్థను నిర్వీర్యంచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**నిజాంపట్నం, ఆగష్టు 1, ప్రభాతవార్త :** రేషన్ వ్యవస్థను రాష్ట్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని టిడిపి మండల శాఖ కన్వీనర్ ఒగిబోయిన వెంకట్‌యాదవ్ అన్నారు. సోమవారం ఈ విషయమై తహశీల్థార్ ఎం శిరీషకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న బియ్యాన్ని పేదలకు అందించటంలేదంటే పేదలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి



తహశీల్థార్ శిరీషకు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

ఉద్దేశ్యం ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి మోహనరావు,బొర్రా సురేంద్ర, నల్లపాటి యల్లయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా పింఛన్ల మంజూరు

**నిజాంపట్నం, ఆగష్టు 1, ప్రభాతవార్త :** అర్హతే ప్రామాణికంగా నూతనంగా పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని వైసిపి నాయకుడు మోపిదేవి హరనాథ్ అన్నారు. సోమవారం స్థానిక సచివాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్‌దారులకు ఆయన పింఛన్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఎన్ సుబ్బయ్య,ఎంపిటిసి నాజర్‌ఖాన్,ఎంపిడిఓ నాగలక్ష్మి, సర్పంచ్ కట్టాపోలేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదవుతోపాటు ఆటలూ ఆడాలి

**నిజాంపట్నం, ఆగష్టు 1, ప్రభాతవార్త :** విద్యార్థులు శ్రద్ధగా చదవటమేకాకుండా ఆటలూ ఆడుకోవాలని తహశీల్థార్ ఎం శిరీష అన్నారు. మండల కేంద్రమైన నిజాంపట్నం శివారు శివపురం ఎంపిపి స్కూల్‌లో విద్యార్థులకు కొలి ్లపర వెంకటరత్నం-వెంకటనాగరత్నంల జ్ఞాపకార్థం కుమారుడు కొల్లిపర శివనాగేశ్వరరావు-సుధ దంపతులు రూ.5వేల విలులైన నోట్ పుస్తకాలను విద్యార్థులకు ఇవ్వగా నిజాంపట ్నం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో



తహశీల్థార్ శిరీష విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు రోజూ ఏఏ పనులు చేస్తారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్‌రెడ్‌క్రాస్‌సొసైటీ నిజాంపట ్నం శాఖ ఛైర్మన్ కె గౌరీశంకర్, వైస్‌ఛైర్మన్ కె బాబ్జి, కె శ్రీనివాసరావు, పాఠశాల ఛైర్మన్ ముజీబ్, హెచ్‌ఎం ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు సుబ్బారావు,హుస్సేన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పట్టణంలో 206 నూతన పెన్షన్లు మంజూరు

**రేపల్లె, ఆగష్టు 1, ప్రభాతవార్త :** పట్టణంలో నూతనంగా 206 పెన్షన్లు మంజూరైనాయని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ అన్నారు. సోమవారం నూతన పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ విజయసారధి, వైస్‌ఛైర్మన్లు జి ప్రశాంత్‌కుమార్, టికెవి గుప్త,



నూతన పింఛన్లు అందజేస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ

కౌన్సిలర్లు చదలవాడ శ్రీనివాసరావు, బేతపూడి కోటేశ్వరరావు, రెడ్డి శంకర్, వైసిపి యువ నాయకుడు మోపిదేవి రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## 300లీటర్ల బెల్లంఊట ధ్వంసం

**నిజాంపట్నం, ఆగష్టు 1, ప్రభాతవార్త :** నాటు సారా తయారీ కోసం నిల్వ ఉంచిన 300 లీటర్ల ద్వంసం చేశామని ఎస్ఇబి నగరం శాఖ సిఐ దేవర శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండలంలోని పరిశావారిపాలెం గ్రామానికి తూర్పుదిక్కుగా అరకిలోమీటరు దూరంలోగల సముద్రం వద్ద ఉన్న మడ



అడవుల వద్ద నాటుసారా తయారీ కోసం నిల్వ ఉంచిన 300 లీటర్ల బెల్ ్లంఊట ద ్వంసం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె , నగరం ఎస్ఇబి స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ నూతన విద్యావిధానం రద్దు చేయాలి

**రేపల్లె, ఆగష్టు 1, ప్రభాతవార్త :** జాతీయ నూతన విద్యావిధానం 2020ను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు కెవి లక్ష్మణరావు అన్నారు. సోమవారం స్థానిక తహశీల్థార్ కార్యాలయం వద్ద ధర్నానిర్వహించి తహశీల్థార్ జాన్‌పీటర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాహకు ్క



నిరసన తెలియజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చట్టం 2010 ప్రకారం నివాస ప్రాంతాలలో ప్రాథమిక విద్యా కేంద్రాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎం సూర్యప్రకాష్, నాయకులు వినయ్, ప్రదీప్, దినేష్, శ్రవణ్, గణేష్, హనుక్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లరేషన్ కార్డులను తొలగించేందుకు వైకాపా చర్యలు చేపట్టటం దారుణం

**రేపల్లె, ఆగష్టు 1, ప్రభాతవార్త :** రేషన్ కార్డులను వివిధ కారణాలతో తొలగించి పేదలకు తీరని అన్యాయం చేస్తుందని టిడిపి బిసి నాయకుడు జివి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక తహశీల్థార్ కార్యాలయం ఎదుట శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో టిడిపి శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో రూ.1కే కిలో బియ్యంతోపాటు కందిపప ్ప, నూనె, పంచాదార, గోధుమపిండి, అయోడిన్ ఉప్పు పంపిణీ చేసేవారని నేడు వైసిపి ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టిందన్నారు. కార్డులు తొలగించి సంక్షేమ పథకాలు అమలు కాకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే రేషన్‌కార్డుల తొలగింపు విధానాన్ని మానుకోవాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతం

**కొల్లూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త :**

తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని కొల్లూ ్లరు సెక్టార్ సూపర్‌వైజర్‌లు విజయలక్ష్మి, నగరాజకుమారి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ తల్లుల పాల వారోత్సవాలను ఎంపిపి కమ్మెల నాంచారమ్మ, సాంబశివరావు,జడ్‌పిటిసి చొప్పర సుబ్బారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రతి అంగన్‌వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయన్నారు. ప్రతి



తల్లిపాల వారోత్సవాలలో పాల్గొన్న అధికారులు

తల్లి పిల్లలకు 6 నెలలపాటు తల్లిపాలు అందించాలన్నారు. ముందుగా స్థానిక ప్రభుత్వవైద్యశాల నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యసిబ్బంది తల్లిపాల విశిష్టతను తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మురాలా రాంబాబు, ఎంపిడిఓ సత్యనారాయణరావు,వైద్యాధికారి డి రవిబాబు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లు లబ్దిదారులకు అందజేత

**కొల్లూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త :** కొత్త పింఛన్లను సాంఘీక సంక్షేమ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున లబ్దిదారులకు అందజేశారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ మండలంలో నూతనంగా 445 మందికి పింఛన్లు మంజూరైనాయన్నారు. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పింఛన్‌ను రూ.3వేలు



నూతన పింఛన్లు అందజేస్తున్న సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున

చేస్తామన్నారు. ఒక్కో సచివాలయానికి 20 నుంచి 30 పింఛన్లు వచ్చాయన్నారు. వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు పింఛన్లు అందించటం వారి కుటుంబాలకు భరోసా కల్పించటమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కమ్మెల నాంచారమ్మ, జడ్‌పిటిసి చొప్పర సుబ్బారావు, వైస్‌ఎంపిపి మురాల రాంబాబు, వేమూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ బి ఏడుకొండలు, తహశీల్థార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ సత్యనారాయణరావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల రథసారథి సిఎం

**తెనాలి, ఆగష్టు 1, ప్రభాతవార్త :**

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చుతూ ప్రజల గుండెల్లో వైసిపి ప్రభుత్వం సుస్థిర స్థానం ఏర్పరచుకుంటుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో



సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని మండలంలోని 643 మందికి నూతన పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు , జడ్‌పిటిసి , పలువురు వైసిపి నాయకుల పాల్గొన్నారు.

# రెండో టి20 మూడున్నర గంటలు ఆలస్యం

## టీమిండియా ఆటగాళ్ల లగేజి రాకపోవడమే కారణం



**పోర్ట్‌ఆఫ్‌స్పెయిన్:** భారత్ వెస్టిండీస్‌మధ్య జరగాల్సిన రెండో టి20 మ్యాచ్ అసలు సమయానికి కాకుండా మూడున్నర గంటలపాటు ఆలస్యంగా ప్రారంభం అవయింది. దీనితో రాత్రి ఎనిమిది గంటలకు మ్యాచ్‌ప్రారంభించాల్సి ఉండగా మ్యాచ్‌కి కొన్ని నిమిషాలముందు టైమింగ్స్‌ని మార్చినట్లు వెస్టిండీస్‌క్రికెట్‌బోర్డు తెలిపింది. విండీస్‌బోర్డు ప్రకారంచూస్తే మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 10.30గంటలకు ప్రారంభం అయింది. ట్రినిడాడ్ వేదికగా శుక్రవారం రాత్రి తొలి టి20 మ్యాచ్ ఆడిన భారత్, వెస్టిండీస్ ఆటగాళ్లు రెండో టి20 కోసం సెయింట్ కిట్స్‌కు చేరుకున్నారు.

కానీ ఆటగాళ్లకు సంబంధించిన లగేజి కిట్‌బ్యాగ్‌లతోసహా మ్యాచ్‌ముందువరకూ వారికి చేరలేదు. దాంతో మ్యాచ్‌ని ఓ రెండుగంటలు లేటుగా ప్రారంబించాలని వెస్టిండీస్ క్రికెట్‌బోర్డు నిర్ణయించింది. ఐదు టి20లు ఈ సిరీస్‌లో ఇప్పటికే టీమిండియా 1:0తో ఆధిక్యంలో కొనసాగుతుండగా ఈరోజు రాత్రి పది గంటలకు రెండో టి20 జరుగుతుంది. తర్వాత ఇదే వేదికగా మంగళవారం రాత్రి 8 గంటలకు మూడో టి20 కూడా నిర్వహిస్తారు. అనంతరం భారత్ వెస్టిండీస్ జట్లు యుఎస్‌లోని ఫ్లోరిడా వేదికగా చివరి రెండు టి20లను ఈనెల ఆరు, ఏడు తేదీల్లో ఆడనున్నాయి. కానీ ఇప్పటికీ ఇరుజట్లలోని కొంతమంది ఆటగాళ్లకి యుఎస్ ట్రావెల్ డాక్యుమెంట్స్ రాలేదు. దాంతో రెండు చివరి టి20లు జరగడంపై అనుమానాలు అలుముకున్నాయి.

చివరికి రాత్రి పదిన్నరకు కూడా మ్యాచ్ ప్రారంభం అవుతుందా లేదా అన్న భావన నెలకొంది. చివరకు మూడున్నర గంటలు ఆలశ్యంగా ప్రారంభించారు. రాత్రి ఎనిమిది గంటలు అసలు టైమింగ్ అయితే రెండు గంటలు ఆలశ్యంగా అంటే పది గంటలకు వాయిదా వేసారు.

తిరిగి ఇంకా లగేజి రాకపోవడంతో మళ్లీ 11.30 గంటలకు ప్రారంభించాలనినిర్ణయించారు. అయినా కూడా లగేజి మాత్రం వారి చేతికి ఇంకా అదలేదని టీమిండియా మేనేజ్‌మెంట్ చెప్పింది. ఈ లగేజితోనే ఆటగాళ్ల కిట్స్ కూడా ఉండటంతో మ్యాచ్ మూడున్నరగంటలకుపైగా ఆలశ్యంగా జరుగుతుందని వెస్టిండీస్ క్రికెట్‌బోర్డు ప్రకటించింది. చివరకు 11.30 గంటలకు ప్రారంభం అయిన మ్యాచ్‌లో వెస్టిండీస్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో భారత్ బ్యాటింగ్‌ప్రారంభించింది.





## 73 కిలోల కేటగిరీలో వెయిట్ లిఫ్టర్

# అచింత షూలేకు 'స్వర్ణం'

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత్‌కు పతకాల పంట కొనసాగుతోంది. ఒక్క వెయిట్‌లిఫ్టింగ్‌లోనే ఆరుపతకాలు సాధించారు. పురుషుల 73 కిలోల విభాగంలో 20 ఏళ్ల అచింత షూలీ పసిడిపతకం సాధించాడు. దీనితోభారత్ ఖాతాలో మూడో స్వర్ణం వచ్చిచేరింది. అచింతపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్మొ, ప్రధాని నరేంద్రమోడీతోసహా పలువురు సోషల్‌మీడియాలో ఆతడిని ప్రశంసలతో ముంచెత్తారు. అచింత షూలీ తన పతకంతో ఈ దేశం గర్వపడేలా చేసాడని, కామన్వెల్త్ గేమ్స్‌లో మన త్రివర్ణపతాకాన్ని మరింత ఎత్తుకు ఎగరేసాడని, ఒక ప్రయత్నంలో విఫలం అయినా ఒత్తిడిని అధిగమించి సత్తా చాటాడని, నువ్వోఛాంపియన్ రికార్డు సాధించావ్ అని రాష్ట్రపతి ముర్ము అభినందించారు. ఒత్తిడి ఎదురయినా అచింత ప్రశాంతంగా ఉన్నాడని, ఈపతకం కోసం ఎంతో కష్టపడ్డాడని, భారత ఆటగాళ్లబృందం కామన్వెల్త్‌క్రీడలకు వెళ్లేముందు అందరితో నేను మాట్లాడానని తనకు తల్లి, అన్నల సహకారం ఎంతో ఉందని అచింత నాకు చెప్పాడన్నాడు. పతకం సాధించాడుకాబట్టే ఇక ఆతడు సినిమా చూసేందుకు సమయం దొరుకుతుందని ఛలోక్తి విసిరారు. భవిష్యత్తులో అచింత మరిన్ని విజయాలుసాధించాలని మోడీ ప్రశంసించారు. పతకం సాధించిన తర్వాత అచింత మీడియాతో మాట్లాడుతూ ఇదంత సులువుగా రాలేదని, రెండో సారి సరైన బరువు ఎత్తలేక విఫలం అయ్యానని, తర్వాతపోటీ మరింత కఠినం అయింది అయితే కోచ్‌నన్ను ప్రోత్సహించారని, శాయశక్తులా ప్రయత్నించి సాధించానని అనానడు. ఈ పతకం సాధించడం వెనుక నా తల్లి, అన్న కృషి ఎంతో ఉందని, నా అన్నయ్య నాకు ఎల్లప్పుడూ అండగా ఉన్నాడని, ఈస్వర్ణం ఆతడికే అంకితమని అచింత చెప్పాడు. పురుషుల 73 కిలోలవిబాగంలో అచింత పసిడిపతకం సాధించాడు. ఆదివారం అర్ధరాత్రి దాటినతర్వాత ముగిసిన పోటీలో ఈ బెంగాల్ లిఫ్టర్ మొత్తం 313 కిలోలు ఎత్తి స్వర్ణం సాధించాడు. దీనితో భారత్‌ఖాతాలో మరో పసిడిచేరింది. ఈపోటీల్లో ఇప్పటివరకూ మనకు ఆరుపతకాలురాగా వాటిలో మూడు స్వర్ణం, రెండు రజతం, ఒక కాంస్యపతకాలున్నాయి.

## మరో పతకం వైపు 'భారత్ లాన్‌బౌల్స్' టీమ్!



**బర్మింగ్‌హామ్:** కామన్‌వెల్త్‌గేమ్స్ 2022లో భారత్‌కి మరో పతకం ఖాయం అయింది. సోమవారం జరిగిన లాన్‌బౌల్స్ సెమీఫైనల్‌లో పోటీపడిన భారత మహిళల ఫోర్‌టీమ్ ఫైనల్‌కి చేరడం ద్వారా భారత్‌కి పతకం ఖాయంచేసింది. న్యూజిలాండ్‌తో ఉత్కంఠగా సాగిన ఈ సెమిఫైనల్‌లో భారత మహిళా టీమ్ 16:13 తేడాతో విజయం అందుకుని ఫైనల్స్‌కుచేరింది. ఈ ఫైనల్ మంగళవారం జరుగుతుంది. దక్షిణాఫ్రికాతో మంగళవారంజరిగే లాన్‌బౌల్స్ ఫైనల్‌లో లవ్లీజోబీ(లీడ్)భారత జట్టునుపర్యవేక్షిస్తున్నారు. పింకీ సెకండ్, నయాన్‌మోని థర్డ్, రూపరాణి టిర్కీ స్కిప్‌గా పోటీపడుతున్నారు. కామన్‌వెల్త్‌గేమ్స్‌లో లాన్‌బౌల్స్ ఈఎవంట్ ఫైనల్‌కు భారత్ జట్టుచేరడం ఇదే తొలిసారి. వాస్తవానికి ఈరోజు సెమీఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ఆరంభంలోనే భారత్‌జట్టు 0:5తేడాతో వెనుకబడింది. కానీ ఆ తర్వాత పుంజుకుని 7:7తో సమంచేస్తూ ఒక్కసారిగా 10:7తో ఆధిక్యంలోకి దూసుకువెళ్లింది. కానీ ఎండ్14 టైమ్‌కి మళ్లీ న్యూజిలాండ్ 13:12తో పోటీలోకి వచ్చింది. దాంతోభారత్ టీమ్‌లో కొంత కంగారుకనిపించింది. కానీ చివరిలో టిర్కీ బ్రిలియంట్ షాట్‌తో భారత్‌ని 16:13తోఫైనల్‌కు చేర్చింది. ఇదే కామన్‌వెల్త్‌గేమ్స్‌లో భారత పురుషుల లాన్‌బౌల్స్ టీమ్ క్వార్టర్‌ఫైనల్‌లోనే వెనుదిరింది. నార్తరన్ ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్లఓ 8:26తో భారత పురుషుల టీమ్ ఓటమి చవిచూసింది.



## ఆసియాకప్, టి20

# టోర్నీలకు వచ్చేస్తా

### బిసిసిఐ సెలక్టర్లకు కోహ్లీ సంకేతాలు

**న్యూఢిల్లీ:** భారత మాజీ కెప్టెన్ కోహ్లీ తన రీఎంట్రీపై క్లారిటీ ఇచ్చేసాడు. ఇంగ్లండ్ గడ్డపై జులైలో జరిగిన టెస్టు,వన్డే, టి20 సిరీస్‌లో ఘోరంగా విఫలం అయిన విరాట్‌కోహ్లీ తర్వాత వెస్టిండీస్, జింబాబ్వే పర్యటనలకు దూరం అయ్యాడు. ఆతనిపై సెలక్టర్లు వేటువేసారని కొందరు మాజీలు రుసరుసలాడుతుండగా వర్క్‌లోడ్ తగ్గించేందుకు రొటేషన్‌లోభాగంగానే ఆతనికి రెస్ట్ ఇచ్చామని సెలక్టర్లు వెల్లడించారు. కానీ వరుసగా వెస్టిండీస్‌తో మూడు వన్డేలు, ఐదు టి20లు, జింబాబ్వేతో మూడు వన్డేలసిరీస్‌కి కోహ్లీ దూరంగా ఉండటంపై కొత్తసందేహాలు తెరపైకి వచ్చాయి. ఆగస్టు సెప్టెంబరులో ఆసియా కప్, అక్టోబరు నవంబరులో టి20 ప్రపంచకప్ 2022 జరగనుండటంతో పేలవఫామ్‌లో ఉన్న కోహ్లీని ఈ మెగా టోర్నీలకు ఎంపికచేస్తారా అన్న అనుమానాలున్నాయి. విండీస్‌టూర్‌కు దూరం అయిన కోహ్లీ పారిస్‌లో తన భార్య అనుష్కశర్మతోకలిసి ప్రస్తుతం ఎంజాయ్‌చేస్తున్నాడు. కొందరు మాజీలు కొన్నిరోజులు ఆటకు దూరంగా ఉండి మళ్లీఫ్రెష్‌మైండ్‌తో రావాలని చాలామంది సూచించారు. యుఎఇ వేదికగా ఈనెల 27నుంచి సెప్టెంబరు 11 వరకూ ఆసియాకప్ జరుగుతుంది. తర్వాత అక్టోబరు 16నుంచి టి20 ప్రపంచకప్ టోర్నీ ఆసీస్‌గడ్డపై ప్రారంభం అవుతుంది. ఈ రెండుమెగాటోర్నీల్లోనూ తాను ఆడతానని కోహ్లీ భారత సెలక్టర్లకు స్పష్టంచేసాడు. ఆసియాకప్ టీమ్ సెలక్షన్‌కి తానుఅందుబాటులో ఉంటానని భారత సెలక్టర్లకి కోహ్లీ సందేశం ఇచ్చాడు.

## రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో

# వెస్ట్ బెర్రీ విద్యార్థుల హవా



**భీమవరం, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో వెస్ట్ బెర్రీ విద్యార్థులు ఫెన్సింగ్ క్రీడలో రెండు స్వర్ణ పతకాలు, ఒక కాంస్య పతకం సాధించారు. ఈ నెల 24న ఒంగోలులో జరిగిన అండర్ -12 ఫాయిల్ విభాగంలో మంతెన సమీక్ష, అండర్-10 ఫాయిల్ విభాగంలో నంబూరి శ్రేష్ట స్వర్ణపతకాలు సాధించగా, గొట్టుముక్కల కృతిక ప్రియ కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ నడింపల్లి మహేష్‌కుమార్, ప్రిన్సిపాల్ సత్యవోలు హేమావతి విద్యార్థినులను అభినందించి వీరు వచ్చేనెల 5న నాసిక్‌లో జరగబోయే జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో కూడా రాణించాలని వారిని అభినందించారు.

# లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, ఆగస్టు 1:** బలమైన కార్పొరేట్ ఫలితాల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే దారిలో నడిచాయి. దీంతో వరుసగా నాలుగో సెషన్‌లోనూ లాభాలను కనబరచాయి. మరోవైపు జులై నెలలో రికార్డుస్థాయిలో జిఎస్‌టి వసూళ్లు, తయారీ కార్యకలాపాలు 8నెలల గరిష్టానికి చేరడం సూచీలకు కలిసొచ్చింది. విమాన ఇంధనం, వాణిజ్య సిలిండర్ ధరలు తగ్గడం కూడా మార్కెట్లకు ఊతమిచ్చాయి. సెన్సెక్స్ చివరికి 545.25 పాయింట్లు పెరిగి 58,115.50పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 181.80 పాయింట్లు పెరిగి 17,340.05 పాయింట్ల వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టపోయాయి. మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, విప్రో, ఐటిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్‌బ్యాంకు వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. ఎవరడీ ఇండస్ట్రీస్ తొలి త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. నికర లాభం రూ.31.85 కోట్లుగా ఉండగా, ఆదాయం రూ.335 కోట్లుగా నమోదైంది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు ఇంట్రాడేలో 12.2 శాతం పెరిగాయి. గత ఆరు నెలల్లో ఈ స్థాయి లాభాన్ని నమోదు చేయడం ఇదే మొదటిసారి. మారుతి సుజుకి జులై నెల విక్రయాల్లో 8.3శాతం వృద్ధి నమోదైంది. దీంతో కంపెనీ షేర్లు సోమవారం 2.50శాతం పెరిగి రూ.8,981 వద్ద స్థిరపడింది.



# 5జి వేలంలో రూ.1.50 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** రెండ్రో జుల్లోనే ముగుస్తుందను కున్న 5జి స్పెక్ట్రమ్ వేలం ప్రక్రియ ఎట్టకేలకు ముగిసింది. జులై 26న ప్రారంభమైన వేలం ప్రక్రియ, సరిగ్గా వారం రోజుల పాటు జరిగింది. చివరి రోజు నాలుగు రౌండ్ల బిడ్లు దాఖలయ్యాయి. మొత్తంగా 1,50,173 కోట్ల విలువైన బిడ్లు దాఖలైనట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.





గతేడాది విక్రయించిన 4జి వేలం కంటే రూ.77,815 కోట్లు దాదాపు రెట్టింపు కాగా, 2010లో నిర్వహించిన 3జి వేలంతో రూ.50,958 కోట్లతో పోలిస్తే ఈ మొత్తం మూడు రెట్లు అధికం. ఈ వేలం ప్రక్రియలో ముఖేష్ అంబానీ నేతృత్వంలోని జియో టాప్ బిడ్డర్‌గా నిలిచినట్లు తెలుస్తోంది. మరో టెలికం కంపెనీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ప్రైవేట్ టెలికం నెట్‌వర్క్ కోసం వేలంలో పాల్గొన్న అదానీ గ్రూప్ 26 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్‌ను దక్కించుకుంది. జియో, ఎయిర్‌టెల్ దేశవ్యాప్తంగా సేవలందించేందుకు స్పెక్ట్రమ్ దక్కించుకోగా, వొడాఫోన్‌ఐడియా మాత్రం ఎంపిక చేసిన సర్కిళ్లలో స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఏ కంపెనీ ఎంత మేర స్పెక్ట్రమ్ కొనుగోలు చేసిందో వేలం డేటా మొత్తం సేకరించాక వెల్లడి కానుంది. మొత్తం 10 బ్యాండ్లలో 72 జిహెచ్‌జెడ్ స్పెక్ట్రాన్ని కేంద్రం వేలానికి ఉంచిన సంగతివిదితమే. ఇందులో 600 ఎంహెచ్‌జెడ్, 800 ఎంహెచ్‌జెడ్, 2300 ఎంహెచ్‌జెడ్ బ్యాండ్లకు బిడ్లేవీ దాఖలు కాలేదు. 5జి బ్యాండైన 3300 ఎంహెచ్‌జెడ్, 26 జిహెచ్‌జెడ్‌కు మాత్రం మూడింట రెండొంతుల బిడ్లువచ్చాయి. 2016, 2021లో రెండు సార్లు వేలానికి వచ్చినా బిడ్లకు నోచుకోని 700ఎంహెచ్‌జెడ్‌బ్యాండ్‌కు మాత్రం నాలుగోవంతు బిడ్లు దాఖలు అయ్యాయి. వేలం ప్రక్రియ ప్రారంభమైన రోజు రూ.1.45లక్షల కోట్ల విలువైన బిడ్లు దాఖలయ్యాయి.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 90 |
| డ్రెస్డ్ | (Dressed) | 112 |
| విత్ స్కిన్ | (with skin) | 162 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 185 |

# వాణిజ్యం

## పెరగనున్న బియ్యం ధరలు !

**ముంబై, ఆగస్టు 1:** చాలా కాలంగా బియ్యం ధరలు స్థిరంగా ఉన్నాయనే చెప్పుకోవాలి. కిలోకు 4-5 రూపాయల తేడాతో బియ్యం ధరలు మార్కెట్లో పలికేవి. కానీ పరిస్థితుల్లో మార్పుల కనిపిస్తోంది. జూన్ నుంచి చూస్తే ఉత్తరాదిన అన్ని రకాల బియ్యం ధరలు 30 శాతం వరకు పెరిగినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్, ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా నుంచి బియ్యానికి డిమాండ్ పెరిగింది. అదే సమయంలో పైగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వరి సాగు తగ్గింది. ఖరీఫ్ సీజన్‌లో జులై 29 వరకు ఉన్న గణాంకాలను చూస్తే వరి సాగు దేశవ్యాప్తంగా 13.3 శాతం తక్కువగా నమోదైంది. అంతకుముందు యేడాది జులై 29



నాటికి చూసినప్పుడు ఈ వ్యత్యాసం కనిపిస్తోంది. ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్‌లో వర్షాలు బలహీనంగా ఉన్నాయని చెప్పి రైతులు తక్కువ సాగు చేశారు. అలాగే ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనూ వరి సాగు గతేడాదితో పోలిస్తే తగ్గింది. దీంతో ఈ యేడాది వరి దిగుబడి తగ్గుతుందన్న ఆందోళనలు నెలకొన్నాయి. బంగ్లాదేశ్ బియ్యం దిగుమతులను పెంచింది. దీంతో కర్నూలు సోనా మసూరి రకం ధరలు 20శాతం వరకు పెరిగదినట్లు రైస్ ఎగుమతిదారుల సమాఖ్య ప్రెసిడెంట్ బివి కృష్ణారావు తెలిపారు. అన్ని రకాల రైస్ వెరైటీల ధరలు 30శాతం వరకు పెరిగాయి. రత్నా రకం బియ్యం రూ.26 ఉంటే, రూ.33కు పెరిగింది. బాస్మతి బియ్యం ధరలు రూ.62 నుంచి 80కి పెరిగాయి. ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా నుంచి వీటికి డిమాండ్ ఎక్కువగా ఉంది అని కోల్‌కతాకు చెందిన తిరుపతి అగ్రి ట్రేడ్ సిఇఒ తెలిపారు.






# ఇండియా బుల్స్ వడ్డీ రేట్ల పెంపు

**ముంబై, ఆగస్టు 1:** ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ గృహ రుణ వడ్డీరేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో ఇఎంఐలు కూడా పెరగనున్నాయి. ఈ సవరించిన ధరలు నూతన వినియోగదారులకు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ప్రస్తుత వినియోగదారులకు ఆగస్టు 5 నుంచి కొత్త వడ్డీరేట్లు వర్తిసాయి. ఈ వారం చివర్లో జరగనున్న ఆర్‌బిఐ ద్రవ్య విధానానికి ముందు ఈప్రకటన వెలువడడం విశేషం. ఇతర రుణ సంస్థల వడ్డీరేట్ల సవరణకు అనుగుణంగా ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ 25 బేసిస్ పాయింట్లు సవరించింది. ఇండియా బుల్స్ హౌసింగ్ వెబ్‌సైట్ ప్రకారం గృహ రుణాలపై వడ్డీరేటు 7.60శాతం నుంచి ప్రారంభమవుతుంది. ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ భారతదేశంలోనే 3వ అతిపెద్ద హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ. ఇది నేషనల్ హౌసింగ్ బ్యాంకు నియంత్రణలో ఉంటుంది. ఈ సంస్థ సరసమైన గృహాల విభాగంలో వేగవంతమైన, అనుకూలమైన, పోటీ ధరలతో గృహ రుణాలను అందిస్తోంది.

# రికార్డు స్థాయిలో జిఎస్‌టి వసూళ్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** వస్తు, సేవల పన్ను వసూళ్లు అధికంగా జరిగాయని సోమవారం కేంద్రం వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన డేటా ప్రకారం, గత సంవత్సరంతో పోలిస్తే ఈ యేడాది జులైలో 28శాతం జిఎస్‌టి వసూళ్లు జరిగినట్లు తెలిపింది. జులై నెలకుగానూ రూ.1.49 లక్షల కోట్లు వసూలయ్యాయి. గతేడాదితో పోల్చినప్పుడు 28శాతం వృద్ధి నమోదైంది. ఆర్థిక రికవరీ, పన్ను ఎగవేతలు అరికట్టడం వంటి కారణాల వసూళ్లు పెరిగినట్లు కేంద్రం తెలిపింది. 2021లో జులైలో జిఎస్‌టి వసూళ్లు రూ.1.16 లక్షల కోట్లు మాత్రమే. 2017లో జిఎస్‌టి విధానం అమల్లోకి వచ్చిన తర్వాత ఇది రెండో అత్యధిక వసూళ్లు సాధించిన నెలగా నిలిచింది. ఈ యేడాది ఏప్రిల్‌లో రూ.168 లక్షల కోట్ల జిఎస్‌టి వసూళ్లు జరిగాయి. తాజా వసూళ్లలో సిజిఎస్‌టి ద్వారా రూ.25,751 కోట్లు. ఎస్‌జిఎస్‌టి ద్వారారూ.32.807 కోట్లు వచ్చినట్లు కేంద్రం తెలిపింది. ఐజిఎస్‌టి కింద రూ.79,518 కోట్లు వచ్చినట్లు కేంద్రం తెలిపింది. సెస్సుల రూపంలో మరో రూ.10,920 కోట్లు సమకూరినట్లు కేంద్రం వెల్లడించింది. గతేడాది జులై తెలంగాణ రూ.3610 కోట్ల మేర జిఎస్‌టి వసూళ్లు సాధించగా, ఈ సారి 26శాతం వృద్ధితో రూ.4,547 కోట్లు సాధించినట్లు కేంద్రం తెలిపింది. ఎపిలో కూడా జిఎస్‌టి వసూళ్లలో 25శాతం వృద్ధి కనిపించింది. గతేడాది రూ.2,730 కోట్లు జిఎస్‌టి రూపంలో వసూలవ్వగా, ఈ సారి 3,409కోట్ల రూపాయలు వసూలు అయినట్లు కేంద్రం తెలిపింది.





# తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర



**ముంబై, ఆగస్టు 1:** కొత్త నెల ప్రారంభంలోనే ఎల్‌పిజి సిలిండర్ ధరలు తగ్గాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రకారం సోమవారం వాణిజ్య గ్యాస్ సిలిండర్ 19కేజీల ధర రూ.36 తగ్గింది. ఈ తగ్గింపు కారణంగా 19 కిలోల సిలిండర్ ధర ఢిల్లీ, ముంబై, చెన్నైతో పాటు దేశంలోని అన్ని ఇతర నగరాలకు వర్తిస్తాయి. దేశ రాజధాని ఢిల్లీలో రూ.1,976.50, కోల్‌కతాలో రూ.2,095.50, ముంబైలో రూ.1,936.50, చెన్నైలో రూ.2,141గా ఉన్నాయి. మూడు నెలల్లో వాణిజ్య గ్యాస్ సిలిండర్ తగ్గింపు ఇది నాలుగో సారి. ఇంతకుముందు సిలిండర్‌ను రూ.2,012కు విక్రయించేవారు. చివరిగా రేట్ల సవరణ జులై 6, 2022న జరిగింది. అప్పుడు సిలిండర్ ధర రూ.9 మేర తగ్గింది. అంతకుముందు జులై 1, 2022న వాణిజ్య సిలిండర్ ధర రూ.198 తగ్గింది. అంతకుముందు దీని ధర రూ.2,011గా ఉండేది. జూన్ నుంచి వాణిజ్య సిలిండర్ ధర రూ.378 తగ్గింది. అయితే డొమెస్టిక్ సిలిండర్ల ధరలో ఎలాంటి మార్పులను కంపెనీలు ప్రకటించలేదు. అదే సమయంలో గత నెల సిలిండర్‌పై రూ.50 పెరిగింది. దేశంలో 14.2 కిలోల నాన్ సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు లేకుండానే కొనసాగుతున్నాయి. వీటి ధరలు ఢిల్లీలో రూ.1,053, కోల్‌కతాలో 1,079 రూపాయలు, ముంబైలో 1,052.50 రూపాయలుగా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14